
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విశాఖ సిటీ
ఆదివారం 6 ఆగస్టు 2017 | 16

మత్తుకు చిత్తు

- బానిసలుగా మారుతున్న విద్యార్థులు
- గుట్టుగా కొంతమంది మందుల దుకాణాల యజమానుల విక్రయాలు



రైల్వే న్యూకాలనీలోని శ్రీనివాసమందుల దుకాణం

ఔషధ నియంత్రణ అధికారులకు నేరుగా ఫిర్యాదు చేస్తున్న తల్లిదండ్రులు

- పోలీసులకు సమాచారం అందడంతో ఆకస్మిక దాడులు
- ఒక డ్రిస్టిబ్యూటర్ నుంచి భారీగా నిషేధిత మందులు స్వాధీనం
- మందుల దుకాణాల ద్వారా విక్రయిస్తున్నట్టు నిర్ధారణ
- కార్పొరేట్ కళాశాలల్లో డ్రగ్స్ ఆనవాళ్లు



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
స్మార్ట్‌సిటీగా ఎదుగుతున్న విశాఖలో మత్తు కలిగించే ఔషధాల విక్రయం జోరుగా సాగుతోంది. యువత, మధ్యవయస్కులే కాకుండా పాఠశాల, కళాశాల విద్యార్థులు కూడా వీటికి బానిసలుగా మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతానికి కోరెక్స్, వైటనర్, ఫోర్ట్విన్ వంటి వాటి వాడకానికి సంబంధించిన ఉదంతాలే బయటపడుతున్నా, కొన్ని కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో హెరాయిన్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం కూడా జరుగుతోందని తెలుస్తోంది. తాజాగా ... మిగతా 14వ పేజీలో



తోడూ...నీడ స్నేహితుడు

జీవన గమనంలో వారధి

- కష్టసుఖాల్లో వెన్నంటి నడిచే శ్రేయోభిలాషి
- నిజమైన స్నేహానికి నమ్మకమే పునాది
- ఆలోచనల సంగమమే స్నేహానికి ప్రాతిపదిక
- మనుషులు వేరైనా ఒకే మనసుగా ఆలోచించేవారు స్నేహితులు
- స్వార్థం, అవసరం, అవకాశవాదం అనే పదాలకు చోటులేనిది స్నేహం

... సెంటర్‌స్ప్రెడ్‌లో

నేడు స్నేహితుల దినోత్సవం

రాజభాషా రత్నం



- బాల్యం నుంచి హిందీపై అంతులేని మమకారం
- అనువాదకురాలిగా విశేష ప్రతిభ
- ఉత్తరాదికి తెలుగు సాహితీ వెలుగులు

ఆచార్య (రిటైర్డు) సూరపనేని శేషారత్నం ఘనత ఇది 2




పన్నుల శాఖ పంట పండింది

- తొలి త్రైమాసికంలో విశాఖ డివిజన్ నుంచి రూ.4 వేల కోట్లు
- 32 శాతం వృద్ధితో రాష్ట్రంలో ముందంజ
- జీఎస్టీ అమలులోకి రానున్నట్టు ప్రకటించడంతో జూన్‌లో భారీగా సాగిన వ్యాపార లావాదేవీలు
- చివరివారంలో పుంజుకున్న ఎలక్ట్రానిక్స్, రెడీమేడ్ దుస్తులు, ఇనుము, సిమెంట్ అమ్మకాలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
జీఎస్టీ అమలుకు ముందు వాణిజ్య పన్నుల శాఖకు భారీ ఆదాయం సమకూరింది. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో విశాఖ డివిజన్ రూ.4 వేల కోట్లు ఆదాయం ఆర్జించింది. జూలై ... మిగతా 10వ పేజీలో

ఉల్లి లొల్లి

- హోల్‌సేల్ రేటు రూ.27
- రైతుబజారు రేటు రూ.24



- అమ్మకాలు నిలిపేసిన డ్వాక్రా సంఘాలు
- కొరతతో వినియోగదారుల ఇక్కట్లు 14

17 మంది రెవెన్యూ సిబ్బందికి సిట్ నోటీసులు 7

- ఎన్‌ఓసీల జారీలో ప్రమేయంపై ఆరా
- 100 ఎకరాల అటవీ భూమికి స్కెచ్‌పై విచారణ



రాజభాషా రత్నం

బాల్యం నుంచి హిందీపై అంతులేని మమకారం ● అనువాదకురాలిగా విశేష ప్రతిభ ● ఉత్తరాదికి తెలుగు సాహితీ వెలుగులు ● మన సంస్కృతీ సంప్రదాయాల పరిచయం

'గిఫ్ట్‌ప్యాక్'కు సాహిత్య అకాడమీ అవార్డు ● జ్ఞానపీఠ్ కమిటీ తెలుగు కన్వీనర్‌గా సేవలు ● గ్రామీణ ప్రజల జీవన స్థితిగతులపై ప్రాజెక్టు

ఆచార్య (రిటైర్డు) సూరపనేని శేషారత్నం ఘనత ఇది ● రావూరి భరద్వాజ రచనల అనువాదంతో సంతృప్తి

రావూరికి, ఇనాక్‌కు నా హయాంలోనే అవార్డు ● రచయితగా నాకు ఆనందాన్నిచ్చిన అంశం ఇది

జర్నీ JOURNEY

సాహిత్య అభిలాష ఓ ప్రత్యేక వ్యాపకం... రచయితగా రాణించాలంటే భాషపై పట్టుంటే సరిపోదు...సమాజాన్ని చదవాలి. అదీ పరభాషలో పట్టు సాధించాలంటే పట్టుదలతో కృషిచేయాలి. బాల్యం నుంచే రాజభాష హిందీపై ఆసక్తి పెంచుకున్న ఆమె అందులోని లోతుల్ని చూడాలని తపన చెందారు. భాషపై పట్టుసాధించాక అనువాదకురాలిగా మారారు. 42 పుస్తకాలు రాసిన ఆమె కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా స్వీకరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ (రిటైర్డ్) సూరపనేని శేషారత్నం ఘనత ఇది. 'ఉత్తరాది రచయితల ఆధిపత్యం సాగుతున్న రోజుల్లో తెలుగు రచయిత గొప్పతనం, రచనల గొప్పతనంతోపాటు మన సంస్కృతి సంప్రదాయాలను ఉత్తరాది వారికి పరిచయం చేసింది నేనే. వాస్తవానికి ఈ లక్ష్యంతోనే అనువాదకురాలిగా మారాను' అంటున్న శేషారత్నం జీవితంలోని కొన్ని సంఘటనల సమాహారమే ఈ వారం జర్నీ.

(ఆంధ్రజ్యోతి/ విశాఖపట్నం)

మాతృభాషపై పట్టు సాధించాలని, రచనలు చేయాలని ఆశించడం సహజం. కానీ ఆమె రాజభాష హిందీపై మక్కువ పెంచుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుంచి రావడంతో జాతీయ భావాలు అధికంగా ఉండడం కూడా ఇందుకు కొంత కారణం. పాఠశాల చదువు ముగిసే సరికి హిందీలో 'విశారద' పాసయ్యారు. పీయూసీలో మంచి మార్కులు రావడంతో వైద్య విద్యలో చేరే అవకాశం ఉన్నా ఉపాధ్యాయ వృత్తిపై ఆసక్తి చూపారు. చివరికి హిందీలో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి అధ్యాపకురాలిగా స్థిరపడ్డాడు. సూరపనేని శేషారత్నం ఘనత ఇది. తనను పలకరించిన 'ఆంధ్రజ్యోతి' వద్ద అంతరంగాన్ని ఆవిష్కరించారు.

బాల్యం నుంచే హిందీపై మక్కువ

బాల్యం నుంచే హిందీభాషపై మక్కువ కలిగింది. మా ఊరిలో వాతావరణం కూడా ఇందుకు దోహదపడింది. స్వాంత్ర్యం వచ్చిన తొలిరోజులు కావడంతో జాతీయవాద భావజాలం బలంగా ఉండేది. ప్రతి ఒక్కరూ హిందీ నేర్చుకోవాలనుకునే వారు. నాన్న నాగభూషణం స్వాతంత్ర్య సమరయోధులు. దీంతో మాకు హిందీ నేర్పించేందుకు ఆయన ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేశారు. ఆయన ఏడాదిపాటే చెప్పినా ప్రతి ఒక్కరికీ హిందీపై ఇష్టం ఏర్పడింది. మేం చదువుకునే ఉంగుటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో దత్తు టీచర్ హిందీ బోధించేవారు. అతని భార్య ఇంటి వద్ద హిందీకి సంబంధించి ప్రాథమిక, మాధ్యమిక పరీక్షలకు ట్యూషన్ చెప్పేవారు. ప్రతిరోజూ పాఠశాల ముగిసిన తర్వాత హిందీ ట్యూషన్‌కు వెళ్లేవాళ్లం. స్కూల్‌ఫైనల్ తరువాత పీయూసీ, బీఎస్సీలో కూడా సెకండ్‌లాంగ్వేజ్ హిందీ తీసుకున్నా. దీనివల్ల పీజీలో హిందీలో సీటొచ్చింది. పరిశోధకురాలిగా చేరిన తరువాత హిందీపై మరింత మక్కువ ఏర్పడింది.

తెలుగు గొప్పదనం తెలియాలనే...

ఉత్తరాది హిందీ కవులు, రచయితలు తమ రచనలను తెలుగులోకి అనువదించే వారు. వారి సంస్కృతి, సంప్రదాయాలు మనకు తెలియాలన్నది వారి ఉద్దేశం. మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, మన కవులు, రచయితల గొప్పతనం, సాహిత్యం ఉత్తరాది వారికి తెలియజేయాలన్న కుతూహలం నాలో కలిగింది. దేశంలో మూడొంతుల మంది మాట్లాడే హిందీ భాషలోకి తెలుగు రచనలు అనువదించాలని నిర్ణయించాను. జానపద సాహిత్యం, బాలసాహిత్యంపై రెండు పుస్తకాలు హిందీలో రాశాను. ఇవి సొంత రచనలు. వీటికి ఎంతో పేరు రావడంతో రచయితగా తృప్తికలిగింది. ఆ తర్వాత అడవి బాపిరాజు నుంచి కమల కుమారి వరకు 19 మంది రచయితల కథలను హిందీలోకి అనువదించి 'మసీదు పావురం' పేరుతో పుస్తకం తీసుకువచ్చాను.

రావూరి 'జీవన సమరం'తో మంచిపేరు

ప్రఖ్యాత తెలుగు రచయిత రావూరి భరద్వాజ తెలుగు నేలలో 56 వృత్తులపై రాసిన జీవన సమరం పుస్తకాన్ని హిందీలోకి అనువదించాను. ఆయా వృత్తుల పుట్టు పూర్వోత్తరాలు, మూలాలు, ఎలా అంతరించిపోయాయి అనే దానిపై ఆయన పరిశోధన చేసి రాసిన పుస్తకమే 'జీవన సమరం'. ఈ పుస్తకాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ ముద్రించింది. ప్రఖ్యాత రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి రాసిన 'తన మార్గం' పుస్తకాన్ని హిందీలోకి అనువదించా. దీన్ని కూడా కేంద్ర సాహిత్య అకాడమీ ముద్రించింది. తెలుగు రచయిత జయంతి పాపారావు రాసిన 'వెతుకు...వెంటాడు...వేటాడు' పుస్తకాన్ని 'గిఫ్ట్‌ప్యాక్' పేరుతో అనువదించా. ఈ పుస్తకానికి 2006లో కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

ఉదయం ఎండ...సాయంత్రం వాన

పోస్టుగ్రాడ్యుయేషన్ చదివేందుకు 1970లో విశాఖ వచ్చినప్పుడు విశాఖ ఎంతో ప్రశాంతంగా ఉండేది. ఉదయం ఎండకాస్తే సాయంత్రానికి వర్షం కురిసేది. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేది. ప్రభుత్వ మానసిక ఆసుపత్రి తరువాత జనావాసాలు ఏమీ ఉండేవి కావు.

జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు బోర్డు కన్వీనర్



ప్రతిష్ఠాత్మక జ్ఞానపీఠ్ అవార్డు ఎంపిక కమిటీలో ప్రాంతీయ భాషకు ఒక బోర్డు ఉంటుంది. ముగ్గురు సభ్యులతో ఉండే ఈ కమిటీకి రెండుసార్లు కన్వీనర్‌గా పని చేశా. నేను కన్వీనర్‌గా ఉన్నప్పుడే రావూరి భరద్వాజకు జ్ఞానపీఠ్ అవార్డు వచ్చింది. రావూరి రచనలను అప్పటికే హిందీలోకి నేను అనువదించి ఉన్నా. రావూరి పేరు తెలియని తెలుగు సాహితీ ప్రియులు ఉండరు. కానీ సి.నారాయణరెడ్డి తర్వాత మరెవరికీ జ్ఞానపీఠ్ అవార్డు రాలేదు. ఈ విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకువెళ్లాను. దీంతో రావూరి రచనలపై కమిటీలో చర్చసాగింది. అనంతరం రావూరి రచనలన్నీ పంపాలని అవార్డు కమిటీ కోరింది. హిందీలోకి అనువదించిన రావూరి రచనలు సేకరించి కమిటీకి అందజేశాను. ఆయన రచనలు పరిశీలించిన కమిటీ రావూరికి జ్ఞానపీఠ్ అవార్డు ప్రకటించింది. రచయితగా ఆయనకు న్యాయం జరిగిందని సంతోషించా. అలాగే జ్ఞానపీఠ్ అవార్డు పరిధిలోని మూర్తి దేవి పురస్కార్ కమిటీలో జ్యూరీ సభ్యురాలిగా ఉన్నప్పుడే కొలకలూరి ఇనాక్‌గారికి మూర్తిదేవి పురస్కార్ వచ్చింది. నా హయాంలో ఇద్దరు తెలుగు రచయితలకు ఈ పురస్కారాలు దక్కడం సంతృప్తినిచ్చింది. యువత కెరీర్ తపనలో కుటుంబాలకు దూరమైన నేపథ్యంతో 'పరుగు' అనే పుస్తకం రాశా. త్వరలో ఇది విడుదల కానుంది. కేంద్ర సాహిత్య ఆకడమీ కోసం రచనలు చేస్తున్నాను. ఇంటర్ విద్యార్థులకు హిందీ పాఠ్యాంశాలు రాశాను.

గ్రామీణ ప్రజల జీవనంపై ప్రాజెక్టు

1976లో ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ విభాగంలో అధ్యాపకురాలిగా చేరాను. ఆచార్యురాలి హోదాలో 2006లో పదవీ విరమణ చేశాను. అధ్యాపకురాలిగా కంటే రచయితగానే సంతృప్తినిచ్చింది. వృత్తిపరంగా నాలుగు ప్రాజెక్టులు చేపట్టాను. ఈస్థటిక్ స్టడీస్, దళిత సాహిత్యం, మైథలాజికల్ స్టడీస్ పూర్తి చేశాను. స్వాతంత్ర్యానంతరం ఉత్తర, దక్షిణభారతంలో గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులపై తెలుగు, హిందీ కవులు రాసిన నవలల ఆధారంగా చేపట్టిన అధ్యయనం త్వరలో యూజీసీకి నివేదించాలి. ప్రతి విషయంలో గ్రామీణ ప్రజలు దోపిడీకి గురవుతున్నారని తెలిసింది. రాజకీయాలు, ఆర్థిక ఇబ్బందులు, సాంఘిక కట్టుబాట్లు, మతపరమైన దోపిడీలో చిక్కుకుంటున్నారు. దక్షిణాదికంటే ఉత్తరాదిలో గ్రామీణ ప్రాంత ప్రజల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది.



వాజ్‌పేయి నుంచి రెండుసార్లు అవార్డు

పందొమ్మిది మంది తెలుగు రచయితల కథలను 'మసీదు పావురం' పేరుతో హిందీలోకి అనువదించిన పుస్తకానికి అప్పటి ప్రధాని వాజ్‌పేయి చేతులు మీదుగా అవార్డు తీసుకున్నాను. 'హిందీ రైటర్స్ ఆఫ్ నాన్ హిందీ స్పీకింగ్ ఏరియాస్' కోటాలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ జాతీయ స్థాయిలో ఈ అవార్డు ఇచ్చింది. 2001లో కేంద్రీయ సంస్థాన్ నేతృత్వంలో లక్నోలో వాజ్‌పేయి చేతులు మీదుగా 'సౌహార్ధ్ సమ్మాన్' అవార్డు అందుకున్నా. దక్షిణాఫ్రికాలో జోహన్స్‌బర్గ్‌లో 2007లో జరిగిన ఎనిమిదో ప్రపంచ హిందీ మహాసభల్లో భారత్ తరఫున పదిమంది రచయితలను సత్కరించి అవార్డు ఇస్తే వారిలో నేనూ ఉన్నా. భోపాల్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ చేతులు మీదుగా 'సర్వభాషా సాహిత్య సన్మాన్' పురస్కారం అందుకున్నా. ఇటీవల మధ్యప్రదేశ్ ప్రభుత్వం హిందీభాషా సమ్మాన్ అవార్డు ప్రదానం చేసింది. ఈ ఏడాది మే 30న అప్పటి రాష్ట్రపతి చేతులు మీదుగా కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఇచ్చే 'గంగాశరణ్ సింహ' పురస్కారం అందుకున్నా. నూరేళ్ల తెలుగు కథ కోసం రచయిత జయంతి పాపారావుతో 'నూరేళ్లు... నూరు కథలు...నూరుగురు కథకులు' పేరిట 2010లో ఒక పుస్తకం తీసుకువచ్చాం. ఆయా కథలు ఏ పత్రిక/ వార/మాసపత్రికలో ప్రచురితమయ్యాయో సేకరించాం.

మెడిసిన్‌లో సీటొచ్చినా చేరలేదు

కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని ఎలుకలపాడు మా సొంతూరు. నాన్న నాగభూషణం వ్యవసాయం చేసేవారు. అమ్మ అన్నపూర్ణ. మేము నలుగురం. నాకు ముగ్గురు సోదరులు. మూడో తరగతి వరకు సొంతూరులో చదివి ఆరో తరగతికి గుడివాడ వెళ్లి ఏడాదిలోనే తిరిగి వచ్చేశాను. ఏడో తరగతి నుంచి పొరుగూరు ఉంగటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివాను. ఎస్ఎస్ఎల్‌సీ వరకు అక్కడే చదివి పీయూసీకి విజవాడ మేరీస్టెల్లా కళాశాలలో చేరాను. డిగ్రీ కోసం గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలకు వెళ్లాను. పీయూసీలో ఎక్కువ మార్కులు రావడంతో మెడిసిన్‌లో సీటొచ్చింది. డిగ్రీ పూర్తిచేసి బీఈడీ చేస్తే ఉద్యోగం వస్తుందని పెద్దన్నయ్య చెప్పడంతో వైద్యవిద్యలో చేరే ఆలోచనను మానుకున్నాను. అప్పట్లో సైన్స్‌లో ఉపాధి అవకాశాలు తక్కువ. బీఈడీ చేయాలని చెప్పడంతో పీజీలో ఎమ్మెస్సీకి బదులు ఎంఏ హిందీలో చేరాను. తరువాత ఎమ్మెస్సీ చేయాలనుకున్నా పరిశోధనల కారణంగా వీలుకాలేదు.

పీజీలో సిద్ధాంత వ్యాసం తప్పనిసరి

అప్పట్లో భాషా కోర్సులు చదివే విద్యార్థులకు పీజీ ఫైనల్ ఇయర్‌లో సంస్కృతం పేపరు ఉండేది. ఇంకా సిద్ధాంత వ్యాసం (డిజర్టేషన్) తప్పనిసరి. దీంతో హిందీలో ప్రఖ్యాత రచయిత సుమన్‌పై ఓ పుస్తకం రాశాను. ఆ తర్వాత రచనలపై మక్కువ ఏర్పడింది. పాఠశాల స్థాయి నుంచి కవిత్వం రాసినా పీజీ నుంచి మరింత ఇష్టమేర్పడింది. నాన్న పదిహేనేళ్లు సర్పంచ్‌గా పనిచేయడంతో పంచాయతీ లైబ్రరీ మా ఇంట్లో ఉండేది. లైబ్రరీలోని పుస్తకాలు చదివే అలవాటు ఉండడంతో రచనలపై ప్రభావం పడింది.





మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్



హాజరైన న్యాయవాదులు

నిరంతర అధ్యయనంతోనే ఉన్నతి

హైకోర్టు న్యాయమూర్తి యు.దుర్గాప్రసాద్

సిరిపురం, ఆగస్టు 5 : నిరంతర అధ్యయనం, వృత్తి పట్ల బలమైన ఆత్మవిశ్వాసం న్యాయవాదుల ఉన్నతికి సోపానాలని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి యు.దుర్గాప్రసాద్ అన్నారు. సిరిపురం వుడా చిల్డ్రన్స్ ఎరీనా థియేటర్‌లో శనివారం విశాఖ న్యాయవాదుల సంఘం నిర్వహించిన డీవీ సుబ్బారావు స్మారక వృత్తిలో నైపుణ్యాల వృద్ధిపై ప్రత్యేక శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని నేర్చుకోవడం, పునశ్చరణ తరగతుల్లో పాల్గొనడం అవసరమన్నారు. న్యాయశాస్త్రం ఉత్సాహవంతమైన ఆంశమని, సమాజంలో అవసరాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు న్యాయవాదుల ప్రతిభకు దర్పణంగా నిలుస్తాయని చెప్పారు. గతంలో నేర శిక్షాస్మృతి పరిధిలో సెక్షన్లకు ఇచ్చే ప్రాధ్యానతకు, ప్రసుత్తం మార్పులకు మధ్య వ్యత్యాసం కనిపిస్తోందన్నారు. గతంలో నిరాదరణ పొందిన చెక్కుల విషయంలో, నే టి పరిస్థితుల్లో మార్పులను సోదాహరించారు. మనిషి ఎదగడానికి అవసరమైన సప్త సూత్రాలను వివరించారు. రంపం పనిచేయాలంటే సానపెట్టాలన్నారు. న్యాయవాద వృత్తిని పదునైన రంపంతో పోల్చారు. విషయ గ్రాహ్యం లేకపోతే రాణించలేమని చెబుతూ భక్త మార్కేండేయ కథలో ఇమిడి ఉన్న శాస్త్రీయతను సోదాహరించారు. న్యాయశాస్త్రం సాగరం వంటిదని, సరైన అధ్యయనం, భాషాపరిజ్ఞానం లోపిస్తే ఎదుగుదల సాధ్యం కాదన్నారు. చదివే అంశాలపై స్పష్టత, అవసరమైన విషయాలను మాత్రమే ప్రస్తావించాలన్నారు. నేర శిక్షాస్మృతిలోని పలు విషయాలను వివరించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వెంకటజ్యోతిర్మయి మాట్లాడుతూ మౌలిక సూత్రాలు, వృత్తిలో క్రమశిక్షణ, కోర్టులో ప్రవర్తించే తీరు సాక్షుల విచారణ, వివరించే తీరుపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు, 2వ అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యు.సత్యారావు, ప్రముఖ న్యాయవాది డీవీఎస్ఎస్ సోమయాజులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సదస్సు ఆదివారం కూడా కొనసాగనుంది.



స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికపై ఆనందోత్సవాలు

మహారాణిపేట: ఉప రాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు ఎన్నిక కావడం తెలుగువారికి గర్వకారణమని బీజేపీ నగర అధ్యక్షుడు ఎం. నాగేంద్ర అన్నారు. శనివారం వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా అత్యధిక ఓట్లతో గెలుపొందినట్టు ప్రకటించడంతో విశాఖలోని బీజేపీ కార్యాలయంలో స్వీట్లు పంచుకుని బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకయ్యనాయుడికి నలభై ఏళ్లుగా విశాఖతో అనుబంధం ఉందన్నారు. ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికైన సంద ర్భంగా విశాఖ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణరావు, టి.సుబ్బరామిరెడ్డి, రవీంద్ర, అప్పలకొండ యాదవ్, చొక్కాకుల రాంబాబు, వి.శ్రీనివాస్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

సివిల్ డిఫెన్స్ విన్యాసాలు భేష్

అక్కయ్యపాలెం, ఆగస్టు 5: గురుద్వారా జంక్షన్ సమీపంలోని శాంతిపురం కమ్యూనిటీ హాల్‌లో శనివారం 210వ బ్యాచ్ పౌర రక్షణ మౌలిక ముగింపు కార్యక్రమం నిర్వహించారు. పౌర రక్షణ సంస్థ శిక్షణలో అర్హత పొందిన అరవై ఏడు మంది వలంటీర్లు ప్రదర్శించిన సాహసోపేతమైన విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అగ్ని ప్రమాదంలో మంటలు ఆర్పడం, ఎత్తైన భవనాల నుంచి ప్రజలను రక్షించడం, ప్రాథమిక చికిత్స చేయడం వంటి సర్వీసులను ప్రదర్శించారు. అగ్ని కీలలను అదుపు చేయడం, ఆర్పివేయడం, బహుళ అంతస్తుల నుంచి పౌరులను రక్షించడం, శిథిలాల్లో చిక్కుకున్న వారిని వెలికి తీయడం తదితర సాహస విన్యాసాలను ప్రదర్శించి వీక్షకులను ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీవీఎంసీ అదనపు కమిషనర్ జీవీవీఎస్ మూర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉప పౌర రక్షణాధికారి జి.జవహర్‌లాల్ నెహ్రూ, రిటైర్డ్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పి.రామారావు, ఎన్.శ్రీనివాస రాజామణి, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ శాఖ, సివిల్ డిఫెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



విన్యాసాలు ప్రదర్శిస్తున్న దృశ్యం

దిగొచ్చిన ఇండిగో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

- రద్దు చేసుకున్న విమానం టిక్కెట్‌పై రూ.3,162లు వెనక్కి
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో ప్రయాణికుడికి న్యాయం

విశాఖపట్నం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థ దిగొచ్చింది. విమాన ప్రయాణానికి రెండు రోజుల ముందు టిక్కెట్ రద్దు చేసుకుంటే రూ.5,912 ధరలో కేవలం రూ.208 మాత్రమే వెనక్కి వస్తుందని ప్రయాణికుడికి చెప్పిన ఆ సంస్థ ఒక్క రోజులో దారిలోకి వచ్చింది. 'రద్దు చేసుకుంటే... వీపు విమానం మోతే' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం కథనం ప్రచురితం కావడంతో ఆ సంస్థ వెంటనే స్పందించింది. మళ్లీ మాట మార్చి... ఆ ప్రయాణికుడికి విమానం టిక్కెట్ ధరలో 50 శాతం వెనక్కి ఇచ్చింది. వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ వి.వి.కృష్ణారావు హైదరాబాద్ నుంచి విశాఖ రావడానికి ఈ నెల 4వ తేదీకి జూలై 28నే ఇండిగో విమానానికి రూ.5,912 చెల్లించి టిక్కెట్ బుక్ చేసుకున్నారు. అనుకోని కారణాలతో ఆయన ప్రయాణం రద్దు కావడంతో రెండు రోజులు ముందుగానే అంటే ఆగస్టు 2న ఆయన టిక్కెట్ రద్దు చేసుకున్నారు. పెనాల్టీలు, సర్వీసు చార్జీలు పోను కేవలం రూ.208 మాత్రమే వెనక్కి వస్తుందని అటు నుంచి సమాచారం వచ్చింది. ఈ విషయాన్ని కృష్ణారావు 'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురావడంతో 'రద్దు చేసుకుంటే... వీపు విమానం మోతే' శీర్షికన కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీంతో విమాన సంస్థ దిగి వచ్చింది. మళ్లీ కొత్త లెక్కలు వేసి, టిక్కెట్ ధరలో రూ.3,162 వెనక్కి ఇస్తున్నామని చెప్పి సమాచారం ఇచ్చింది. ఇదంతా 'ఆంధ్రజ్యోతి' వల్లనే సాధ్యమైందని కృష్ణారావు ఆనందం వ్యక్తం చేశారు. విమాన సంస్థలకు కూడా నిబంధనలు రూపొందించి, కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు గ్రేడ్-2 పండిట్లకు పదోన్నతుల కౌన్సెలింగ్

విశాఖపట్నం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): గ్రేడ్-2 తెలుగు, హిందీ పండిట్లు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతుల కౌన్సెలింగ్ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరగనున్నదని డీఈవో జి.నాగమణి తెలిపారు. పదోన్నతులకు హాజరయ్యే టీచర్లు విధిగా సర్వీస్ రిజిస్టర్ తీసుకురావాలని సూచించారు. పదోన్నతులకు సంబంధించి సీనియార్టీ జాబితా ఇప్పటికే డీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు.

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదాతలతో ప్రత్యేక శ్రావణ లక్ష్మి కుంకుమ పూజలు జరిపారు. అ లాగే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి విశేష పంచామృతాభిషేక సేవ నిర్వహించారు. అలాగే ఆలయ మండపంలో లక్ష్మీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.



కుంకుమ పూజలు చేస్తున్న దృశ్యం

పోటీ పరీక్షల్లో అప్రమత్తతతో మెలగాలి

ప్రముఖ రచయిత యండమూరి

భీమునిపట్నం(రూరల్): విద్యార్థులు పోటీ పరీక్షల్లో అప్రమత్తతతో మెలగాలని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు యండమూరి వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. భీమిలి పరిధిలో అవంతి విద్యాసంస్థల విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాస శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు తరచూ హాజరు కావల్సి ఉంటుందన్నారు. పోటీ ఉన్నప్పుడే ప్రతిభ వెలికి వస్తుందన్నారు. అన్ని రకాల పరీక్షలకు హాజరవుతుంటే పరీక్ష పేపర్ల తయారీదారుల ఆలోచనా ధోరణి అర్థం అవుతుందన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను పదే పదే మననం చేసుకోవాలని, ఇతర విద్యార్థులతో చర్చించాలని, అప్పుడే మనసులో బలంగా నాటుకుపోతుందని తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆయనను సన్మానించి జ్ఞాపిక బహూకరించారు.



యండమూరిని సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

'విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించాలి'

ఆనందపురం: విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వీతం ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమాదేవి పేర్కొన్నారు. మండలంలోని మిందివాని పాలెం ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఎ.సునీత ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ అమలులో యువత పాత్ర కీలకం

సాగర్‌నగర్: దేశంలోని ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత నేటితరంపై ఉందని, ముఖ్యంగా ఇందులో యువత పాత్రకీలకమని గ్రామీణ పారిశుధ్య విభాగం, స్వచ్ఛభారత్ జిల్లా కో-ఆర్డినేటర్ మురళీమోహన్‌రావు పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్వచ్ఛభారత్‌పై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జిల్లా స్వచ్ఛ భారత్ ప్రేరక్ భరత్‌కుమార్ మాట్లాడుతూ 2019 నాటికి దేశంలో బహిరంగ మల విసర్జన నిర్మూలించటంతో పాటు అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరగాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు.స్వచ్ఛభారత్ కార్యక్రమ అమలులో తలెత్తే లోపాలను ఏవిధంగా అధిగమించాలో ఆయన వివరించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా మాట్లాడుతూ స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ లక్ష్యాలు చేరువకావడానికి విలువైన సూచనలను అందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ కె.మంజుశ్రీనాయుడు, డాక్టర్ ఐ.బి.రాజు, డాక్టర్ ఎం.సుధ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా చిల్లపేట చెరువు

చేపల పెంపకం వద్దంటున్న స్థానికులు

దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని వినతులు

తగరపువలస: చిట్టివలస, చిల్లపేట గ్రామాల సరిహద్దులో ఉన్న చెరువు వివాదాస్పదంగా మారింది. రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు ఈ చెరువు పట్ల ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ చెరువులో సంప్రదాయ మత్స్యకారులు కొన్నేళ్లుగా చేపలు పెంచుతున్నారు. వీరి లీజు గడువు మరో రెండు సంవత్సరాలు ఉంది. ఈ నేపథ్యంలో ఈ చెరువును లోతు చేయించి అభివృద్ధి చేయాలని వుడా అధికారులు నిర్ణయించి, అందుకు తగిన విధంగా సర్వే చేస్తున్నారు. ఈ పరిసర ప్రాంతాలవారు ఈ చెరువులో చేపలు పెంచడం వల్ల కాలుష్యం పెరిగిపోయిందని, దుర్గంధం వ్యాప్తి చెందడం వల్ల ఈ పరిసర ప్రాంతాలలో ఉండలేకపోతున్నామని అంటున్నారు. ఈ మేరకు చేపల పెంపకాన్ని నిలుపుదల చేయాలని అధికారులకు వినతిపత్రాలు అందించారు. తాటితూరులో ఉన్న మత్స్యకారులకు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న చెరువును ఎలా లీజుకు ఇచ్చారని వీరు ప్రశ్నిస్తున్నారు. గతంలో చేపలు పెంచడానికి లీజుకు ఇచ్చే సమయంలో ఈ ప్రాంతంలో నివాస గృహాలు ఉండేవి కాదు. ఈ లీజు గడువును అనేకసార్లు పెంచడం వల్ల ఈ పరిసర ప్రాంతాల్లో అనేక గృహాలు, అపార్టుమెంట్ల నిర్మాణాలు పెరిగిపోయాయి. చాలామంది ఇక్కడ నివాసం ఉంటున్నారు. నివాస ప్రాంతాలలో చెరువులను లీజుకు ఇవ్వొద్దని తక్షణమే దీనిని రద్దుచేయాలని కోరుతున్నారు. అధికారులు ఈ చెరువును అభివృద్ధి చేయడానికి నిర్ణయించినందున చేపల పెంపకాన్ని నిలుపుదల చేయాలని కోరారు. కాగా ఈ విషయాన్ని తెలుసుకుని సంప్రదాయ మత్స్యకారులు కూడా మత్స్యశాఖ అధికారులను రప్పించి కాలుష్యం చేపల పెంపకం వల్ల రావడం లేదని ప్రకటనలు చేయించారు. లీజు ఉన్నందున ప్రస్తుతం రద్దుచేయలేమని, లీజు పూర్తయిన తర్వాత జీవీఎంసీ అధికారుల సూచనల మేరకు ఇక్కడ చేపల పెంపకాన్ని నిలుపుదల చేస్తామని మత్స్యశాఖ అధికారులు ప్రకటించారు. ఇరు వర్గాలకు చెందినవారు ఈ చెరువు నిర్వహణ పట్ల పరస్పర ఆరోపణలు చేసుకుని అధికారులకు వినతిపత్రాలు అందించారు.


చిల్లపేట చెరువు

ఆకర్షణీయంగా అంగన్‌వాడీ ప్రీ స్కూల్: మంత్రి గంటా


కీబోర్డు ఆపరేట్ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం: భీమిలి మండలం నిడిగట్టు పంచాయతీ నేరేళ్లవలసలో నిర్మించిన అంగన్‌వాడీ ప్రీస్కూల్ భవనం ఎంతో ఆకర్షణీయంగా ఉందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ గదిని మంత్రి గంటా శ్రీనివాసరావుతో బాటు తానా ప్రెసిడెంట్ సతీష్ వేమన, అమెరికాలో ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి జయరాం కోమటి, తానా బోర్డు ఛైర్మన్ చలపతి కాంద్రగుంట, తానా సభ్యులు రవి మండలపు, రాజా, కె.సి.చెరుకూరి, ధర్మ రాయినేని, అలోకం శ్రీరామ్, గుంటూరు జడ్పీ మాజీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం, కేంద్ర ఈఎస్‌సీ ఛైర్మన్ గారపాటి ప్రసాద్, స్త్రీ శిశుసంక్షేమ శాఖ పీడీ చిన్మయదేవి, నియోజకవర్గ అధికార ప్రతినిధి శ్రీనివాసరావు సందర్శించారు. చిన్నారులను ఆకట్టుకునేలా డిజిటల్ క్లాస్ రూమ్‌ను యానిమల్స్, వెజిటబుల్స్, బొమ్మలతో చక్కగా తీర్చిదిద్దారని తానా ప్రతినిధులు కొనియాడారు.

'స్వచ్ఛభారత్'తో ఆరోగ్యకరమైన సమాజం

సాగర్‌నగర్: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి స్వచ్ఛభారత్ కార్యక్రమం దోహదపడుతుందని రుషికొండ గాయత్రి విద్యాపరిషత్ పీజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె.వి.సూర్యనారాయణరాజు అన్నారు. కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన స్వచ్ఛపక్వాడ కార్యక్రమం ఐదోరోజుకు చేరుకున్న సందర్భంగా శనివారం కళాశాల ప్రాంగణంతో పాటు తరగతి గదులు, వివిధ విభాగాలలో వున్న కార్యాలయాలను స్వచ్ఛభారత్‌లో భాగంగా శుభ్రపరిచారు.కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జూ వార్షిక ఆదాయం రూ.2 కోట్లు

విశాఖపట్నం: సందర్శకుల ద్వారా ఇందిరా గాంధీ జంతుప్రదర్శనశాలకు రెండు కోట్ల మేర వార్షిక ఆదాయం వస్తుందని క్యూరేటర్ విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు జంతుప్రదర్శనశాలలోని బయోస్కోప్ సెంటర్‌లో శనివారం జూ వార్షిక నివేదిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏయూ వీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ జూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. ఇక్కడ ఉన్న సీతాకోకచిలుకల పార్కు సందర్శకుల మనసు దోచుకుంటుంద న్నారు. అనంతరం జూ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. జూ అభివృద్ధికి సహకరించిన దివీస్, రెడ్డీస్ ల్యాబ్ తదితర సంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ముగిసిన టీడీపీ నేతల శిక్షణ

పద్మనాభం: మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు విజయనగరంలోని దుప్పాడలో శిక్షణ పొందారు. మూడురోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ సోమవారంతో ముగిసింది. ఇటీవల ఎన్నికైన మండల కార్యవర్గంతో పాటు ముఖ్యనాయకులు నాయకత్వ లక్షణాలతో పాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, టీడీపీ సిద్ధాంతాలపై శిక్షణ పొందారు. వీరికి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బి.అశోక్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఆర్.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో 72వ వార్డు నేతలు

సింహాచలం: విజయనగరం జిల్లా దుప్పాడలో నిర్వహించిన టీడీపీ నాయకత్వ శిక్షణ తరగతుల్లో పార్టీ 72వ వార్డుకు చెందిన అధ్యక్షుడు పి.వి. నరసింహంతో పాటు మరికొందరు పాల్గొన్నారు. శిక్షణ ముగిసిన అనంతరం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళ అశోక్ చేతుల మీదగా నేతలు ధ్రువపత్రాలు అందుకున్నారు.

సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ

పద్మనాభం: పద్మనాభంలోని గోస్తనీ విద్యాపీఠ్‌లో శనివారం సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పాఠశాల వ్యవస్థాపకుడు కె.సూరిబాబు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ చేశారు.

యూనిఫాం, పుస్తకాల వితరణ

కొమ్మాది: పీఎంపాలెం మాలతాంబ విద్యానికేతన్‌లో అనాథ పిల్లలకు యూనిఫాం, పుస్తకాలను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ టీఎస్ఆర్ ప్రసాద్, మధురవాడ లా అండ్ ఆర్డర్ ఏసీపీ నాగేశ్వరరావు ముఖ్యఅతిథులుగా అనాథ పిల్లలకు పైవాటిని ఉచితంగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలతాంబ విద్యానికేతన్ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం అభినందనీయమన్నారు మాలతాంబ కరస్పాండెంట్ మహంతి మాట్లాడుతూ ఇక నుంచి ఏటా అనాథ పిల్లలకు యూనిఫాం, పుస్తకాలు ఉచితంగా అందిస్తామన్నారు తమ పాఠశాలలో 25 శాతం మంది విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తున్నామన్నారు. తమ వసతి గృహం పిల్లలకు ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు అందించినందుకు ఫౌండర్ జోసఫ్‌రాజు మాలతాంబ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సినిమా గైడ్

తగరపువలస

తాతా: మాయా మహల్

చిట్టివలస

సప్తగిరి: ఫిదా

గణేష్: గౌతమ్ నంద

మధురవాడ

దుర్గ: గౌతమ్ నంద

అప్పన్నా...జగన్‌కు సద్బుద్ధి ప్రసాదించు

ఆలయంలో టీడీపీ నేతల ప్రార్థనలు

సింహాచలం: రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ టీడీపీ నగర వాణిజ్య విభాగం కార్యదర్శి రాజనాల సత్యారావు ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు వరాహ లక్ష్మీనృసింహ స్వామిని వేడుకున్నారు. సింహాచలం కొండదిగువ మెట్లమార్గం లోని తొలిపావంచా వద్ద శనివారం సాయంత్రం సింహ ద్రినాథుడికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతిపక్ష నాయకుడి హోదాను మరిచి నోటికి వచ్చినట్టు నీచంగా మాట్లాడడం తగదని పార్టీ నగర కార్యదర్శి తోట మధు, 72వ వార్డు టీడీపీ నేతలు సతి వాడ శంకరరావు, ఎన్.అప్పారావు, జె.నర్సింహమూర్తి, కొలుసు రామారావు, గుసిడి రమణ తదితరులు పాల్గొ న్నారు.

దిగజారుడు వ్యాఖ్యలు తగదు

కొమ్మాది: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతిపక్షనేత జగన్ ముఖ్యమంత్రిని ఉద్దేశించి దిగజారుడు వ్యాఖ్యలు చేశారని, ఇది తగదని టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అన్నారు. అలాగే మంత్రి అఖిలప్రియపై రోజా వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పార్టీ నాలుగో వార్డు కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ వార్డు అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావు మాట్లాడుతూ ప్రతిప క్షనేత తన స్థాయిని మరచి దిగజారి మాట్లాడుతున్నా రన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం రేయింబవళ్లూ కష్టపడుతున్న ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు గొల్లంగి ఆనందబాబు, పార్టీ వార్డు మహిళా అధ్యక్షురాలు బోయ రమాదేవి, బోయ వెంకటరమణ, షేక్ జహనార, వార్డు కార్యదర్శి నాగేశ్వరరావు, సాయిరాం కాలనీ ఫేజ్-1 అధ్యక్షుడు కురమోజు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



తొలి పావంచా వద్ద ప్రార్థనలు చేస్తున్న నేతలు

జగన్ దిష్టిబొమ్మ దహనం

భీమునిపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని భీమిలి డివిజన్, భీమిలి మండల తెలుగుదేశం కమిటీలు డిమాండ్ చేశాయి. స్థానిక మంత్రి క్యాంప్ ఆఫీసునుంచి జగన్ దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకువెళ్లి గంటస్తంభం కూడలిలో దహనం చేశారు. కార్యక్రమంలో భీమిలి జోన్, భీమిలి మండల టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు, డి.ఎ.ఎన్.రాజు, నాయకులు పెంటపల్లి యోగీశ్వరరావు, యరబాల అనిల్ ప్రసాద్, భీమిలి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాసి నర్సింగరావు, కె.ఎస్.ఎం.సుధాకర్, అప్పికొండ అప్పలనాయుడు, మారోజు సంజీవికుమార్, జి.పోలీరాజు, కనకల అప్పలనాయుడు, కొప్పల కృష్ణారావు, రవ్వ వెంకటరావు, గాడు అప్పలనాయుడు, మహిళా నేతలు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీడీపీ నేతలు

పిచ్చికుక్కల స్వైర విహారం



అమనాంలో తిరుగుతున్న పిచ్చి కుక్కలు

భీమునిపట్నం(రూరల్): మండల గ్రామాలలో పిచ్చి కుక్కల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అమనాం, జీరుపేట, అన్నవరం, నాగమయ్యపాలెం, దాసరిపేట, నమ్మివానిపేట తదితర గ్రామాలలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఈ కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రాణాంతకంగా తయారయ్యాయని, రోడ్డు మీద ప్రయాణించేందుకు భయాందోళన చెందుతున్నామని పాదచారులు, వాహనచోదకులు తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లినవారు రాత్రి వేళల్లో బస్సులు దిగి గ్రామాల్లోకి రావాలంటే కుక్కల వల్ల భయపడుతున్నారన్నారు. చాలామంది కుక్కకాట్లకు గురవుతున్నారని చెప్పారు.

పాఠశాలల్లో తాగునీటి ఇక్కట్లు



బోరు వద్ద పాలవలస పాఠశాల విద్యార్థులు

భీమునిపట్నం(రూరల్): ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 11 ఉన్నత పాఠశాలలు ఉండగా, ఒక్కో పాఠశాలకు సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఉంటారు. పాఠశాల ఆవరణలో ఒక్క బోరు మాత్రమే ఉండడంతో అంతమంది విద్యార్థులకు నీటి సదుపాయం సమకూరడం లేదు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం అనంతరం ఆ ఒక్క బోరు వద్ద విద్యార్థులు తాగునీటికి క్యూ కడుతున్నారు. పళ్లాలు శుభ్రం చేసుకోవడానికి, తాగడానికి ఆ బోరు మీదే ఆధార పడడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలకు అదనపు బోర్లు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

8న రుణాల మంజూరుకు ఇంటర్వ్యూ

ఆనందపురం: మండలంలోని 26 పంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుకు 8వ తేదీన స్థానిక మండలాభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో బి.అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆనందపురం ఆంధ్రా బ్యాంక్, శొంఠ్యాం ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంక్‌ల పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, వెల్లంకి ఎస్‌బీఐ, వేములవలస ఏపీజీవీబీ, గిడిజాల బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. దరఖాస్తుదారులు సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె కోరారు.

సింహగిరిపై 'వనం-మనం'

సింహాచలం : పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని గోపాలపట్నం శాంతిభద్రతల విభాగం సీఐ వైకుంఠరావు పిలుపునిచ్చారు. సింహగిరి మైక్రోవేవ్ టవర్ సమీపంలో శనివారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమంలో ఆయన సుమారు 20 మొక్కలు నాటారు. వాటిని సంరక్షించాలని మైక్రోవేవ్ టవర్ సిబ్బందిని కోరారు.ఫోటో:ఎస్ఎంఎల్:3:తొలిపావంచా వద్ద ప్రార్థనలు చేస్తున్న తెదేపా నేతలు.

నిరుపయోగంగా అండర్‌పాత్ వే

తగరపువలస: జాతీయ రహదారి సంగివలస వద్ద నిర్మించిన అండర్‌పాత్‌వే ను చాలామంది వినియోగించకపోవడం వల్ల నిరుపయోగంగా మారింది. విశాఖపట్నం నుంచి జాతీయ రహదారిపై తగరపువలస రావాలంటే ఎడమపక్క సర్వీసు రోడ్డులో ప్రయాణించి ఈ పాత్‌వేపై వాహనాలు రావాలి. కాని చాలా వాహనాలు వలందపేట వద్ద మొదలయ్యే సర్వీసు రోడ్డులోకి దిగి కుడి పక్క రహదారిలో ప్రయాణిస్తున్నాయి. తగరపువలస నుంచి విశాఖపట్నం వెళ్లే వాహనాలు కూడా ఇదే రహదారిలో వెళుతుండడం వల్ల నిత్యం రద్దీ ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారి మధ్యలోనే అనిట్స్ విద్యాసంస్థలు ఉండడం వల్ల విద్యార్థులతో నిత్యం రద్దీగా ఉంటుంది. కాగా ఇక్కడ నిర్మించిన పాత్‌వే ఎవరికి ఉపయోగపడడం లేదు. ఇందులో బిచ్చగాళ్లు కూర్చోవడానికి, ఖాళీగా ఉన్నవారు పులిజూదం ఆడుకోవడానికి వినియోగ పడుతోంది. తగరపువలసకు వచ్చే రెండు రహదారులకు చెందినవారు ఈ పాత్‌వేను ఉపయోగించవలసి ఉండగా ఒకవైపు వస్తున్నవారు మాత్రమే వినియోగిస్తున్నారు. జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున ఈ అండర్ పాత్‌వే వినియోగపడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



సంగివలస వద్ద అండర్ పాత్‌వే

దగ్ధమైన దుకాణాల పరిశీలన



దగ్ధమైన దుకాణం పరిశీలిస్తున్న సీఐ

సింహాచలం : గంగధార సమీపంలోని వ్యాపార సముదాయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైన వాణిజ్య సముదాయాలను గోపాలపట్నం సీఐ వైకుంఠరావు శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారులను స్వయంగా కలిసి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సింహాచల ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.మల్లేశ్వరరావు దుకాణాలను పరిశీలించారు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అంగన్‌వాడీ కేంద్రాలు వద్దు

సంఘం జిల్లా కార్యదర్శి అనూరాధ

భీమునిపట్నం(రూరల్): సమగ్ర అంగన్‌వాడీల పేరుతో రెండు, మూడు చిన్న అంగన్‌వాడీ కేంద్రాలను కలిపి ఒకే దగ్గర నిర్వహించే విధానాన్ని గ్రామీణ ప్రాంతాలలో అమలు చేయవద్దని ఆ సంఘం (ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి సినగం అనూరాధ శనివారం ఆమె విలేకరుల సమావేశంలో కోరారు. మునిసిపల్ ప్రాంతాలలో తక్కువమంది పిల్లలున్న రెండు,మూడు అంగన్‌వాడీ కేంద్రాలను కలిపి ఒకే దగ్గర నిర్వహించాలన్న విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పట్టణ ప్రాంతాలలో ఒకే దగ్గర ఈ కేంద్రాలు ఉండడం వల్ల కొంతవరకు ఈ విధానం సౌలభ్యంగా ఉంటుందన్నారు. కానీ దూర దూరంగా ఉండే గ్రామీణ ప్రాంతాలలో ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల చాలా నష్టం ఉందన్నారు. శివారు ప్రాంతాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పిల్లల్ని ప్రతిరోజూ సమగ్ర అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకుని రావడం చాలా కష్టం అవుతుందన్నారు. చిన్నపిల్లల్ని ఈ విధంగా తీసుకుని రావడానికి తల్లిదండ్రులు అంగీకరించరన్నారు. అందువల్ల ఈ విధానం మండలాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయవద్దన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలని, జాబ్‌చార్టును ప్రకటించాలని కోరారు.

అందరికీ సొంత ఇళ్లే ప్రభుత్వ ధ్యేయం

ఆనందపురం: ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆనందపురం తహసీల్దార్ ఈశ్వరరావు పేర్కొన్నారు.మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు కేటాయించాలనే నినాదంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఆనందపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇటీవల జరిగిన స్మార్ట్‌పల్స్ సర్వే ద్వారా ఇళ్లు లేని అభ్యర్థుల జాబితా ప్రభుత్వం వద్ద ఉందని, దాని ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.కార్యక్రమాలలో వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, ఎంపీడీవో బి.అరుణశ్రీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి, హౌసింగ్ ఏఈ వినాయకరావు, ఆయా పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





AGRI BUSINESS

NURSERY

★ **ఇకోఫ్రెండ్స్ నర్సరీ** : మలబారు, వేప, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, కొబ్బరి అన్నిరకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్. సంప్రః 9848311236, 9246651236


AJV_394605



BOREWELLS

★ **SREE RAM** బోర్‌వెల్స్, 41/2 మరియు 61/2 బోర్లు అనుభవజ్ఞులైన డ్రిల్లర్లతో హైప్రజర్ స్కూ, కంప్రెసరులతో వేయుట మా ప్రత్యేకత. ఫోన్ : 8106655999, 7287876666

AJV_394553



BUSINESS OFFER

★ **శరవేగముగా అభివృద్ధిచెందుతున్న** ప్రముఖ ఫుడ్ ఇండస్ట్రీ కొరకు పార్టనర్స్, ఎగ్జిక్యూటివ్స్, సేల్స్‌బాయ్స్, గర్ల్స్ కావలెను. సం॥ప్రః 9705721102, 8523049296

AJV_394601

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.

AJC_397442



CATERING

★ **శ్రీ భారత్ కేటరింగ్,** 60 ft. Road, Near జయభేరి మారుతి, నక్కవానిపాలెం, విశాఖ-13. వెజ్ & నాన్‌వెజ్ కేటరింగ్ తక్కువ ధరకు రుచిగా చేయబడును. సంప్రః 9246613452, 8885513452.

AJV_394560



EDUCATION

★ **3 భాషలు** క్షుణ్ణముగా తెలిసి 30సం॥ అనుభవం కలిగి మీ అభిరుచికి తగ్గట్టు అన్ని వయస్సుల వారికి హిందీ, ఇంగ్లీష్ నేర్పబడును. హోమ్ ట్యూషన్ కలదు. ఫోన్: 9705870344

AJV_1442

COACHING CENTRE

★ **Ganesh Institute,** MVP. Inter - State, CBSE, ICSE, MPC, IIT-JEE, EAMCET, Engg. Maths, VI to X - State, CBSE, ICSE with IIT ✆ 9866100246

AJV_394554

pacs
Professional Success Yours
PSI Academy AND Counselling Services
Best Coaching for
Group-IV
S.I,Conistables,VRO/VRA, RRB
Experienced Faculty
@ Madhurawada
Near Kommadi Jn;
Admissions in Progress
Register Quickly
Cell : 7288941177, 9848797790.

ENGINEERING TUITIONS
(BE, B.Tech, Polytechnic, B.Sc, Inter)
SPOKEN ENGLISH / HINDI
Computers: C,C++, Java, AutoCad
OmegA
Dwarakanagar, VSP-16.
Ph: 9347046459

ADMISSIONS
B.Tech., Diploma & ITI, Staad Pro (1 Month) - Rs.3,000/-
Auto Cad (1 Month) - Rs.2,500/-
Photoshop (1 Month) - Rs.1,000/-
MS Office & Internet Skills 15 Days - Rs.750/-
❖ 1 Year Diploma in Sanitary Inspectors Course
❖ 6 Months Diploma & Fire & Safety Course
All India Institute of Local Self Government
Ph: 9701692923, 7989951772, 0891-2730158




ELECTRONICS

TV REPAIRS

★ **ఒక్క ఫోన్ కాల్‌తో** మీ ఇంటివద్దనే Ex. ఇంజనీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్స్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856

AJV_394551



HEALTH CARE

★ **Power Strong Medicine** రూ.240/-లకే ముడుకులు, నడుము, నరాలు, కీళ్ళనొప్పులు, పక్షవాతము Fritment కూడా చేయబడును. సంప్రః 7095426820

AJV_394662

★ **పెగ్మింటేషన్ పర్మినెంట్** క్యూర్, బాడీ స్కానింగ్ 1500/- మాత్రమే. నీ పెయిన్ రిలీఫ్, Obct. అన్ని రకాల ఫేస్ ట్రీట్‌మెంట్ సంప్రః MVP. ✆ 9848278272.

AJV_383986

AYURVEDIC

● డా॥ పద్మజారాణి (Ex. పతంజలి డా॥) డయాబెటిస్, థైరాయిడ్, SEX సమస్యలు మరియు అన్ని రకముల వ్యాధులకు ఖచ్చితమైన ఆయుర్వేదిక్ చికిత్స చేయబడును. House Visiting available. అక్కయ్యపాలెం. ఫోన్ : 9505617699.

AJV_394603



OLDAGE HOME

★ **వర్ధిని హోం కేర్ సర్వీసెస్.** వృద్ధులకు బెడ్ పేషెంట్స్‌కు 24 గం.లు సేవలకు మీ ఇంటి వద్దకి నర్సులను, ఆయాలను, అటెండర్లను పంపబడును. ఫోన్స్: 9121966743, 9030930305.

AJV_394609

★ **వృద్ధులకు మంచాన** ఉన్నవారికి ఆహ్లాద కరమైన వాతావరణంలో డాక్టర్ల పర్యవేక్ష ణలో సేవలు లభించును. మరియు మీ ఇంటి వద్దకే సేవలు. 9640428395.

AJV_394604

SBI Life
REQUIRED AGENCIES
(Your Business our Support)
Part/Full Time: S.O.'s/CA's/Tax Consultants/Teachers/Financial Advisors/Retd./VRS/House wives/ Any Other Marketing/Interested persons. (Age: 25 to 65 Years)
98496 40288 Manager Recruitment



MARRIAGE SERVICES

SWEET HOME

★ మీ అమ్మాయికి / అబ్బాయికి సంబంధం కావాలా? హిందు, క్రిస్టియన్, ముస్లిం సంబంధాలు చాలా కలవు. Engineers, Doctors, Govt., Pvt., 2nd Marriage. 0891-2739003, 9849072372., www.sweethomemarrage.com.

AJV_383135

SC మాల క్రిష్టియన్

వయస్సు 30 సం॥, ఎత్తు 5'5' ఆంధ్రాబ్యాంక్ మేనేజర్, వధువుకి వరుడు గవర్నమెంట్ ఎంప్లాయి కావలెను. Cont: 9676982230

AJD_392688



TOURS & TRAVELS


అమర్‌నాథ్ యాత్ర
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్ ద్వారా అమర్‌నాథ్ యాత్రకు వెళ్ళిన భక్తులు అందరూ సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. వారి యొక్క బంధువులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
NAD కొత్తరోడ్, విశాఖపట్నం.
కొణతాల వి.నూకేశ్వరరావు,
సెల్: 9393129281



PEST CONTROL

★ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్ మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి, సర్వీసు ఇవ్వబడు ను. ✆ 9000253382, 9010001239

AJV_394566



SEPTIC TANK

★ **పూజిత సెప్టిక్ క్లీన్** హైటెక్ మిషన్‌తో అతి తక్కువ ఖర్చుతో (ఒక్క లోడు 2000 రూ॥) ఇరుగు పొరుగు వారికి ఎటువంటి అసౌకర్యము లేకుండా క్లీన్ చేయబడును. ✆ 8978328679

AJV_394668

గ్రావెల్ అమ్మకం
పెద్దమొత్తంలో కూడా అమ్మబడును.
చినముషిడివాడలో W/F, N/F Individual, Duplex Houses అమ్మకానికి కలవు
9160767898
7901702357



REAL ESTATE

FLATS FOR SALE

★ **Hyd Banjara Hills,** Road No.10, Taj Krishna Hotel Backside, Naveen Nagar, N/F Road Side Flat for Sale. 2000 sft. 3 BHK and Big Hall, Fully Furnished, Free Hold, Lift & Open Car Parking, 25 yrs. Old (Full Condition) Flat. Rate 75 Lakhs. Cont.: 9885180930

AJV_394612

★ **2 BHK Flat** for Sale. 1305 sft. West Facing at Survana Srinivas. Gated Community. Near Tunglam, Gajuwaka. 98480 46744, 84980 60848

AJV_394664

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతిదగ్గరలో** 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర : **9949373454**

AJB_296

★ **2 & 3 BHK** All facings, under construction, Ready to Occupy flats available. Madhurawada, Kommadi, PM Palem, Sagarnagar. 80% Loan available. Cont: 9849741114, 9966584353.

AJV_394737

★ **G/F 2 BHK 1050 sft.,** 1 BHK 450 sft. E/F, Old Construction @ Rs.2,500/- with Car Parking, Prahladapuram, Near Bus Stand, VSP. Cont.: 7396928261, 8309151337

AJV_383950

PLOTS FOR SALE

★ **రూ.666/-లకే గజం,** 12.5 సెంట్లు (600 గజాలు) రూ.3,99,600/-. 10 మామిడి, కొబ్బరి మొక్కలతో చోడవరం, అర్జునగిరి, విశాఖ. సంప్రః 86393 09509

AJV_394667

★ గ్రీన్ ఫీల్డ్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు "భోగాపురం" దగ్గరలో ఉడా అప్రూవల్ ప్లాట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్‌తో అమ్మకం. చ॥గ॥ రేటు రూ.7,200/-లు. సంప్రః 9177367188.

AJV_394610

★ **NH-43 తగరపువలస-విజయనగరం** రఘు, లెండీ కాలేజి దగ్గరలో L.P.No.18/2016 ఉడా అప్రూవల్ ప్లాట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. సంప్రః 9177367188.

AJV_394610

★ **121 చ॥గ॥ స్థలం** గ॥ రూ.2,150/- చొప్పున రిజిస్ట్రేషన్ చేయించుకుని రూ.40 లక్షలు పొందండి. దేవరాపల్లి సమీపాన 100 ఎకరాలలో 100% సెక్యూరిటీతో 15 అ॥ ఎత్తు ఎదిగిన శ్రీచందనం మొక్కలతో అందిస్తుంది చందన వేలీ సంస్థ. 99513 11713

AJV_383798

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : **95057 22843** AJB_395

★ **100 Acres** Gated Community Vuda Approved Layout. 90, 167, 200, 300 sq.yds. Kothavalasa - 3,500/-, Bhogapuram - 8,000/-. Cont.: 80994 55556, 98496 26454

AJV_394661

★ **పెందుర్తి, ఆనందపురంలో** గజం రూ.6 వేలు నుండి 15 వేలు వరకు అన్ని వసతులతో గేటెడ్ కమ్యూనిటీతో 70% బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 9000462226

AJV_394557

★ **తగరపువలస, ఐనాడలో** గజం రూ.6 వేలు నుండి 15 వేలు వరకు అన్ని వసతులతో గేటెడ్ కమ్యూనిటీతో 70% బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 9000462226

AJV_394557

PLOT & SITE FOR SALE
267 చ॥గ॥ వుడా అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకానికి కలదు మరియు 23 శెంట్లు ఇండివిడ్యువల్ సైట్ అమ్మకానికి కలదు. భోగాపురం హైవే దగ్గర. డైరెక్ట్ పార్టీలు మాత్రమే.
7660923334

★ **పోలిపల్లి, దాకమర్రిలో** గజం రూ.6 వేలు నుండి 15 వేలు వరకు అన్ని వసతులతో గేటెడ్ కమ్యూనిటీతో 70% బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 9000462226

AJV_394557

★ **గండిగుండం, పెందుర్తిలో** గజం రూ.6 వేలు నుండి 15 వేలు వరకు అన్ని వసతులతో గేటెడ్ కమ్యూనిటీతో 70% బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 9000462226

AJV_394557

HOUSE FOR SALE

★ అనకాపల్లి ఆనందిని హోమ్స్ వుడా అప్రూవ్డ్ లే అవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్ 26 లక్షలు నుండి. సంప్రః 9502839924, 9848039898.

AJV_394666

★ **సింహాచలం S.R. పురం** లక్ష్మీపురం, పెందుర్తి, కొత్తవలసలో ఇల్లులు, Flats 17 లక్షలు నుండి 1.5 కోట్లు వరకు. వుడా పంచాయితీ స్థలాలు 2,500 నుండి 50 వేల వరకు (లోను). అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర. 8985896889, 9885211918

AJV_383933

★ **New Individual** 2000 sft. Duplex House in 150 sq.yds. 3 BHK Deluxe Features Nr. IT Sez, Madhurawada. Cont.: 9505926246

AJV_394739

★ **4 BHK** Independent Villa in Sheelanagar 2930 sft. in 339 sq.yds. with Furniture and 3 Car Parking. Cont.: 9505926246

AJV_394739

★ **House for Sale** in MVP Colony, Sector-6, Corner and Good Facing Bit 140 sq.yds. No Brokers. Cont.: 9505926246

AJV_394739

★ **వేపగుంటకు** 5 కి.మీ. దూరంలో పినగాడిలో 100 అడుగుల రోడ్డు ప్రక్కన 60 గజాల్లో ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు. 9951357805, 7036174435

AJV_394739

LEASE / RENT

● **Madhavadhara VUDA** Layout Nr. RTA Office 8500 Sft. Commercial space useful for Schools / Colleges / Offices / Banks. Cont.: 9133810454.

AJV_394607

FOR RENT

★ **For Rent A.C.** Mini party hall Birthday's or any small party's, Opp. Saibaba temple, Sriharipuram, Old SBI building backside, Sharna Hotel. Cont: 90005 55610.

AJV_394656

TO-LET

★ **3 BHK 2000 sft.** Independent, Residential / Offices with Car Parking & GVMC Water. Prahladapuram, Virat Nagar, Simhachalam. Ph: 9701497182

AJV_383944

★ **3BHK Flat with car parking,** for Rent at Muralinagar @ 10,000/. Contact : 9604295346. Visakhapatnam.

AJV_394614

TO-LET
3 Bed Room Flat (New)
Near Post Office,
Lawsons Bay Colony
9849259914

TO-LET
To-Let for House
3 BHK at VIP Road,
CMB Compound,
Opp. Shopper Stopper
7093921371

COMMERCIAL

★ **Anakapalle** New Building available Rent for Shops, Showrooms, Offices, Banks with Lift & Parking each floor 2800 sft. Total 4 Floors. Near Main Road Jn., Anakapalle. Cont.: 09884671909

AJV_394658

★ **1500 Sft.** Anandpuram Market Road, Ground Floor, Rent for Super Market / Banks / Offices / Showrooms. ☎ : 9866808744.

AJV_383949

FOR SALE

★ **వేపగుంట** మెయిన్‌రోడ్‌లో మంచి రన్నింగ్‌లో ఉన్న లేటెస్ట్ ఫ్యాన్సీ ఐటమ్స్, ఫర్నీచర్‌తో లేడీస్ కార్నర్ అమ్మకమునకు కలదు. సంప్రః 9393108053, 9640046988

AJV_394740

PLOT WANTED

★ **ఇంటి స్థలం కావలెను.** వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 200 నుండి 270 చ॥గ॥లు. P.M. పాలెం, మధురవాడ, సాగర్‌నగర్, ఋషికొండ నందు కావలెను. సంప్రః 8019251050.

AJV_394738

LOST OF CERTIFICATES
I, **KAKARA UDAYA RANI,** CBSE Class X, Inter, B.E.(W) and (B.Tech) Marks Memo **Bearing Number 4156169 (2006)** lost in my Journey. If anybody found my certificates kindly handover (or) inform Telephonically.
89815 84518
89851 84518

మరిన్ని క్లాసిఫైడ్స్ 7వ పేజీలో..

తానా సహకారంతో డిజిటల్ ఆంధ్రప్రదేశ్

ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం: తానా సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశా లల్లో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర మానవ వనరుల శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలం నిడిగట్టు పంచాయతీ నేరెళ్లవలస అంగన్‌వాడీ కేంద్రంలో డిజిటల్ ప్రీస్కూల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతర ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమెరికాలో స్థిరపడిన తెలుగు వారిని కలిసి జన్మభూమి రుణం తీర్చుకోవడానికి ముందుకురావాలని కోరారన్నారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) సభ్యులు సమావేశమై సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు.దీంతో, రాష్ట్రంలో ఐదువేల తరగతి గదులను డిజిటల్ క్లాస్‌రూమ్‌లుగా తీర్చిదిద్దడానికి సహకరిస్తామని, అలాగే, జిల్లాలో 33 అంగన్‌వాడీ కేంద్రాలను డిజిటల్ ప్రీస్కూల్స్‌గా మార్చడానికి కోటి రూపాయల నిధులు అందించడానికి తానా ప్రతినిధులు అంగీకరించారని తెలిపారు. విద్యాభివృద్ధికి జరగుతున్న ఈ బృహత్తర కార్యక్రమంలో తానా 30 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం నిధులు సమకూరుస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. దానలో భాగంగానే విద్య కు రూ.23,900 కోట్లు, వైద్యానికి రూ.72,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిందన్నారు. తానా రాష్ట్ర ప్రతినిధి జయరాం కోమటి మాట్లాడుతూ..దేశంలో ఒక్క ఏపీలోనే తానా రిప్రజెంటేటివ్‌ను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశార న్నారు. తొలుత, రూ.10 లక్షలతో వల్లభనేని కృష్ణప్రసాద్ ఉచితంగా అందించిన స్థలంలో నిర్మించిన అంగన్‌వాడీ ప్రీ స్కూల్ భవనాన్ని, దానిలో తానా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతిని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ, భీమిలి ఎంపీపీ యరబాల కృష్ణవేణి, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



డిజిటల్ తరగతి గదిని ప్రారంభిస్తున్న దృశ్యం



డిజిటల్ పద్ధతి వివరిస్తున్న మంత్రి గంటా

డిజిటల్ తరగతులతో మెరుగైన విద్య

పెదగంట్యాడ: డిజిటల్ శిక్షణ తరగతులతో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. 50వవార్డు కొత్తదిబ్బపాలెం ఎంపీపీ పాఠశాలలో శనివారం ఆయన డిజిటల్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. అనంతరం మంత్రి గంటా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యనందించేందుకు పూర్తిస్థాయిలో కృషిచేస్తున్నామని, కార్పొరేటర్ పాఠశాలకు దీటుగా పనిచేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, డీఈవో నాగమణి, ఎంఈవో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మ్యూజియంపై సమీక్ష



విశాఖపట్నం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్‌కే బీచ్‌లో యుద్ధ విమానం టీయూ-142 ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని ఇంటిగ్రేటెడ్ మ్యూజియంగా చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సూచనపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, వుడా వీసీ బసంత్ కుమార్ తదితరులు శనివారం సమీక్షించారు. ఈ ప్రాజెక్ట్ కోసం డిజైన్లు రూపొందించాలని ఇప్పటికే కన్సల్టెంట్లను ఆహ్వానించారు. ఏకామ్, డిజైన్ ఫ్యాక్టర్, గాడే సంస్థలు ముందుకు రాగా, వారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను శనివారం వుడా కార్యాలయంలో అధికారులు తిలకించారు. మల్టీ లెవెల్ పార్కింగ్, యాంఫీ థియేటర్, తదితరాలపై చర్చించారు. సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్టీసీలో లింక్ టికెట్ సౌకర్యం

ద్వారకాబస్‌స్టేషన్: దూరప్రాంత సర్వీసుల్లో ప్రయాణించే వారికి కొంత రాయితీ కల్పించేందుకు ఆర్టీసీ లింక్ టిక్కెట్ సౌకర్యాన్ని ఆదివారం నుంచి అమలుచేస్తోంది. విశాఖ నుంచి బెంగళూరు, చెన్నై, తిరుపతి, కడప, కర్నూలు. ప్రొద్దుటూరు, శ్రీశైలం, విజయవాడ, అమలాపురం, భీమవరం, నరసాపురం, భద్రాచలం తదితర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారికి ఈ లింక్ టికెట్ సౌకర్యం లభిస్తుంది. ఇది ఆదివారం నుంచి అమల్లోకి వస్తోందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి.సుధేశ్‌కుమార్ తెలిపారు.

లింక్ టికెట్ అంటే...

జిల్లాలోని అరకు, పాడేరు, నర్సీపట్నం, తగరపువలస, పెందుర్తి తదితర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు హైదరాబాద్, తిరుపతి ఇతర దూరప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకుంటే వారు నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్సు, ఎన్‌ఏడీ జంక్షన్‌లలో బస్సు ఎక్కుతారు. అయితే వారు తమ ప్రాంతం నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఇక్కడకు వచ్చేందుకు రూ.50కు పైగా చార్జి అవుతుంది. ఇలాంటివారికి టికెట్‌లో రాయితీ కలిస్తోంది. రూ.20కే లింక్ టికెట్ మంజూరు చేస్తోంది. ప్రయాణికులు దూర ప్రాంతాలకు తీసుకున్న టికెట్‌ను కండక్టర్‌కు చూపిస్తే రూ.20కే లింక్ టికెట్ ఇస్తారు. దూర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో వచ్చిన వారికి కూడా లింక్ టికెట్ సౌకర్యం లభిస్తుంది.

రూ.6 కోట్లతో ఈపీడీసీఎల్ ఐటీ భవనం

నేడు మంత్రి కళా చేతుల మీదుగా ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఐటీ అవసరాల కోసం రూ.6 కోట్లతో నూతన భవనం నిర్మించింది. గురుద్వారా దగ్గరున్న కార్పొరేట్ కార్యాలయంలో ఇప్పుడు ఐటీ సంబంధిత వ్యవహారాలన్నీ నిర్వహిస్తున్నారు.

అయితే వినియోగదారుల సంఖ్య లక్షల్లో వుండడం, వారి సమస్యల కోసం కాల్ సెంటర్ నిర్వహణ, దానికి అవసరమైన సాంకేతిక సిబ్బంది తదితరాలకు ప్రత్యేక భవనం అవసరమని గుర్తించడంతో ఏడాది క్రితం ఆ పక్కనే కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్థుల భవనాన్ని రూ.6 కోట్లతో నిర్మించింది. మొదటి అంతస్థులో కాల్ సెంటర్ నిర్వహిస్తారు. రెండవ అంతస్థులో లోడ్ మోనటరింగ్ సెల్, సమావేశం మందిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ భవనాన్ని ఇంధన శాఖ మంత్రి కళా వెంకటరావు ఆదివారం ఉదయం ప్రారంభించనున్నారని సీఎండీ ఎం.ఎం.నాయక్ తెలిపారు.



కొత్తగా నిర్మించిన ఐటీ భవనం

కేంద్ర పథకాలు ప్రజలకు చేరువచేయాలి: బీజేపీ నేత రవీంద్రరాజ్

ఆనందపురం: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు రవీంద్రరాజ్ పిలుపునిచ్చారు. వేములవలస బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చెందాలంటే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం జరగాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేంద్ర మాట్లాడుతూ పని చేసే వారికి పార్టీ మంచి గుర్తింపు నిస్తుందన్నారు.

రానున్న రోజుల్లో బీజేపీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కోరాడ శంకరరావు, నగర ప్రధాన కార్యదర్శి మేడపాటి రవీంద్రరెడ్డి, నగర ఉపాధ్యక్షుడు కేశవకాంత్, నగర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కె.సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

మరో 17 మందికి సిట్ షోకాజ్ నోటీసులు!

విశాఖపట్నం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ భూ కుంభకోణంపై విచారణ జరుపుతున్న సిట్ మరో 17 మంది రెవెన్యూ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీచేసేందుకు సిద్ధమవుతోంది. మాజీ సైనికుల పేరుతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నట్టు నిర్ధారణకు వచ్చిన సిట్ అధికారులు ఇప్పటికే 13 మంది తహసీల్దార్లకు నోటీసులు జారీచేసి వివరణ అడగాలని కలెక్టర్‌ను కోరిన సంగతి తెలిసిందే. ఎన్‌వోసీల జారీతో సంబంధమున్న ఐఏఎస్ అధికారుల నుంచి వివరణ కోరిన సిట్ ఆ సమయంలో తహసీల్దార్లుగా, డిప్యూటీ తహసీల్దార్లుగా పనిచేసిన 17 మందికి కూడా షోకాజ్ నోటీసులు జారీచేయాలని కలెక్టర్‌ను కోరినట్టు తెలిసింది. ఈ మేరకు ఆయా ఉద్యోగులకు ఒకటి, రెండు రోజుల్లో షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు.

వంద ఎకరాల భూమికి స్కెచ్‌పై ఆరా

విశాఖ గ్రామీణ మండల తహసీల్దారు కార్యాలయం పరిధిలోని చినగదిలి సర్వే నంబర్ 1లో వంద ఎకరాల అటవీ భూమిని కొందరు సొంతం చేసుకొనేందుకు చేసిన ప్రయత్నాలపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై వంద ఎకరాల అటవీ భూమికి స్కెచ్ శీర్షికతో ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై స్పందించిన కలెక్టర్ దీనిపై విచారణకు సిట్‌కు బదలాయించారు. ఈ మేరకు సిట్ అధికారులు శనివారం చినగదిలిలో ప్రభుత్వ భూమిని పరిశీలించి, కొందరిని విచారించినట్టు తెలిసింది.

ఎండోకాన్-2017 ప్రారంభం



సదస్సులో ప్రసంగిస్తున్న గీతం చాన్సలర్ రామకృష్ణారావు

సాగర్‌నగర్: గీతం దంత వైద్యకళాశాల ఆస్పత్రి ఎండోడాంటిక్స్, కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఎండోకాన్-2017 దంత వైద్యుల సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దంత వైద్య నిపుణులు హాజరైన ఈసమావేశాలను గీతం విశ్వవిద్యాలయం చాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. వైద్యులు విలువలకు ప్రాధాన్యమిస్తూ, ప్రజలకు భారం కాని విధంగా మానవతా దృక్పథంతో సేవలు అందించాలని సూచించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలలో ఎండోడాంటిక్స్‌లో వస్తున్న సరికొత్త విధానాలపై పంజాబ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడాంటిక్స్ అధ్యక్షుడు డాక్టర్ విమల్‌కెసిక్రి, అమెరికన్ అకాడమీ ఆఫ్ కాస్మొటిక్ డెంటిస్ట్రీ కార్యదర్శి డాక్టర్ మోహన్ భువనేశ్వరన్, ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ యూనివర్శిటీ వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి.గోపీకృష్ణ, ఆర్మీ కాలేజీ ఆఫ్ డెంటల్ సైన్సెస్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ మమతా కౌశిక్ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.గంగాధరరావు, నిర్వాహక కమిటీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఎం.జ్యోతి, కార్యదర్శి ప్రొఫెసర్ కె.శిరీష, సంయుక్త కార్యదర్శి ప్రొఫెసర్ సీహెచ్ ఉమ తదితరులు హాజరయ్యారు.

ఇచ్చింది మరచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకం ఉంచుకోవడమే నిజమైన స్నేహం ...గాంధీజీ

జీవన క్రమంలో కొత్త స్నేహాలు చేయని మనిషి కొంత కాలానికి ఒంటరి వాడవుతాడు ..శామ్యూల్ జాన్సన్



నా స్నేహితుడి దగ్గర నేను నిజాయితీగా ఉంటాను. లోతుగా ఆలోచిస్తాను ...ఎమర్సన్

కల్పాంతాలు కాలగతి చెందినా కోట్ల సంవత్సరాల ప్రస్థానంలో చెదిరిపోని బంధం స్నేహం ...గుంటూరు శేషేంద్రశర్మ

Happy Friendship Day

స్నేహం కోసం...



షేక్ ముక్తర్ బాషా



బాషా ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు

- సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ఆదర్శం
- సామాజిక కార్యకర్త బాషా స్నేహితుల ఘనత ఇది

అనకాపల్లి : షేక్‌ముక్తర్ బాషా...27 ఏళ్ల ఈ యువకుడు సామాజిక ఉద్యమ కార్యకర్త. 'సమాలోచన' సంస్థలో పనిచేస్తూ పేదలకు అండగా నిలిచే వాడు. పర్యావరణం, సామాజిక న్యాయం కోసం ఉత్తరాంధ్ర జిల్లాల్లో జరిగే ప్రజాఉద్యమాల్లో చురుకుగా పాల్గొనేవాడు. మిత్రులు అభివృద్ధి పేరుతో చేస్తున్న పర్యావరణ విధ్వంసంతో కలత చెందేవాడు. పేదలకు రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇప్పించడంలో సహాయపడేవాడు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా ముందుండి నడిచేవాడు. బాషా స్నేహితులు నరేష్, కిశోర్, సుందర్‌గణేష్, సురేష్, గణేష్, భాను, చిరంజీవి. సామాజిక కార్యకర్తగా తమ స్నేహితుడి సేవా గుణాన్ని చూసి మురిసిపోయేవారు. బాషా తమ స్నేహితుడని గర్వంగా చెప్పుకునేవారు. అటువంటి స్నేహితుడు బాషా 2012లో వడదెబ్బ తగిలి హఠాన్మరణం చెందాడు. దీంతో స్నేహితులంతా కలత చెందారు. బాషా ఆశయాన్ని బతికించాలని తలపోశారు. ఇందుకోసం బాషా చారిటబుల్ ట్రస్టు ప్రారంభించారు. సమాలోచన, బాషా చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. స్నేహితుడి ఆశయాన్ని కాపాడడం తోపాటు సమాజంలో అతన్ని చిరంజీవిని చేస్తున్నారు. హుద్‌హుద్ తుపాన్ సమయంలో నిలువనీడ కోల్పోయిన వారికి అండగా నిలిచారు. జి.మాడుగుల, చింతపల్లి మండలాల్లో విద్యుత్ సౌకర్యంలేని గ్రామాల్లో సోలార్ లైట్లు వెలిగేలా చేశారు. రెండు రాష్ట్రాల్లో ఉత్తమ సేవలందిస్తున్న కార్యకర్తలను ఎంపికచేసి బాషా జ్ఞాపకార్థం మెమెంటో, నగదు బహుమతి అందజేసి సత్కరిస్తున్నారు. ఈ ఏడాది వృద్ధులు, పిల్లలను కాలుష్యం నుంచి కాపాడేందుకు విశ్వమానవ వేదిక ద్వారా పనిచేస్తున్న ఎం.సురేష్‌ను కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్, రిటైర్డు ఐఏఎస్ అధికారి ఈ.ఎ.ఎస్.శర్మ, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు చేతుల మీదుగా సత్కరించి 25 వేల నగదు, మెమెంటో అందించారు.



సేవా కార్యక్రమాల్లో సభ్యులు

మారిన అర్థం

స్నేహమనే పదానికి ఇప్పుడు అర్థం మారింది. గతంలో క్లాస్‌మేట్, ఊరివాడు స్నేహితుడు. సోషల్ మీడియా పుణ్యమా అని ఇప్పుడు ముక్కుమొహం తెలియని వాడు స్నేహితుడు. ఈ స్నేహాల్లో చాలావరకు అవసరాలు, అవకాశాలే తప్ప నిజాయితీ ఉండడం లేదు. స్నేహం ఏర్పర్చుకునే ముందు కొన్ని అంశాలు ముఖ్యం.

- వ్యక్తిగత పరిచయం లేకుండా స్నేహం చేయడం మంచిది కాదు. మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ స్నేహానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వకూడదు.
- తెలియని వారు మెసేజ్‌లు పంపినా సమాధానం ఇవ్వకపోవడమే మంచిది.
- స్నేహం కోరే వ్యక్తి అంతరంగాన్ని గ్రహించాలి. అతని/ఆమె స్నేహ హస్తంలోని నిజాయితీని గుర్తించాలి. లేదంటే మహిళలను ఆర్థికంగా, శారీరకంగా వినియోగించుకునే వారు ఉంటారు.
- ఎవరితోనైనా నిజంగా స్నేహం చేయాలనిపిస్తే తల్లిదండ్రులు, తోటి స్నేహితులకు తెలిసేలా చేయడం అన్నివేళలా శ్రేయస్కరం.

స్నేహితుడు ఎలా ఉండాలి?

నిజమైన స్నేహితుడు ఎలా ఉండాలి? అన్న ప్రశ్నకు పలురకాల సమాధానాలు కనిపించినా వాటి సారాంశం మాత్రం ఒక్కటే. నిజమైన స్నేహానికి కొన్ని గురుతులు ఏమిటంటే...

- స్నేహితుడిలోని తప్పొప్పులను నిర్మొహమాటంగా చెప్పగలగాలి. స్నేహితుడు ఏమనుకుంటాడో అని నిజాలు ఎప్పటికీ చెప్పలేని వాడు స్నేహితుడు కాలేడు.
- స్నేహితుడికి కష్టం, నష్టం కలిగే వస్తంలో దాన్ని తెలియజేసేందుకు అవసరమైతే తన స్వప్రాణాన్ని త్యజించిన వాడై ఉండాలి.
- స్నేహితుని సంతోషాన్ని ఎల్లప్పుడూ కోరుకునేవాడై ఉండాలి. పరస్పర గౌరవం నిజమైన స్నేహంలో ఉంటాయి. అటువంటి స్నేహమే చిరకాలం నిలుస్తుంది.
- కష్టాల్లో భరోసా కల్పించే వాడై ఉండాలి. స్నేహితుడి విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోనివాడు, ఒకటికి రెండు ఆలోచించే వాడై ఉండాలి.
- నిజమైన స్నేహంలో సహానుభూతి ఉంటుంది. స్నేహితుడి కీర్తిప్రతిష్ఠలు పెంచడానికే ప్రయత్నిస్తుంటారు.



ఇవి స్నేహితుడి లక్షణాలు కావు

కొన్ని రకాల లక్షణలను బట్టి వారిది నిజమైన స్నేహమా? కాదా? అన్నది చెప్పేయవచ్చు. కొంతమంది వ్యక్తిగత స్వలాభం కోసం స్నేహం చేస్తుంటారు. తన అవసరం కొంతమంది స్నేహం అనే ముసుగు ధరిస్తారు. డబ్బు, హోదా, అవసరం, ఆనందం, కోరికలు వంటి వాటి కోసం చాలామంది స్నేహమనే ముసుగు వేసుకుని చేతులు కలుపుతారు. అటువంటి వారితో సదా అప్రమత్తంగా ఉండాలి.

- కష్టసుఖాల్లో వెన్నంటి నడిచే శ్రేయోభిలాషి

తోడూ...నీడ స్నేహితుడు

- మనసులు వేరైనా ఒకే మనసుగా ఆలోచించేవారు స్నేహితులు
- ఆలోచనల సంగమమే స్నేహానికి ప్రాతిపదిక
- నిజమైన స్నేహానికి నమ్మకమే పునాది




- స్వార్థం, అవసరం, అవకాశవాదం అనే పదాలకు చోటులేనిది స్నేహం
- కాలంతోపాటు మారిన అర్థం
- అవసరాల ప్రాతిపదికగా మారిన తత్వం

విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి

స్నేహమే నా జీవితం... స్నేహమేరా శాశ్వతం, స్నేహమే నాకున్నది స్నేహమే నా 'పెన్నిధి' అన్నాడో సినీకవి. 'నిప్పులాంటి మనిషి' చిత్రంలోని ఈ పాట స్నేహం అంతరార్థాన్ని తెలియజెప్పే జీవిత సత్యం. స్నేహం 'నిప్పు'లాంటిది. స్నేహితుడు 'నిప్పు'లాంటి నిజాయితీపరుడైతే ఆ స్నేహం జీవితాంతం వర్ధిల్లుతుంది. జీవన గమనంలో తోడూ, నీడగా కలిసి సాగుతుంది. పొరపాటు జరిగితే జీవితం కలగా కరిగి పోతుంది. కల్లోలమవుతుంది. స్నేహానికి 'నమ్మకం' పునాది. పరస్పర విశ్వాసం ప్రాతిపది. మనసులు కలవాలి... ఒకరినొకరు తెలుసుకోవాలి...స్నేహంలో గెలవాలి...వారే నిజమైన స్నేహితులు. కష్టాల్లో ఉన్నప్పుడు మన తోడూ నీడగా మెలిగిన వాడే నిజమైన స్నేహితుడు. కాలంతోపాటు స్నేహం అర్థం మారిపోయింది. మంచి స్నేహితుడి కోసం కాగడా పెట్టి వెతకాల్సిన రోజులు. స్నేహం అంటే అవసరం, అవకాశం, ఉపయోగం, డబ్బు, హోదా...ఇలా పలు పర్యాయ పదాలుగా మారిపోయింది. అంతరాలకు విలువలేదు. ఆలోచనలు కలిసే అవకాశం లేదు. మనసులు గెలిచే వారు కాదు. 'పువ్వులో పుట్టి మసిలో మాడిపోయినట్టు' ఇలా పుట్టి అలా ముగిసిపోతున్న స్నేహాలే ఎక్కువ. ఇందుకు కాలంతోపాటు మనుషుల మనస్తత్వాల్లో వచ్చిన మార్పే కారణం. నేడు స్నేహితుల దినోత్సవం (ఫ్రెండ్‌షిప్ డే) సందర్భంగా నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

అంతరాలకు దూరం

కష్టసుఖాల్లో, లాభనష్టాల్లో ఎల్లప్పుడూ అండగా ఉండేవాడు నిజమైన స్నేహితుడు. నిజమైన స్నేహానికి పేద, ధనిక, వయసు తారతమ్యాలు ఉండవు. ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకం, విశ్వసనీయతే వారి స్నేహానికి బాట. ముఖ్యంగా కష్ట సమయంలో వెన్నుతట్టి ప్రోత్సహించే వాడే అసలు సిసలైన స్నేహానికి నిదర్శనంగా భావించవచ్చు. నిజమైన స్నేహంలో ఒకరిపై ఒకరికి పూర్తి విశ్వాసం ఉండాలి. అప్పుడే స్నేహం చిరకాలం ఉంటుంది. ఒకరి తోడును మరొకరు ఎంజాయ్ చేయాలి. నమ్మకం ఏర్పర్చుకోవాలి. విలువలు, విశ్వసనీయత చెదిరిపోకుండా చూసుకోవాలి. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి చాలావరకు కనిపించడం లేదు. సుఖాల్లో అన్నింటా అండగా ఉన్నట్లు కనిపించే వారు స్నేహితుడు కష్టాల్లో ఉన్నాడనే సరికి ముఖం చాటేస్తున్నారు. ఎదుటి వ్యక్తి స్థాయి, స్థోమతను అనుసరించి స్నేహం చేస్తున్నారు తప్ప నిజాయితీ కనిపించడం లేదు.



స్నేహానికి పరిధులు ఉంటాయి

ఎంతటి స్నేహానికైనా కొన్ని పరిధిలు ఉంటాయి. వాటిని తెలుసుకుని తదనుగుణంగా మసలుకుంటే వారి స్నేహంలో ఎటువంటి పొరపొచ్చాలు వచ్చేందుకు అవకాశమే లేదని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా కొన్ని విషయాల్లో జాగ్రత్త వహిస్తే వారి స్నేహం ఎల్లకాలం పదిలంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

- స్నేహానికి భంగం కలిగించేలా ప్రవర్తన ఉంటే గమనించి మార్చుకోవాలి.
- చిన్న విషయాలను పట్టించుకోకూడదు. చిన్నవిషయాన్ని భూతద్దంలో చూసుకుని సెల్ఫిష్‌గా ఆలోచించకూడదు.
- ఎదుటివాడు మనతో ఎలా ఉండాలని కోరుకుంటామో మనం కూడా ఎదుటివాడితో అలాగే ఉండాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.
- స్నేహంలో లాభ, నష్టాల బేరీజు అసలు ఉండకూడదు. ఈ బేరీజులు ప్రవేశిస్తే మనస్పర్థలు వచ్చే అవకాశం ఉంటుంది.

కొన్నింటికి దూరంగా ఉండాలి

నిజమైన స్నేహితుడు కొన్ని పనులకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. సద్విమర్శ మంచిదేగాని అదే పనిగా విమర్శిస్తూ ఉండడం వల్ల దురభిప్రాయం కలిగించే అవకాశం ఉంది. దీనివల్ల ఇద్దరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తే అవకాశం ఉంది. విమర్శ ముల్లులా గుచ్చుకోకుండా సున్నితంగా ఉండేలా చూసుకోవాలి. దానివల్ల ఇద్దరి మధ్య మంచి భావన ఉండేందుకు అవకాశం ఉంది. అదే సమయంలో అతిగా పొగడ్తలు కూడా మంచిది కాదు. నిరంతరం పొగడ్తల్లో ముంచెత్తేవాడు కూడా నిజమైన స్నేహితుడు కాడు. స్నేహితుని మాటల్లో, ప్రవర్తనలో నిగూఢ అర్థాలున్నాయేమోననే అనుమానాన్ని దరిచేయనీయకూడదు. స్నేహంలో నిజాయితీ, పారదర్శకత ముఖ్యమైన విషయాలని గుర్తుంచుకోవాలి.

ఆలోచనలు కలవాలి

బాల్యం నుంచి జీవితంలో ఎంతోమంది తారసపడుతుంటారు. ఎంతోమందితో సన్నిహితంగా మెలుగుతుంటాం. వీరందరూ స్నేహితులు కాలేరు. మనకంటూ ప్రాణమిత్రులు, మనమంటే ప్రాణమిచ్చే మిత్రులు కొందరే మిగులుతారు. వీరంతా చిన్ననాటి నుంచి పరిచయస్థులు కావచ్చు. ఉద్యోగ జీవితంలో కలిసిన వారు కావచ్చు. నిజమైన స్నేహితుల బంధంలో గాఢత ఉంటుంది. ఇందుకు కారణం ఇద్దరి ఆలోచనలూ ఒకేలా ఉండడమే. ఇద్దరి మనస్థత్వాలు ఒకరికొకరు ప్రతిబింబంలా ఉంటాయి. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకునే



సంప్రదాయం ఉంటుంది. ఒకరి తప్పులను మరొకరు ఎత్తిచూపుకునే చొరవ కనిపిస్తుంది. తప్పుడు మార్గాలవైపు వెళితే హెచ్చరించే అన్యోన్యత కనిపిస్తుంది. నిజమైన స్నేహంలో ప్రేమ, ఆప్యాయత, కరుణ, జాలి, భయం, ఆందోళన, హెచ్చరించే స్వరం వంటివన్నీ ఉంటాయి. నిజమైన స్నేహితుడి సంరక్షణకు వీటిని ఉపయోగించేందుకు ఎప్పుడూ వెనుకడుగు వేయని వాడే స్నేహితుడు. కఠినంగా వ్యవహరించడం వల్ల స్నేహం దెబ్బతింటుందని తెలిసినా స్నేహితుడి భవిష్యత్తు కోసం అలా వ్యవహరించే వాడే నిజమైన స్నేహితుడు. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి లేదు. తప్పుచేసినా శెభాష్ అంటూ భుజం తట్టడం, తప్పుడు మార్గాలవైపు నడుస్తున్నా చూసీ చూడనట్లు వ్యవహరించడం, తప్పుడు మార్గాలను ప్రోత్సహించడం కనిపిస్తోంది. ప్రస్తుత స్నేహాలన్నీ పైపై మెరుగుల్లాగా భ్రమపడేవే అంటే అతిశయోక్తి కాదు.

స్నేహం... మూడక్షరాల మంత్రమిది. జీవితాన్ని గెలవాలన్నా, జీవితంలో నిలవాలన్నా మంచి స్నేహితుని ఆసరా అవసరం. మంచి స్నేహానికి అంతరాల్లేవు...స్థాయీ భేదాలు ఉండవు. కష్టసుఖాల్లో జీవితాంతం తోడూనీడగా కలిసి నడిచిన వాడే నిజమైన స్నేహితుడు. జీవితంలో ఎందరితోనో స్నేహం కుదరొచ్చు...కానీ జీవితాంతం దాన్ని కొనసాగించేవాడే అసలైన స్నేహితుడు. 'ఏ ఫ్రెండ్ ఇన్ నీడ్ ఈజ్ ఎ ఫ్రెండ్ ఇన్‌డీడ్'...అన్నది ఇంగ్లీష్ సామెత. కష్టాల్లో కలిసి సాగేందుకు ఇష్టంగా వెంట నడిచేవాడు మిత్రుడు. మనిషి సంఘజీవి. ఒంటరిగా జీవించలేడు. మన అవసరాల్లో అన్ని వేళలో నేనున్నానని ముందుకు వచ్చేవాడే స్నేహితుడు. స్వార్థం, స్థాయి, హోదా, కులం, మతం ఇవన్నీ స్నేహానికి వ్యతిరేక పదాలు. పరస్పర నమ్మకమే స్నేహానికి పునాది. ఆలోచనల సంగమం స్నేహం. తనువులు వేరైనా ఆలోచనల్లో ఒక్కటిగా సాగిపోయే వారే ఆప్తమిత్రులు.

కష్టమైనా భరించేవాడు

కొన్ని సందర్భాల్లో స్నేహితుడి ప్రవర్తన వింతగా, ఇబ్బందికరంగా, కష్టంగా అనిపించినా తట్టుకునేవాడే నిజమైన స్నేహితుడు. స్నేహితుడిలో లోపాలున్నా వాటిని పట్టించుకోకుండా ఉండేవాడే ఆప్తమిత్రుడు. అయితే దీనికి కొన్ని పరిమితులు ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మన స్నేహంలో నిజం ఉన్నప్పటికీ ఎదుటివారి స్నేహంలో అది లోపించినప్పుడు అటువంటి వారికి దూరంగా ఉండడమే మంచిది. అదే సమయంలో చెడు అలవాట్లకు, తిరుగుళ్లకు అలవాటుపడిన వారిని వీలైనంత వరకు మంచి మార్గంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలని, మనమే మారుతున్నట్లు అనిపిస్తే వారికి దూరంగా వచ్చేయడమే మేలని నిపుణులు చెబుతున్నారు. మహాభారతంలో దుర్యోధనుడు, కర్ణుడు ప్రాణస్నేహితులు. కర్ణుడు గొప్ప పరాక్రమవంతుడు, ధీరుడు, నీతిమంతుడు. అయినప్పటికీ ప్రాణస్నేహితుడు దుర్యోధనుడు తప్పుచేస్తున్నా వారించకుండా అతని మార్గంలోనే ప్రయాణించి యుద్ధం కోరితెచ్చుకుని ప్రాణాలు పోగొట్టుకున్నాడు. స్నేహితుడిలోని తప్పొప్పులను ఎత్తిచూపిన వాడే మన మేలు కోరేవారు. స్నేహితుడు తప్పుచేస్తే దాన్ని బలంగా చెప్పాలి. మార్చేందుకు ప్రయత్నించాలి.






- గిఫ్ట్ ఆర్టికల్స్‌కు విపరీతమైన డిమాండ్
- కిటకిటలాడిన మార్కెట్లు

స్నేహ సందడి

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం


కానుక మదిలోని భావాన్ని వ్యక్తపరిచే అందమైన సాధనం. అనురాగంలోని గాఢతను తెలియజేసే అపురూప మాధ్యమం. మనం నోటితో చెప్పలేని అనేక విషయాలు మనం ఇచ్చే కానుక ద్వారా చెప్పొచ్చు. స్నేహితుల దినోత్సవం రోజున అందించే 'కానుక'కు అందుకే అంతటి ప్రాధాన్యం. మనసెరిగిన స్నేహితుడిని మంచి గిఫ్ట్‌తో మురిపించాలి...స్నేహశీలి అయిన సహచరికి విశేష బహుమతి అందించాలి...సర్‌ప్రైజ్ చేయాలి, ప్రత్యేకత చాటుకోవాలి...ఇలా పలు ఆలోచనలతో మార్కెట్‌కు తరలివచ్చిన స్నేహితులతో శనివారం సందడి నెలకొంది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రాణ స్నేహితులకు గిఫ్టులు, హ్యాండ్ బ్యాండ్స్ వంటివి ఇచ్చేందుకు యువతలో ఆసక్తి కనిపించింది. వ్యాపారులు కూడా అమ్మకాలు పెంచుకునేందుకు స్నేహితుల మనసెరిగి ప్రత్యేకమైన వస్తువులతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. నగరంలోని డాబాగార్డెన్స్, ద్వారకానగర్, మద్దిలపాలెం, సిరిపురం జంక్షన్, అక్కయ్యపాలెం తదితర ప్రాంతాల్లోని షాపుల్లోనూ, షాపింగ్‌మాల్స్‌లోనూ ప్రత్యేక కౌంటర్‌లు పెట్టి మరీ ఫ్రెండ్‌షిప్ డే వస్తువులు విక్రయిస్తున్నారు.











డిమాండ్ భారీగానే...

నగరంలోని పలు గిఫ్ట్ ఆర్టికల్స్ షాపులకు, బేకరీ షాపులకు, స్వీట్స్ దుకాణాలకు స్నేహితుల దినోత్సవ సందడి భారీగానే తాకింది. ఉదయం నుంచే షాపులన్నీ స్నేహితులతో సందడిగా మారాయి. తమకు ఇష్టమైన వారికి అందించేందుకు స్పెషల్ ఫ్రెండిషిప్ మగ్స్, డిఫరెంట్ కొటేషన్స్‌తో ఉన్న ఫ్రెండిషిప్ బాండ్స్, బ్రేస్‌లెట్స్, డిజైన్డ్ కీ చైన్స్, లైటింగ్ విత్ కలర్ ల్యాంప్, చైన్స్, ఫ్రెండిషిప్ కొటేషన్స్‌తో కూడిన బుక్స్, క్యాలండర్స్, స్క్రోల్ బుక్స్, ఫొటో ఫ్రేమ్స్, పిల్లోస్, వుడెన్ ఫ్రేమ్స్, టాయ్స్, ఫ్రెండిషిప్ కొటేషన్స్‌తో కూడిన గ్రీటింగ్ కార్డ్స్, ఫోల్డింగ్స్, మ్యూజికల్ ఫొటో కార్డ్స్, డిఫరెంట్ డిజైన్స్‌తో కూడిన చాక్లెట్లు వంటివి మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఇవన్నీ రూ.10 నుంచి రూ.10 వేల ధరల్లో మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఇవికాకుండా స్వీట్స్, బేకరీ షాపుల్లో కూడా ఫ్రెండిషిప్ డే సందడి కనిపిస్తోంది.

విలువ కట్టలేనిది

స్నేహితుడు ఇచ్చిన కానుక ఎంతటి విలువైనదనే కంటే ఎంత ఆప్యాయతతో ఇచ్చాడన్నదే ముఖ్యం. పిడికెడు అటుకులు ఇవ్వగానే కుచేలుడి స్నేహమాధుర్యానికి పొంగిపోయాడు శ్రీకృష్ణుడు. ఇప్పటి స్నేహంలో కొంత స్వార్థం, సంకుచిత భావాలున్నా ఇప్పటికీ గొప్ప స్నేహి తులు ఉన్నారు. అటువంటి వారంతా తమ స్నేహితులకు అపురూప కానుకలు ఇస్తుంటారు.



ఫ్రెండ్‌షిప్ డే ఎందుకు?

అమెరికా ప్రభుత్వం 1935 ఆగస్టు మొదటి శనివారం ఓ వ్యక్తిని హత్యచేసింది. అతని మరణవార్త విని మరునాడు అతని స్నేహితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై స్పందించిన అమెరికా ప్రభుత్వం వీరి స్నేహానికి గుర్తుగా అప్పటి నుంచి ఏటా ఆగస్టు మొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవంగా ప్రకటించినట్టు చరిత్ర చెబుతోంది.

సినిమా గైడ్



- **నక్షత్రం :** శ్రీ వెంకటేశ్వర, విమ్యాక్స్-1, సంగం, శ్రీరామా, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం)
- **దర్శకుడు :** శ్రీకన్య, విమ్యాక్స్-2, కామేశ్వరి, సత్యం (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** మెలోడి, శరత్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నిన్ను కోరి :** శ్రీ లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం)
- **వాసుకి :** పరమేశ్వరి (కంచరపాలెం),
- **గ్రీన్‌కార్డ్ :** గోకుల్ (మ్యాట్నీ, సెకెండ్‌షో)
- **వశం :** గోకుల్, మౌర్య (గోపాలపట్నం)

రైతు బజార్‌లో ధరలు

ధరలు (కిలో/ రూ.ల్లో)

అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	22
ఆగాకర	120	చేమదుంపలు	30
ఆగాకర(హైబ్రీడ్)	42	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	34
ఆనప	14	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	22	ఉల్లిపాయలు	20
బరబాటి	24	ఉల్లిపాయలు (దేశీవాళి)	26
బీన్స్	42	టమాటా	44
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	46
బీట్‌రూట్	22	మునగకాయలు (కిలో)	42
వంకాయలు (తెలుపు)	28	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	28	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	18	దేవుడు చిక్కుడు	72
క్యాబేజీ	13	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	14	వెల్లుల్లి	55
కాప్సికమ్	46	కాలీఫ్లవర్	32
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	42
దోసకాయలు	20	మిర్చి (తెలుపు)	40
కీరదోస	22	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	20

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	82.00	80.00
విత్ స్కిన్	115.00	130.00
స్కిన్ లెస్	135.00	140.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	323
విజయనగరం	327
శ్రీకాకుళం	327

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం...	139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు	182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్...	0891-2746211

అణచివేత నుంచి ఉద్భవించినవి మానవ హక్కులు

- ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాదరావు

విశాఖపట్నం - లీగల్ : ప్రజలను పాలకులు అణచివేతకు గురి చేస్తుండడంతో ప్రజాహక్కులు ఉద్భవించాయని, అనేక పోరాటాల ద్వారా అవి సంక్రమించాయని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి యు.దుర్గాప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని లయన్స్ క్లబ్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జస్టిస్ సి.పద్మనాభరెడ్డి స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ 'మానవ విజ్ఞానం - న్యాయస్థానాల తీర్పులు, మానవ హక్కులను పరిరక్షణలో న్యాయస్థానాలు' అంశంపై ప్రసంగించారు. నిరాడంబరత, నిష్పక్షపాతం, మానవతా విలువలు కలిగిన మహోన్నత వ్యక్తి పద్మనాభరెడ్డి అని కొనియాడారు. న్యాయస్థానాలకు



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ దుర్గాప్రసాదరావు, విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీ జ్యోతిర్మయి

న్యాయ సలహాదారుగా, పేదల పెన్నిధిగా ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. మానవ హక్కుల ఉద్భవ పరిణామాన్ని, వాటిని మానవుడు సాధించిన తీరును దుర్గాప్రసాదరావు వివరించారు. మానవ హక్కుల పరిరక్షణలో న్యాయస్థానాల కృషిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీ జ్యోతిర్మయి వివరించారు. న్యాయస్థానాలు ఇచ్చిన అనేక తీర్పులను ఉటంకించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ సురేష్, ప్రధాన కార్యదర్శి జహారా, ప్రతినిధులు ఏవీ లెనిన్, పి.వెంకటేశ్వరావు, కాండ్రేగుల జగదీశ్వరరావు, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మధురానగర్ హైస్కూల్‌లో ఇద్దరు విద్యార్థుల ఘర్షణ

- అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్న ఓ విద్యార్థి
- పరిస్థితి విషమం

సీతంపేట : మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన వివాదం ఘర్షణకు దారి తీయగా ఓ విద్యార్థికి తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితికి చేరాడు. బాధిత విద్యార్థితో వివాదానికి దిగిన విద్యార్థి మరో ఇద్దరి సహాయంతో ఈ దాడికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

మధురానగర్ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న ఎస్.చిన్నాకు అదే స్కూలులో ఎనిమిదో తరగతి విద్యార్థికి మధ్య పది రోజుల కిందట తరగతి గదిలో గొడవ జరిగింది. ఈ విషయం తెలిసిన ఉపాధ్యాయులు ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులను పిలిచి వేర్వేరుగా కౌన్సెలింగ్ నిర్వహించారు. అయితే ఆ రోజు జరిగిన గొడవతో కక్ష పెట్టుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థి, ఇంటర్ చదువుతున్న తన సోదరుడు, మరో స్నేహితుడిని శనివారం మధ్యాహ్నం పాఠశాలకు తీసుకొచ్చాడు. ఈ ముగ్గురు కలిసి శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పాఠశాల బయట రోడ్డుపై చిన్నాతో ఘర్షణకు దిగి కొట్టారు. దీంతో చిన్నాకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరాడు. దీన్ని గమనించిన ఆ ముగ్గురు చిన్నాను వెంటనే ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు.

ప్రస్తుతం చిన్నా పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. దీనిపై చిన్నా తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ద్వారాక పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ మధుసూదనరావు పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. సీఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పన్నుల శాఖ పంట పండింది

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి నుంచి జీఎస్టీ అమలులోకి వచ్చింది. అయితే అంతకు ముందు మూడు నెలల కాలంలో పన్నులు వసూలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో వాణిజ్య పన్నుల శాఖదే. కొత్త రాష్ట్రంలో ఆయిల్ కంపెనీలన్నీ విశాఖ డివిజన్ పరిధిలో రిజిస్టర్ కావడంతో ఆయా సంస్థలు పన్నులు ఇక్కడే చెల్లిస్తున్నాయి. తొలి మూడు నెలల కాలానికి ఆయిల్ కంపెనీల నుంచి రూ.3,300 కోట్లు ఆదాయం వచ్చింది. ఇతరత్రా రంగాల నుంచి మరో రూ.700 కోట్లు సమకూరింది. ఉక్కు కర్మాగారం, వరుణ్ మోటార్స్, ఇతర వాహన వ్యాపారులు, ఇతరత్రా రంగాల్లో అమ్మకాలు పుంజుకోవడంతో వాణిజ్య పన్నుల శాఖకు ఆదాయం ఎక్కువగానే వచ్చింది. రాష్ట్రంలో పన్ను వసూళ్లలో వృద్ధి తొలి మూడు నెలల కాలంలో 21 శాతం వుండగా విశాఖ డివిజన్ 32 శాతం సాధించి ముందంజలో వుంది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో విశాఖ డివిజన్ రూ.3200 కోట్లు ఆదాయం వసూలు చేసింది. గత ఏడాదితో పోల్చితే మూడు నెలల కాలంలో ఏకంగా రూ.800 కోట్లు అదనంగా వచ్చింది. చమురు ధరలు స్వల్పంగా పెరగడం, ఇతరత్రా రంగాల్లో అమ్మకాలు పుంజుకోవడంతో పన్నుల వసూళ్లలో వృద్ధి నమోదైంది. కాగా జూలై ఒకటి నుంచి జీఎస్టీ అమలులోకి రానున్నట్టు ప్రకటించడంతో జూన్ రెండో వారం నుంచి పలు రంగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. జూన్ చివరి వారంలో ఎలక్ట్రానిక్స్, రెడీమేడ్ దుస్తులు, ఇనుము, సిమెంట్ వ్యాపారాలు పుంజుకున్నాయి. ఇంకా జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత కూడా జూలై తొలి వారం వరకు ఎక్కువ మంది వ్యాపారులు, జూన్ నెలలో అమ్మకాలు జరిపినట్టు రిటర్న్లు చూపడంతో పన్నుల వసూళ్లలో వృద్ధి కనిపించింది. జీఎస్టీకి ముందు మూడు నెలల కాలంలో పన్నుల వసూళ్లలో వృద్ధి ఆశాజనంగా వుందన్నారు. జీఎస్టీ తరువాత పన్ను మొత్తం కేంద్రంలో జీఎస్టీ ఖాతాకు జమ అవుతుందన్నారు.

వ్యాపారులు చెల్లించే పన్నుల మొత్తం తెలియాలంటే ఈనెల 20 తరువాత ఒక అంచనా దొరుకుతుందని పన్నుల విభాగం జాయింట్ కమిషనర్ కె.నాగేంద్ర తెలిపారు. విశాఖలో వ్యాపారం చేసే వర్తకుడు సరుకు కొనుగోలు చేసే చోటే పన్నులు చెల్లిస్తారని తరువాత ఇన్‌పుట్ క్రెడిట్ తీసుకుంటారన్నారు. వేరే రాష్ట్రంలో చెల్లించిన పన్నులు తరువాత కేంద్రం నుంచి రాష్ట్ర ఖాతాకు జమ అవుతాయని పేర్కొన్నారు. ఇక్కడ కేవలం అమ్మిన సరుకుపై అదనంగా వసూలు చేసిన మొత్తానికే పన్ను చెల్లిస్తారన్నారు. జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత వినియోగదారుల నుంచి వసూలు చేసే పన్నులను సీజీఎస్టీ, ఎజీఎస్టీ అంటూ వేరుగా పేర్కొంటూ బిల్లు ఆయన ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు.

ఎస్‌ఎస్‌సీ ఫలితాల్లో అనకాపల్లి విద్యార్థికి 305వ ర్యాంకు

ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌గా నియామకం

అనకాపల్లి రూరల్: స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్(ఎస్‌ఎస్‌సీ)2016-17 సంబంధించి పరీక్షా ఫలితాల్లో అనకాపల్లి గవరపాలెంకు చెందిన విద్యార్థి కర్రి రాజా త్రివిక్రమ్ పరదేశినాయుడు 305వ ర్యాంకు సాధించాడు. ఆలిండియా స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో పరదేశినాయుడు ఉత్తమ ర్యాంకు సాధించి ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌గా



కేఆర్‌టీ పరదేశినాయుడు

నియమితుల య్యాడు. ఈపరీక్షల్లో దేశం మొత్తం మీద 18 లక్షల మంది అభ్యర్థులు పాల్గొనగా వారందరిలో పరదేశినాయుడు 305 ర్యాంకు సాధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పోలీసుల అదుపులో ఇద్దరు ఆకతాయిలు

- తీరంలో యువతులను వేధిస్తూ పట్టుబడిన వైనం



పోలీసులు అదుపులోకి తీసుకున్న యువకులు

బీచ్‌రోడ్డు : సముద్ర తీరంలో యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఫొటోలు తీసేందుకు యత్నించిన ఇద్దరు యువకులను శనివారం సాయంత్రం బీచ్ బ్లూకోల్ట్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.

తీరంలోని పాండురంగ స్వామి గుడి ఎదురుగా పొట్నూరు వెంకటరావు (22), కిళ్లు జితేంద్ర (27) ఇద్దరు యువతులను అనుసరిస్తూ వారి ఫొటోలను తీసేందుకు యత్నించారు. దీంతో భయపడిన యువతులు అటుగా వెళుతున్న వారికి విషయాన్ని చెప్పారు. వారు సమాచారం అందించడంతో సమీపంలో ఉన్న బ్లూకోల్ట్స్ పోలీసులు కృష్ణారావు, విజయ్‌లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికి యువతులతో యువకులిద్దరూ గొడవ పడుతున్నారు. దీంతో ఆకతాయి యువకులిద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

యువకులిద్దరూ మద్యం తాగి ఉన్నారు. వారిని విచారించగా దివీస్ ల్యాబ్‌లో ఉద్యోగం చేస్తున్నట్టు చెప్పారు. బ్లూకోల్ట్స్ పోలీసులు నిందితులను మూడో పట్టణ పోలీసులకు అప్పగించారు.

పోలీసుల అదుపులో మత్తుమందుల విక్రేతలు?

సీతంపేట : దొండపర్తిలో ఒక మందుల దుకాణంలో మత్తు కలిగించే మందులను విక్రయిస్తున్న వ్యక్తిపై నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. అనుమతి లేకుండా ఈ దుకాణాన్ని నడుపుతుండడంతో అతడిపై శుక్రవారం కేసు నమోదైన విషయం తెలిసిందే. కాగా, అనుమతి లేకుండా నడుపుతున్న మందుల దుకాణంలో పలు మత్తు మందులు విక్రయిస్తున్నట్టు భావిస్తున్న పోలీసులు దుకాణ నిర్వాహకుడితో పాటు మరి కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే లైసెన్సు లేకుండా మత్తు కలిగించే సిరప్‌లను అమ్ముతున్న వ్యక్తిని అదుపులో తీసుకున్నారు.

ఈ బియ్యం..ఆరోగ్యకరం

ఔషధ గుణాలు అధికం ● కొన్ని షాపులలోనే లభ్యం ● ధర కూడా బహు ప్రియం



దంపుడు బియ్యం

గోపాలపట్నం, ఆగస్టు 5:
దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు ముఖ్యమైన ఆహార ధాన్యం బియ్యం. రోజూ తీసుకునే ఆహారంలో అన్నం లేకుండా దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు రోజు గడవదనడం అతిశయోక్తి కాదు. అందుకే దక్షిణాది రాష్ట్రాల్లో బియ్యం వినియోగం చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే సాంకేతిక పరిజ్ఞానం అంతగా అభివృద్ధి చెందని రోజుల్లో సంప్రదాయబద్ధంగా సేంద్రియ ఎరువులతో ఆరు నెలల పాటు పండించే ధాన్యంతో లభించే బియ్యాన్నే అందరూ వినియోగించేవారు. అప్పట్లో ఈ బియ్యానికి పాలిషింగ్ కానీ బాయిలింగ్ గాని చేయకుండా మిల్లులో ఆడించి నేరుగా వాడేవారు.

అయితే గడిచిన నాలుగు దశాబ్దాలలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో పాటు వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అందుకు అవసరమైన ఆహార ధాన్యాల కొరతను తగ్గించడానికి... ఉత్పత్తిని పెంచడానికి రసాయన ఎరువులను వినియోగించి సంకరజాతి వంగడాలతో ఉత్పత్తి పెంచే దిశగా అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో పండించిన పంటకు కూడా సరికొత్త పద్ధతులను వినియోగించి బియ్యం, పప్పులకు పాలిషింగ్ చేయడం వంటి ఎన్నో విధానాలు అందుబాటులోకి వచ్చాయి. బియ్యంలో అయితే చాలా రకాలు అందుబాటులోకి వచ్చాయి. సాధారణంగా ఇప్పుడు వినియోగంలో ఉన్న బియ్యంతో పాటు కాస్త ఎక్కువ ధర ఉండే బాస్మతి బియ్యం వంటి పలు రకాల బియ్యం మనందరికీ సుపరిచితమే. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే సుమారు పది పదిహేను రకాల బ్రాండ్ల సన్నబియ్యం గురించి అందరికీ తెలిసిందే. దీంతోపాటు బిరియానీ తయారీకి వినియోగించే బాస్మతి బియ్యంలో కూడా పలు రకాలు బ్రాండ్లు లభ్యమవుతున్నాయి. అయితే ఈ తరహా బియ్యాలను మనం తరచూ వినియోగిస్తూనే ఉంటాం. వీటితో పాటు చాలా మంది అతి తక్కువగా వినియోగించే పలు రకాల బియ్యం చాలామందికి తెలియకపోవచ్చు. ఎన్నో పోషక విలువలు కలిగి ఎంతో శక్తినిచ్చే ఈ రకాల బియ్యాలు మార్కెట్‌లోనూ చాలా తక్కువగానే లభిస్తాయి. పెరిగిన కాలుష్యంతో రోజురోజుకూ పెరుగుతున్న అనారోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రకాల బియ్యాలను చాలామంది ఔషధంగా వినియోగిస్తున్నారు. ఈ మాట వినడానికి కాస్త కొత్తగా అనిపించినా... ఇది మాత్రం నిజం. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఈ తరహా బియ్యాల ధర కూడా బహు ప్రియంగానే ఉన్నాయి. వీటి గురించి తెలుసుకుందాం..

దంపుడు బియ్యం

సాధారణంగా ధాన్యాన్ని మిల్లులకు పంపించడం ద్వారా బాయిల్డ్ రైస్, పాలిషింగ్ రైస్‌లు మనకు అందుబాటులోకి వస్తాయి. ఈ తరహా పాలిషింగ్ ప్రక్రియలో బియ్యంలో గల చాలా పోషక పదార్థాలు తొలగిపోతాయి. చూడడానికి అందంగా కనిపించే ఈ వైట్ రైస్‌తో పోలిస్తే దంపుడు బియ్యంలో చాలా పోషక విలువలున్నాయి. ధాన్యాన్ని యాంత్రికంగా కాకుండా సాధారణ పద్ధతిలో వడ్లను రోకలితో దంచడం ద్వారా లభించే బియ్యమే ఈ దంపుడు బియ్యం. దీన్నే ముడిబియ్యం లేదా బ్రౌన్ రైస్ అంటారు. పీచు (ఫైబర్), కార్బోహైడ్రేట్స్, పోషక విలువలు సమృద్ధిగా ఉండే ఈ బియ్యాన్ని అన్నంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. అలాగే మలబద్ధకం సమస్యకు చెక్ చెబుతుంది. సాధారణ పాలిష్డ్ బియ్యం తినేవారితో పోలిస్తే దంపుడు బియ్యం తినేవారికి వెంటనే ఆకలి వేయదు. దంపుడు బియ్యంతో వండే అన్నాన్ని తినడం వల్ల గుండెజబ్బులు, రొమ్ము కేన్సర్ వంటి వ్యాధుల బారినపడకుండా ఉండవచ్చు. సాధారణ రైస్ ధరకే ఈ దంపుడు బియ్యం కూడా లభిస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో దంపుడు బియ్యం రూ.50 నుంచి లభిస్తున్నాయి.



కొర్ర బియ్యం


కొర్రబియ్యం లేదా కొర్రలు

చిరుధాన్యాలుగా పిలవబడే ఈ కొర్రలు అతి ప్రాచీన కాలం నుంచి వినియోగంలో ఉన్నాయి. ప్రస్తుతం వీటి కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి తప్పా పట్టణ వాసులకు పెద్దగా తెలియదు. కానీ ప్రస్తుతం నగరంలోని చాలా దుకాణాల్లో కొర్రలను విక్రయిస్తున్నారు. వీటి నాణ్యతను బట్టి కిలో రూ.70 నుంచి రూ.120 వరకూ ధర పలుకుతుంది. ఈ కొర్రల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నందున ఇప్పుడు చాలామంది వీటిని వాడేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొర్రలను అన్నం మాదిరిగానే వండుకుని తింటారు. బియ్యాన్ని వండిన విధానంలోనే కొర్రలనూ వండుతారు. అయితే వండడానికి సుమారు రెండు గంటల ముందు వీటిని నానబెడతే సరిపోతుంది. పీచు పదార్థం కలిగివుండే కొర్రల్లో ఐరన్, కాల్షియం, మాంసకృత్తులు, థైమిన్, రిబోఫ్లావిన్ వంటి పోషక పదార్థాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఇవి డయాబెటిస్ రోగులకు మంచి ఔషధం. రక్తంలో చక్కర స్థాయిని అదుపులో ఉంచుతుంది. అజీర్తి సమస్యకు ఉపశమనం కలిగిస్తుంది. కొర్రలు వినియోగింతో జీర్ణనాళం శుభ్రం కావడంతోపాటు యూరినల్ ఇన్ఫెక్షన్ సమస్యలను దూరం చేస్తుంది... ఊబకాయాన్ని తగ్గిస్తుంది. అంతేకాక కొలస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తహీనతను కూడా తగ్గిస్తుంది. ఇన్ని రకాల ఔషధ గుణాలు కొర్రలలో ఉన్నందునే వీటి వినియోగానికి నగరవాసులు ఎక్కువ ఎక్కువ చూపుతున్నారు.



వెదురు బియ్యం

వెదురు బియ్యం అనగానే చాలామందికి తెలియకపోవచ్చు. వీటిని కేరళ రాష్ట్రంలో ఎక్కువగా పండిస్తారు. ఈ వెదురు బియ్యం ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ.300 వరకూ పలుకుతుంది. ఇంత ఎక్కువ ధర ఉండడానికి కారణం కూడా ఉంది. వెదురు తోటలు సుమారు పదేళ్లకు పైగా ఎదిగిన తరువాత వెదుర్ల నుంచి ఈ బియ్యాన్ని సేకరిస్తారు. అతి తక్కువగా ఈ బియ్యం లభించడం వల్ల వీటి ధర కూడా ఎక్కువగానే ఉంటుంది. అత్యధిక పోషక విలువలు కలిగిన ఈ వెదురు బియ్యాన్ని కేరళీయులు ఎక్కువగా వినియోగిస్తారు. దీంతో అన్నం,పాయసం వంటి పలు వంటకాలను తయారుచేస్తారు. వీటిలో కూడా ఔషధ గుణాలు ఉన్నందున ఎక్కువ మంది వాడతున్నారు. కాగా ఈ బియ్యం నగరంలోని చాలా తక్కువ దుకాణాల్లోనే లభిస్తున్నాయి.



నల్ల బియ్యం

ఈ మాట వినడానికి కాస్త కొత్తగా ఉన్నా... నల్ల బియ్యం కూడా అరుదుగా లభించేవే. ఈ బియ్యం కూడా పూర్తిగా ఔషధ గుణాలతో కూడినవి కావడంతో ధర కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. వనమూలికలు విక్రయించే కొన్ని దుకాణాల్లో మాత్రమే లభించే ఈ బియ్యం ధర కిలో రూ.900 వరకూ ఉంటుందంటే ఆశ్చర్యకరమే. అయితే కేవలం ఔషధంగా మాత్రమే ఈ బియ్యాన్ని వినియోగిస్తున్నారు.

బియ్యపు గింజపై వీణ

హస్తకళాకారుడు చిన్నయాచారి మరో అద్భుతం



ఎలమంచిలి రూరల్, ఆగస్టు 5:
హస్తకళ ద్వారా ఎన్నెన్నో అపురూప చిత్రాలకు జీవం పోసిన ఏటికొప్పాకకు చెందిన కళాకారుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీశైలపు చిన్నయాచారి మరో అద్భుతాన్ని సృష్టించాడు. నాలుగు మిల్లీ మీటర్ల బూతద్దాన్ని ఉపయోగించి బ్రహ్మజెముడు ముల్లుతో బియ్యపు గింజపై ఐదు రోజులపాటు శ్రమించి సూక్ష్మ రూపంలో అతి చిన్న వీణను తయారుచేశాడు. అంతేకాక దానికి తీగలు కూడా అమర్చడం విశేషం. గతంలో బియ్యపు గింజపై శ్రీరామ పట్టాభిషేకం, జాతీయ జెండా ఆవిష్కరణ, తాటి ముల్లుతో తల వెంట్రుకపై కొంగ వంటి అతి చిన్న బొమ్మలు తయారుచేసిన ఘనత చిన్నయాచారి సొంతం.



చిన్నయాచారి







జగన్‌కు పిచ్చిపట్టింది

ఎమ్మెల్యే అనిత

మాట్లాడుతున్న అనిత

మహారాణి పేట: వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు పిచ్చిపట్టి సైకోలా ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే అనిత అన్నారు. శనివారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్‌ది ఫ్యాక్షన్ కుటుంబం కావడంతో విద్రోహ చర్యలను ప్రేరేపించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. తాతకు తగ్గ మనవడిగా ఫ్యాక్షనిజమ్‌ను నరనరాన జగన్ జీర్ణించుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకున్న వారంతా రోడ్డును పడతారని జోస్యం చెప్పారు. జగన్ సైకిక్ స్వభావానికి భయపడి వారి ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లో చేరుతున్నారని అనిత విమర్శించారు. కేసుల మాఫీ కోసం జగన్ ఢిల్లీ నాయకుల కాళ్లు కూడా పట్టుకున్నారని ఆరోపించారు. నంధ్యాలలో ఓడిపోతే చేతులకు గాజులు తొడుక్కుంటానన్న వ్యాఖ్యలకు స్పందిస్తూ.. అపజయానికి మహిళలు గుర్తా అని ప్రశ్నించారు. మహిళలపై జగన్ చూపిస్తున్న వివక్షకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమని అనిత అన్నారు.

రూ.కోటి 12 లక్షలతో ఏయూ స్పోర్ట్సు బోర్డు వార్షిక బడ్జెట్

విశాఖపట్నం (స్పోర్ట్సు): ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగానికి 2017-18కిగాను రూ.కోటి 12 లక్షల వార్షిక బడ్జెట్‌ను కేటాయించారు. ఏయూ పరిపాలనా విభాగంలో శనివారం జరిగిన ఏయూ స్పోర్ట్సు బోర్డు సమావేశంలో బోర్డు చైర్మన్, ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు క్రీడా విభాగానికి వరాలు కురిపించారు. ఈ బడ్జెట్ నిధుల నుంచి మల్టి జిమ్ పరికరాలు, క్రీడా పరికరాలు, దుస్తులు, ఇతర పరికరాల కొనుగోలుతోపాటు ఆలిండియా విశ్వవిద్యాలయాల వ్యక్తిగత పోటీల్లో స్వర్ణం సాధించినవారికి రూ.పది వేలు, రజతానికి రూ.ఐదు వేలు, కాంస్య పతకానికి రూ.మూడు వేలు నగదు ప్రోత్సాహం చెల్లించేందుకు వినియోగించేలా నిర్ణయం తీసుకున్నారు. భారత, అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నీల్లో ఏయూ నుంచి ఇకపై స్కేటింగ్, రోలర్ హాకీ, సాఫ్టబాల్, త్రోబాల్ వంటి క్రీడాంశాలలో పాల్గొనే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఏయూ స్పోర్ట్సు బోర్డు కోశాధికారి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వర రావు, స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.విజయమోహన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పల్లవి, గీతం స్పోర్ట్సు డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ, పోర్టు స్పోర్ట్సు ఆఫీసర్ ఒలింపియన్ మాణిక్యాలు, స్టీల్ ప్లాంట్ స్పోర్ట్సు మేనేజర్ శ్రీనివాసరాజు, రైల్వే స్పోర్ట్సు కార్యదర్శి బి.అప్పన్నరెడ్డి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

9న జిల్లాకు ముఖ్యమంత్రి రాక

ఆదివాసీ దినోత్సవానికి హాజరు

విశాఖపట్నం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలో పర్యటించనున్నారు. అరకులోయలో అధికారికంగా జరిగే ఆదివాసీ దినోత్సవానికి సీఎం హాజరై ప్రసంగిస్తారు. అనంతరం అరకులోయ మండలం సీఎం దత్తత గ్రామం పెదలబుడులో పర్యటించి అభివృద్ధి పనులు సమీక్షించనున్నారని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని పేర్కొన్నారు. జూన్ 5న సీఎం అరకు పర్యటన వర్షాల కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం జిల్లాలో అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో సీఎం పర్యటనకు వర్షం పడినా విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.









2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్వా కౌంటీని పుషు నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహనీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్


ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష



ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చి అండ్ డెవలెప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ

ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని ఆజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి

మయొనైజ్



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయొనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయొనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్, మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయొనైజ్‌ను వినియోగిస్తారు.



చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయొనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయొనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయొనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.
● గుడ్డు సొనతో తయారుచేసిన మయొనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయొనైజర్ ● హెర్బల్ మయొనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయొనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయొనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి అరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: పరిశ్రమ సామర్థ్యం: గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

మత్తుకు చిత్తు

... మొదటి పేజీ తరువాయి

ఒక యువకుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు శుక్ర, శనివారాల్లో ఒక మెడికల్ డిస్ట్రిబ్యూటర్ గోడౌన్, ఇల్లుతోపాటు అతనిచ్చిన సమాచారం మేరకు దొండపర్తిలోని ఒక మందుల దుకాణంపై దాడులు చేసి భారీగా మత్తు కలిగించే ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు.

రాష్ట్రంలో ఏకైక కాస్మోపాలిటన్ సిటీగా విశాఖ నగరం రూపాంతరం చెందుతోంది. పేరొందిన కళాశాలలు, యూనివర్సిటీలతోపాటు ఐటీ కంపెనీలు వుండడంతో రాష్ట్రేతర ప్రాంతాల నుంచి ప్రధానంగా ఉత్తరాది నుంచి విద్యార్థులు, ఉద్యోగులు నగరానికి వస్తున్నారు. దక్షిణాదికి చెందిన విద్యార్థులతో పోల్చితే ఉత్తరాది వారిపై పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఎక్కువగా వుంటుంది. లేట్‌నైట్ పార్టీలు, డ్రగ్స్, మత్తుమందుల వినియోగం వంటివి కనిపిస్తుంటాయి. వారి ప్రభావం కారణంగా నగర యువత కూడా వాటి పట్ల ఆకర్షితులవుతున్నారు. దగ్గు నివారణకు కోరెక్స్ సిరప్, ప్రసవ సమయంలో నొప్పి నివారణకు ఫోర్ట్విన్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే నైట్రోసమ్, ఆల్ఫ్రాజోలెమ్ వంటి మాత్రలను వైద్యుల పర్యవేక్షణలోనే వాడాల్సి వుంటుంది. మందుల దుకాణాల్లో కూడా వీటిని వైద్యుల ప్రిస్క్రిప్షన్ వుంటేనే విక్రయించాలి. అయితే మందుల దుకాణాల నిర్వాహకులు, డిస్ట్రిబ్యూటర్లు కాసులకు కక్కుర్తిపడి వాటిని అడ్డగోలుగా విక్రయించేస్తున్నారు. వీటిని అధికంగా వినియోగించినట్టయితే నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అయితే మందుల దుకాణాల్లో విక్రయాలపై సరైన పర్యవేక్షణ వుండడం లేదు. ఔషధ నియంత్రణ మండలి అధికారులు ఎప్పుడో ఒకసారి మొక్కుబడిగా దాడులు చేసి చేతులు దులిపేసుకుంటున్నారు. ప్రతినెలా కొన్ని మందులకు సంబంధించిన కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన వివరాలను ఔషధ నియంత్రణ మండలి అధికారులకు మందుదల దుకాణాల యజమానులు అందజేయాల్సి వున్నా ఆ పనిచేయడం లేదు. కొంతమంది తప్పుడు చిరునామాలతో కంపెనీలు, డ్రిస్ట్రిబ్యూటర్ల నుంచి సరుకు దిగుమతి చేసుకుంటున్నారు.

యువకుడి తల్లి ఫిర్యాదుతో కదిలిన డొంక

నగరంలోని అక్కయ్యపాలేనికి చెందిన ఒక యువకుడు పదో తరగతి వరకూ చదువుకుని మానేశాడు. ఒక మందుల దుకాణంలో బాయ్‌గా చేరాడు. కొన్నాళ్ల తర్వాత అక్కడ మానేసి ప్రస్తుతం ఒక బుక్ బైండింగ్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అయితే సదరు యువకుడు మందుల దుకాణంలో పనిచేసిన సమయంలో మత్తు కలిగించే కోరెక్స్ సిరప్ వాడకానికి అలవాడు పడ్డాడు. మత్తు కలిగిస్తుండడంతో దాని వాడకానికి బానిసగా మారాడు. ప్రతిరోజూ సాయంత్రం కాగానే ఒక సిరప్ సీసా కొనుగోలు చేసుకుని వచ్చి ఇంట్లో తాగేసి నిద్రపోతున్నాడు. దీనివల్ల యువకుడి ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తూ వస్తోంది. ఈ విషయం గుర్తించిన యువకుడి తల్లిదండ్రులు వారం రోజుల కిందట నేరుగా ఔషధ నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదుచేశారు. బాధిత యువకుడి తల్లి ఇచ్చిన సిరప్ సీసాపై వున్న బ్యాచ్ నంబర్, తయారీ సంస్థ వివరాలు ఆధారంగా విజయవాడలోని డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రతించారు. దానిని సీతంపేట చిరునామాలో వున్న గణపతిరెడ్డి అనే వ్యక్తికి పంపినట్టు తెలిసింది. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది జూన్ వరకూ సుమారు 19,500 బాక్సులు పంపినట్టు అక్కడి ఇన్వాయిస్‌లో తేలింది. దీంతో వాటి ఆధారంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు సీతంపేటలోని చిరునామాకు వెళ్లగా అక్కడ మందుల దుకాణం కనిపించలేదు. ఏడాదిన్నర కిందటే మందుల దుకాణం మూసేసినట్టు తేలింది. దీంతో తిరిగి విజయవాడలోని డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రతించగా రైల్వే న్యూలనీలోని పులివారివీధిలో గల గణపతిరెడ్డి ఇంట్లో డెలివరీ ఇస్తున్నట్టు తెలిపారు. దీంతో గణపతిరెడ్డిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించిన డ్రగ్ కంట్రోల్ అధికారులకు ఎలాంటి సమాచారం వెల్లడించకపోవడంతో ఈనెల మూడున నాలుగో పట్టణ పోలీసులకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భారతి ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసిన పోలీసులు గణపతిరెడ్డిని అదుపులోకి తీసుకుని తమశైలిలో విచారించగా తన వ్యాపార రహస్యాలతోపాటు స్టాక్‌ను ఎక్కడ భద్రపరిచాడనే వివరాలను వెల్లడించాడు.

మందుల దుకాణాలపై కానరాని పర్యవేక్షణ

నగరంలో సుమారు 800 వరకూ మందుల దుకాణాలు వున్నాయి. వైద్యుల ప్రిస్క్రిప్షన్‌పై మాత్రమే విక్రయించాల్సిన కోరెక్స్, ఫోర్ట్విన్, అల్ఫాజోలెమ్ వంటి మత్తుమందుల విక్రయాలకు సంబంధించి దుకాణం నిర్వాహకులు పక్కాగా రికార్డులు నిర్వహించాలి. వీటి కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన వివరాలను ప్రతీనెలా ఔషధ నియంత్రణ అధికారులకు అందజేయాలి. అయితే చాలామంది వీటిని పాటించడం లేదు. మరికొందరైతే తమ దుకాణాలు ఒకచోట వుంటే మరోకచోట అడ్రస్‌లు చూపిస్తున్నారు. వాటికి అవసరమైన స్టాక్‌లను డిస్ట్రిబ్యూటర్ల నుంచి తమ వ్యక్తిగత చిరునామాలకు తెప్పించుకుంటుండడంతో వాటి వివరాలు ఔషధ నియంత్రణ మండలి అధికారులకు చేరడం లేదు.

గుట్టుగా హెరాయిన్, కొకైన్ వాడకం...

నగరంలో గంజాయి, ఫోర్ట్విన్ ఇంజక్షన్లు, కోరెక్స్ సిరప్‌లతోపాటు మత్తు కలిగించే సాధారణ మాత్రల వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరిగినప్పటికీ చాలాకాలం కిందటి నుంచే జరుగుతోంది. అయితే మత్తుకలిగించే ఖరీదైన కొకైన్, హెరాయిన్ వంటి డ్రగ్స్ వినియోగం కూడా నగరంలో గుట్టుగా జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా నగరంలోని కార్పొరేట్ కళాశాలల్లో వీటి వాడకం వున్నట్టు కొంతమంది పేర్కొంటున్నారు. ఆయా కళాశాలల్లో వున్న ఉత్తరాదికి చెందిన విద్యార్థులు డ్రగ్స్ వాడుతున్నట్టు చెబుతున్నారు. అలాగే ఐటీ కంపెనీల్లో పనిచేస్తున్న వారిలో కొందరు కూడా వీటిని వినియోగిస్తున్నట్టు సమాచారం.

ఉల్లి లొల్లి

హోల్‌సేల్ రేటు రూ.27

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

కత్తి పోయి డాలు వచ్చే డామ్..డామ్...డామ్...అన్నట్టుగా మారింది రైతుబజార్లలో పరిస్థితి. మొన్నటివరకు టమాటా రేటు గూబ గుయ్‌మనిపించింది. కిలో రూ.70 దాటిపోయింది. బయట మార్కెట్‌లో కిలో రూ.100 చొప్పున విక్రయించారు. ఇప్పుడు టమాటా కాస్త దిగివచ్చి రూ.40-రూ.50 మధ్య లభిస్తోంది. అయితే ఉల్లి కంట తడి పెట్టిస్తోంది. పది రోజుల క్రితం వరకు కిలో రూ.12-13 చొప్పున అమ్మేవారు. పంట తగ్గిపోయిందని, సరకు రావడం లేదని రేటు పెంచుకుంటూ వస్తున్నారు. శుక్రవారం రైతుబజార్లలో కిలో రూ.18 చొప్పున అమ్మారు. శనివారం ధర మొదట రూ.26గా ప్రకటించారు. గంటలోనే దాన్ని రూ.2 తగ్గించి రూ.24 చేశారు. ఆ ధర గిట్టుబాటు కాదని రైతుబజార్లలో డ్వాక్రా సంఘాలు దుకాణాలు మూసేశాయి. దాంతో చాలా రైతుబజార్లలో కొనుగోలుదారులకు ఉల్లి లభించలేదు. ఆదివారం రేటు పెంచితేనే అమ్ముతామని, లేదంటే నష్టపోతామని డ్వాక్రా సంఘాలు చెబుతున్నాయి.

హోల్‌సేల్ మార్కెట్ పరిస్థితి వేరు

విశాఖపట్నంలో ఎవరికి ఉల్లిపాయలు కావాలన్నా జ్ఞానాపురంలో హోల్‌సేల్ మార్కెట్‌కు వెళ్లాల్సిందే. అక్కడ పది కిలోల ఉల్లి బస్తా శుక్రవారం రూ.220 చొప్పున విక్రయించారు. శనివారం అదే ఉల్లి రూ.270 చొప్పున అమ్మారు. ఆదివారం మార్కెట్‌కు సెలవు. సోమవారం ఏ ధర వుంటుందో చెప్పలేమని వర్తకులు పేర్కొంటున్నారు.

ఇంతకీ ఏమైంది?

విశాఖపట్నానికి ఉల్లిపాయలు మహారాష్ట్రలోని నాసిక్, తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, కర్నూలు నుంచి వస్తాయి. గత రెండేళ్లుగా కర్నూలు రైతులకు ఉల్లి ధర కలిసి రాలేదు. గత ఏడాది రేటు బాగా పడిపోయి కిలో రూ.3-4 పలకడంతో ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేసి రైతుబజార్లలో రూ.10 చొప్పున విక్రయించింది. ఇలా రెండేళ్లు వరుసగా నష్టాలు రావడంతో రైతులు చాలా మంది ఈసారి ఉల్లి పంట వేయలేదు. దాంతో దిగుబడి తగ్గింది. ఇప్పుడు కర్నూలు మార్కెట్‌లోనే కిలో రూ.20 చొప్పున టోకున అమ్ముతున్నారు. అయితే సరకు ఎక్కువ లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌కు రావడం లేదు. ఆగస్టు మొదటి వారానికల్లా కర్నూలు సరకు రావలసి వుంది. అలాగే తమిళనాడులో దిగుబడి తగ్గింది. దాంతో నాసిక్ ఉల్లికి డిమాండ్ ఏర్పడింది. ఎక్కువ సరకు తమిళనాడు వెళుతోంది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఉల్లి ధర పెరిగే అవకాశం వుందని ముందుగానే పెద్దమొత్తంలో కొనుగోలు చేసి గోదాముల్లో నిల్వ చేస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం వైపు వచ్చే సరకు తగ్గింది. దాంతో ఇక్కడ రేటు రోజురోజుకు పెరుగుతోంది.

హోల్‌సేల్ మార్కెట్ రేటుతో సమానంగా ఉంటేనే

రైతుబజార్లలో డ్వాక్రా సంఘాల ద్వారానే ఉల్లి విక్రయిస్తున్నారు. వారు కూడా పెద్దమొత్తంలో సరకు కొని పెట్టుకోవడం వల్ల టోకు మార్కెట్‌లో రేటు రూ.27కి చేరినా రూ.26కి అమ్మడానికి సిద్ధపడ్డారు. అయితే టోకు ధర కంటే తక్కువగా కిలో రూ.24కు విక్రయించాలని అధికారులు ఆదేశించడంతో వారు శనివారం అమ్మకాలు నిలిపివేశారు. సాధారణంగా శని, ఆదివారాల్లో ఎక్కువ అమ్మకాలు వుంటాయి. దాంతో నష్టం వస్తుందని అమ్మలేమని చేతులెత్తేశారు. ఆదివారం నాడైనా హోల్‌సేల్ రేటుతో సమానంగా పెడితే సరకు అమ్ముతామని లేదంటే కష్టమని చెబుతున్నారు. తమ దగ్గరున్న ఉల్లి ఆదివారంతో అయిపోతుందని, సోమవారం నుంచి హోల్‌సేల్ బజారు నుంచే తేవాలని, ఆ రేటు మీద కిలోకు రూ.2 లాభం లేకుంటే అమ్మలేమని కూడా వారు చెబుతున్నారు. అంటే సోమవారం నుంచి రైతుబజార్లలో ఉల్లి ధర మరింత పెరిగే అవకాశం వుంది. తెలంగాణ ప్రభుత్వం ముందు జాగ్రత్త పడినట్టు ఏపీ ప్రభుత్వం కూడా ఉల్లిపై తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని మార్కెటింగ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాఖపట్నం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ పోలీసు పేరెడ్ గ్రౌండ్స్‌లో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

సిటీ డైరీ

- ఉదయం 9 గంటలకు ఇస్కాన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
- ఉదయం 9 గంటలకు లయన్స్ క్లబ్‌లో సినిమా పాటల పోటీ
- ఉదయం 9 గంటలకు బీచ్‌రోడ్డు కాళీమాత ఆలయం వద్ద సేనాట్ టు డ్రగ్స్ మెగా క్యాంపైన్
- ఉదయం 9 గంటలకు వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో రాఖీ వేడుకలు
- ఉదయం 10 గంటలకు సవేరా ఫంక్షన్ హాల్‌లో బిజేపీ మహిళామోర్చ కార్యవర్గ సమావేశం
- ఉదయం 10:15 గంటలకు చిన్నగదిలిలో ఉన్న ప్రభుత్వ బాలికల గృహంలో హిరోషిమా సంస్మరణ దినం
- ఉదయం 10:30 గంటలకు హోటల్ శ్రీకన్యలో ఏపీ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ ఆషోషియేషన్ సమావేశం
- మధ్యాహ్నం 3 గంటలకు డీఈఓ కార్యాలయం లో తెలుగు పండిట్ల కౌన్సెలింగ్
- సాయంత్రం 5:30 గంటలకు ఎంవీపీ రైతుబజార్ వద్ద సింహాచల వైభం గ్రంథ పరిచయ సభ

దినఫలాలు

అదృష్టసంఖ్యులు: 1, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి:(మే21-జూన్21): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలలో జాగ్రత్త అవసరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం



అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!

జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.


"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.


2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

నవ్వుల్ నవ్వుల్

సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ....
2. స్వాతంగ ....
3. కిపల్ల ....

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter
listen love share together trust

f	r	i	e	n	d	s	k	f	l	n	s
o	t	o	g	e	t	h	e	r	u	s	n
r	o	m	r	w	a	a	b	v	y	u	i
e	g	j	l	l	t	r	u	s	t	r	e
v	h	m	u	r	t	e	v	f	w	q	b
e	b	v	t	e	h	j	n	r	e	p	u
r	p	o	l	h	c	b	n	l	d	i	d
l	i	s	n	y	a	u	c	o	z	z	d
p	r	e	w	n	r	d	m	v	v	c	y
l	o	y	e	l	i	s	t	e	n	s	s
b	e	c	z	i	n	s	h	a	m	u	l
t	t	l	a	u	g	h	t	e	r	n	e

a cupcake for the teacher

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా : పావురం

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 5, 19 తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 5న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 7, 8, 10, 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	33.4	26.6
విమానాశ్రయం	35.8	27.4

ఆదివారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని పలుచోట్ల వర్షం పడే సూచనలున్నాయని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శనివారం ఉదయం 7.30 గంటలకు 65, ఎయిర్ పోర్టులో 73, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 83, ఎయిర్‌పోర్టులో 90 శాతంగా నమోదైంది.



జగన్ తప్పుల చిట్టాను యమధర్మరాజుకు వివరిస్తున్న చిత్రగుప్తుడు వేషధారి



జగన్ ఫ్లెక్సీని చెప్పుతో కొడుతున్న తెలుగు మహిళ



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి

జగన్‌పై 'దేశం' మండిపాటు

పదవులను ఆశించడమే వైసీపీ అధినేతకు తెలుసు : ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి • జగన్ మృగంలా కనిపిస్తున్నాడు : టీడీపీ నగర అధ్యక్షుడు వాసుపల్లి

ఆశీల్‌మెట్ట, ఆగస్టు 5:
ప్రజలకు మంచి పాలన అందించిన వాడే నాయకుడు అవుతాడని, కుట్రలు పన్ని అధికారం సంపాదిద్దాం అనుకునే వారిని ప్రజలు ఎప్పుడూ నమ్మరని... వారన్నీ గమనిస్తూ ఉంటారని ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. రాజకీయాలంటే పదవులను ఆశించడం ఒకటే అని వైసీపీ అధినేత జగన్ అనుకుంటున్నాడని విమర్శించారు. జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో 'జగన్‌లో చచ్చిపోయిన మానవత్వానికి అంతిమ యాత్ర' పేరుతో నిరసన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, టీడీపీ నగర అధ్యక్షుడు వాసుపల్లి గణేశ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పు లేదని జగన్ అనడంపై టీడీపీ నేతలు మండిపడ్డారు. జగన్ ఫ్లెక్సీని కార్యకర్తలు చెప్పులతో కొడుతూ వైసీపీకి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. యమధర్మరాజు, చిత్రగుప్తుడు పాత్రధారులు జగన్ నేరాలు చేశారంటూ శిక్ష విధించడం, యమభటులు....జగన్ వేషధారిని హింసించడం వంటి సన్నివేశాలు ప్రదర్శించారు.

అనంతరం ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ తమకు, దేశానికి మంచి చేయాలనుకునే వారికే ప్రజలు పట్టం కడతారని, దౌర్జన్యంతో అధికారాన్ని సాధించలేరని హితవు పలికారు. తండ్రి పేరు చెప్పుకుని జగన్ రాజకీ యాల్లోకి వచ్చాడని, తన తాతల కాలం నుంచి నేరచరిత్ర కలిగివున్నారని దుయ్యబట్టారు. అందుకే జగన్ నోటి నుంచి మంచి మాటలు రావడం లేదని విమర్శించారు. వైఎస్ ఎంతోమందిని చంపి ఆస్తులు కూడగట్టాడని, మరెంతో మందిని ముంచి పైకి వచ్చాడని... ఇప్పుడు అదే మార్గంలో జగన్ నడుస్తున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌పై పోలీ సులు కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ జగన్ మాట్లాడే తీరు చూస్తుంటే ఒక మృగంలా కనిపిస్తున్నాడని దుయ్యబట్టారు. జగన్ పిచ్చిచేష్టలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అధికారం కోసం జగన్ ఎలాంటి మాట్లాడడానికైనా, ఎటువంటి కార్య క్రమాలు చేపట్టడానికైనా వెనుకాడబోరని విమర్శించారు. ఎన్నడూ లేని నీచ రాజకీయాలకు జగన్ తెర తీస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. టీడీపీ నాయకుడు పోతనరెడ్డి మాట్లా డుతూ జగన్‌కు అధికార పిచ్చి పట్టిందని, అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని... ఆయనను ఆస్పత్రిలో చేర్చాలన్నారు. అవసరమైతే ఆస్పత్రిలో వైద్యానికి అయ్యే ఖర్చుకు తమ పార్టీ భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చోడే పట్టాభిరామ్, కాకి గోవిందరెడ్డి, సనపల పాండురంగారావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు విజయ్, విల్లూరి చక్రవర్తి, ఎస్ఏ రెహమాన్, బెన్‌హర్, మళ్ల సురేంద్ర, శోభా హైమావతి, అన్నంరెడ్డి వాణితో పాటు అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ను అరెస్టు చేయాలంటూ ఏసీపీకి వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తెలుగు దేశం పార్టీ నగర ప్రచార కార్యదర్శి సనపల పాండురంగారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శని వారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఏసీపీ రామచంద్రరావుకు జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సనపల మాట్లాడుతూ సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పు లేదని జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు రాక్షసత్వంగా ఉంటాయని, కలియుగ రాక్షసుడు జగన్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు ముందుకురావాలని కోరారు.

రేరా చట్టంపై అవగాహన ఉండాలి

అందరికీ మేలు చేసేలా ఉంటుంది • ఏపీ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఎంవీ దుర్గాప్రసాద్

సీతమ్మధార, ఆగస్టు 5:
రియల్ ఎస్టేట్ రేగ్యులేటరీ అథారిటీ (రేరా) చట్టంపై అందరికీ అవగాహన ఉండా లని, దీని వినియోగంలో జాగ్రత్తలు తీసుకో వాలని ఏపీ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఎంవీ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సీతమ్మధా రలోని కేఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో క్రెడాయి ఆధ్వర్యంలో శనివారం వర్క్‌షాప్ ఆన్ రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్ మెంట్) రేరా యాక్ట్-2016 అంశంపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రేరా చట్టంలో స్పష్టత లేని అంశాలు ఏమున్నాయే... వాటిపై తీసుకో వాల్సిన జాగ్రతలను వివరించారు. ఈ చట్టం కేవలం బిల్డర్స్‌ను ప్రమోట్ చేసే ఉద్దేశంతో చేసినదని, ఇది అందరికీ మేలు చేసేలా ఉంటుందని పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల బిల్డర్‌కు, కొనుగోలుదారుడికి మధ్య పరస్పర అవగాహన ఏర్పడుతుందన్నారు.

ఏపీ గవర్నమెంట్ ఆఫ్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విశ్రాంతాధికారి డాక్టర్ బి.పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ రేరా చట్టం వల్ల బిల్డర్స్ అందరూ కన్సల్టెన్సీని ఉప యోగించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గర నుంచి అకౌంట్స్ మెయింటెన్సెన్, పోస్టింగ్‌లు సక్రమంగా ఉండాలన్నారు. ఈ చట్టం వల్ల అపార్టుమెంట్ ఓనర్స్‌కు తాము కొనుగోలు చేసిన ప్లాట్ ఎలా ఉందో తెలుస్తుందని, తద్వారా మోసపోయే అవకాశం ఉండబోద న్నారు. క్రెడాయ్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సి.శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రేరా చట్టం వల్ల రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాధాన్యం పెరుగుతుందన్నారు. ప్రాజక్టును బట్టి ధరల నియంత్రణ ఉంటుందని పేర్కొన్నారు. కాగా రేరా వల్ల క్వార్టర్లీ లావాదే వీలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయలన్నారు.

ఈ సందర్భంగా పలువురు బిల్డర్లు, రియల్టర్లు అడిగిన సందేహాలను దుర్గాప్రసాద్, పురుషోత్తమరెడ్డిలు నివృత్తి చేశారు. కార్యక్ర మంలో క్రెడాయ్ ఏపీ ఛైర్మన్ కె.సుబ్బరాజు, వైజాగ్ ఛైర్మన్ జీవీఎస్ఎస్ నారాయణ, వైజాగ్ ప్రెసిడెంట్ పి.కోటేశ్వరరావు, జాయింట్ సెక్ర టరీ ఎ.శివప్రసాద్, శ్రీనివాస్, ఎస్-బ్యాంక్ డైరె క్టర్ రాకేశ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

రేరా చట్టాన్ని స్వాగతిస్తున్నాం

సీతమ్మధార, ఆగస్టు 5:
కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన రేరా చట్టాన్ని క్రెడాయ్ సంస్థ ప్రతినిధులంతా స్వాగతిస్తున్నామని సంస్థ ఏపీ ఛైర్మన్ కె.సుబ్బరాజు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక నిబంధనలు ఉన్నందున వాటి గురించి బిల్డ ర్లకు వివరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇకపై బిల్డర్స్ ప్రాజెక్టు ప్రారంభించే ముందు రేరా యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఒకవేళ నిర్మాణం చేపట్టే ప్రాజెక్టులో ఏమైనా ఇబ్బందులు ఉంటే... అది ఏ రకమైన ఇబ్బందో వెబ్‌సైట్‌లో తెలియజేయాలన్నారు. ప్రాజెక్ట్ చివరి దశలో ఇబ్బంది పడకుండా రేరా యాక్ట్ ప్రకారం 70 శాతం తీసుకున్న నగదుకు ఖాతాలు తెరిచి అందులో డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇంకా దీన్ని ప్రారంభించ లేదని, రానున్న రోజుల్లో కొనుగోలుదారుడికి, బిల్డర్‌కు మధ్య రేరా చట్టం స్నేహపూర్వకంగా ఉంటుందన్నారు. విలేకరుల సమావేశంలో క్రెడాయ్ వైజాగ్ ఛైర్మన్ జీవీఎస్ఎస్ నారా యణ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సి.శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.





సీతమ్మధారలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సదస్సుకు హాజరైన వారినుద్దేశించి మాట్లాడుతున్న ఏపీ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ దుర్గాప్రసాద్

ప్రజాసంక్షేమానికే టీడీపీ కృషి : వెలగపూడి


కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి, తదితరులు

ఆరిలోవ : పేదప్రజల సంక్షేమానికి టీడీపీ కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. పాతడెయిరీ ఫారం సమీపంలోని బీఎన్‌ఆర్ నగర్‌లో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ పనులకు శనివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు కాలనీవాసులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. అందరికీ పట్టాలు ఇచ్చామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ఇళ్లు కేటాయించామని అన్నారు. జీవీఎంసీ నిధులు రూ.60 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సత్యవేణి, నల్లూరి బాస్కరరావు, ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షుడు ఒమ్మి పోలారావు, కార్యదర్శి అప్పలనాయుడు, మామిడి మోహన్, బుడుమూరు గోవింద్ పాల్గొన్నారు.

జూ వార్షిక ఆదాయం రూ.2 కోట్లు

క్యూరేటర్ విజయ్‌కుమార్


వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ

ఆరిలోవ: సందర్శకుల ద్వారా ఇందిరా గాంధీ జంతుప్రదర్శనశాలకు రెండు కోట్ల మేర వార్షిక ఆదాయం వస్తుందని క్యూరేటర్ విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు జంతుప్రదర్శనశాలలోని బయోస్కోప్ సెంటర్‌లో శనివారం జూ వార్షిక నివేదిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ హుద్‌హుద్ తుఫాన్ దెబ్బకు మరుభూమిలా మారిన జూలో తిరిగి ఆహ్లాదకర వాతవరణం ఏర్పడేలా చేయడంలో కార్పోరేట్ సంస్థలు అందించిన సాయం మరువలేనిదన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏయూ వీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ జూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. ఇక్కడ ఉన్న సీతాకోకచిలుకల పార్కు సందర్శకుల మనసు దోచుకుంటుందన్నారు. అనంతరం జూ వార్షిక నివేదిక ఆవిష్కరించారు. జూ అభివృద్ధికి సహకరించిన దివీస్, రెడ్డిస్ ల్యాబ్ తదితర సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరి, రాజారావు, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వినతి


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న గిరిజన ఐక్యవేదిక ప్రతినిధులు

ఎంవీపీకాలనీ : గిరిజనుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ గిరిజన ఐక్యవేదిక ప్రతినిధులు కోరు. ఈ మేరకు గిరిజన సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబును శనివారం అమరావతిలో కలిసి ఆయనకు వినతిపత్రం సమర్పించారు. గిరిజన రిజర్వేషన్లకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేయాలని, వివిధ శాఖల్లో క్యాజువల్ ఉద్యోగులుగా పనిచేస్తున్న గిరిజనులకు మినిమమ్ టైం స్కేల్ అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనేతరులు బోగస్ పత్రాలతో రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ కులాలను ఎస్టీలలో కలపవద్దని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రతిపాదనను తక్షణమే అమలు చేయాలని, గిరిజనుల్లో అర్హుడిని ఆ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా నియమించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు లకే చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి కె సిద్ధేశ్వరరావు, ఆర్‌ఎస్ దొర తదితరులు పాల్గొన్నారు.

'రిటైర్డ్ ఉద్యోగులను అభినందించడం సంస్కారం'


రిటైర్డ్ ఉద్యోగులను సత్కరిస్తున్న రొక్కం తదితరులు

విశాఖపట్నం : ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలను సత్కరించడం చాలా గొప్ప విషయమని విశాఖపట్నం పోర్టు ట్రస్టు విశ్రాంత డిప్యూటీ చైర్మన్ వి.రొక్కం పేర్కొన్నారు.విశాఖపట్నం డాక్‌లేబర్ బోర్డు, కార్గోహ్యాండ్లింగ్ డివిజన్ విశ్రాంత అధికారులు ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో పోర్టు, డీఎల్‌బీలో వివిధ హోదాల్లో పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన డాక్టర్ కేవీ సత్యనారాయణరావు, డాక్టర్ కేవీ కె. చంద్‌లకు శనివారం కైలాసపురం శ్రమశక్తి విహార్ కల్యాణమండపంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి తన సేవా కాలం గొప్ప అనుభూతులను మిగులుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోడీఎల్‌బీ విశ్రాంత లేబర్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ భాస్కరరావు, పోర్టు ట్రాఫిక్ మేనేజర్ జి.జయదేవ్, పోర్టు సీనియర్ డిప్యూటీ సెక్రటరీ డి.భరత్‌కుమార్, సీహెచ్‌డీ సీనియర్ డిప్యూటీ ట్రాఫి క్ మేనేజర్ జీఆర్వీ ప్రసాదరావు, సంఘం ప్రతినిధులు బి.రామారావు, వర్రె నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడు ఎన్నిక పట్ల ఏయూ అధికారులు హర్షం

ఎంవీపీకాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఎం వెంకయ్యనాయుడు భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం పట్ల ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఎంతో క్రమశిక్షణతో నడుచుకుంటూ వెంకయ్యనాయుడు నేడు దేశంలోనే అత్యున్నత పదవి చేపట్టారన్నారు. స్వీయ నాయకత్వ పటిమతో ఆయన అనేక ఉద్యమాలకు సారధ్యం వహించి నడిపించారన్నారు. రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వర్సిటీ పూర్వ విద్యార్థి వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక కావడం వర్సిటీకి గర్వకారణమన్నారు. ఆయనకున్న వాక్పటిమ, నిర్వహణ సామర్థ్యం, నాయకత్వ లక్షణాలే పదవిని తెచ్చిపెట్టాయన్నారు. ఏయూ విద్యార్థినాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన వెంకయ్య నేడు ఉప రాష్ట్రపతి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

'ఎస్ఈపై ఆరోపణలు సరికాదు'


సమావేశంలో చర్చిస్తున్న ఉద్యోగులు

ఎంవీపీకాలనీ : పర్యవేక్షక ఇంజనీర్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదని రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉద్యోగుల సంఘం తెలిపింది. శనివారం ఎంవీపీకాలనీ ఉషోదయ జంక్షన్‌లో గిరిజన ఇంజనీరింగ్ కార్యాలయంలో ఉద్యోగులు సమావేశమై తమ సూపరింటెండింగ్ ఇంజనీర్‌పై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఎస్ఈ జీఎస్‌వీవీఎస్‌ఎస్‌వీ ప్రసాద్‌పై విశ్రాంత ఉద్యోగి గెడ్డం చిట్టిబాబు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పీపీడీ పాత్రుడు, సర్కిల్ అధ్యక్షుడు జే మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీ ఏ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రారంభం



మాట్లాడుతున్న అధ్యక్షుడు లీలాప్రసాద్

సిరిపురం: ఆంధ్రప్రదేశ్ ఏ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌ను ఈ నెల 6వ తేదీన విద్యుత్‌శాఖ మంత్రి కిమిడి కళావెంకట్రావు ప్రారంభిస్తారని అధ్యక్షుడు ఎల్.లీలాప్రసాద్ తెలిపారు. సిరిపురంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హోటల్ ఫార్ఛ్యూన్‌ఇన్ శ్రీకన్య హోటల్‌లో ఆదివారం జరిగే కార్యక్రమంలో మంత్రితో పాటు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఎంఎం.నాయక్, డీఈఎస్ సీఈఐజీ పి.జనార్దన్‌రెడ్డి పాల్గొంటారని చెప్పారు. ఇందులో భాగంగా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు కమిటీ సభ్యులు గురునాథ్‌రావు, కుమార్‌రాజా పాల్గొన్నారు.

'ఫ్యాషన్ వీక్' ఆడిషన్స్ పూర్తి


ఆడిషన్స్‌లో పాల్గొన్న మోడల్స్

ఆశీల్‌మెట్ట : ఇన్‌టచ్, 90డిగ్రీస్ మ్యాగ్జిన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాషన్ వీక్ కార్యక్రమానికి సంబంధించి శనివారం ఆడిషన్స్ నిర్వహించారు. 18 నుంచి 28 సంవత్సరాల లోపు యువతలు కార్యక్రమంలో పాల్గొని తమ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. మిసెస్ ఇండియా 2015 డాక్టర్ రిషిక ఆధ్వర్యంలో నగరంలోని సెవెన్ డేస్ రెస్టారెంట్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నెలఖారులో ఫైనల్స్ ఉంటాయని నిర్వాహకులు అక్కిన నరేన్ చౌదరి తెలిపారు.

7న సంపత్‌వినాయగర్ దర్శనాలు రద్దు

ఆశీల్‌మెట్ట : ఈ నెల 7వ తేదీ సోమవారం చంద్రగ్రహణం నేపథ్యంలో సంపత్ వినాయగర్ ఆలయంలో ఆరోజు దర్శనాలు నిలిపివేస్తున్నామని ఆలయ ఈవో ఎస్‌జే మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం పది గంటల నుంచి దర్శనాలు నిలిపివేస్తామని తిరిగి మంగళవారం ఉదయం ఆరు గంటల తరువాత సంప్రోక్షణ జరిపి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

పేకాడుతున్న తొమ్మిది మంది అరెస్టు

ఎంవీపీకాలనీ : ఒక ఇంటిలో పేకాడుతున్న తొమ్మిది మందిని సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. శ్రీహరిపురం గొల్లలపాలెంలోని ఒక ఇంటిలో పేకాడుతున్నారన్న సమాచారం అందుకున్న సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏసీపీ ఐ చిట్టిబాబు పర్యవేక్షణలో దాడి చేసి 9 మందిని అరెస్ట్ చేశారు. సంఘటనా స్థలంలో లభించిన రూ 53,820 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మల్కాపురం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

గజ ఈతగాళ్లకు టీ షర్టుల పంపిణీ

ఆశీల్‌మెట్ట : మూడో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ బెండి వెంకటరమణ శనివారం గజఈతగాళ్లకు టీ షర్టులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేద తీరడానికి సముద్రం వద్దకు వచ్చి నీళ్లలో చిక్కుకుంటున్న వారిని రక్షిసున్న ఈతగాళ్ల సేవలు అభినందనీయమన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	9177967694

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు : 0891- 2731250, 2711725



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● రెండు వీధి దీపాలు వెలగడం లేదు

జీవీఎంసీ 27వ వార్డు పరిధి వివేకానందకాలనీలో విద్యోదయ స్కూల్ ఎదురుగా 6/ఎ/1 నుంచి వరుసగా రెండు విద్యుత్తు స్తంభాలకు ఉన్న లైట్లు వెలగడం లేదు. పదిహేను రోజుల క్రితం ఇవి మరమ్మతులకు గురయ్యాయి. వీటిని బాగు చేయాలని జీవీఎంసీ వీధిదీపాల నిర్వహణ విభాగం అధికారులకు రెండు మార్లు ఫిర్యాదు చేశాం. వరుసగా రెండు లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి అయ్యేసరికి ఈ ప్రాంతమంతా చీకటిమయంగా ఉంటోంది. ఈ రోడ్డు నుంచి రాకపోకలు సాగించే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు మీదకు వచ్చేందుకు స్థానిక మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- ఏఎస్ఎం శర్మ, వివేకానందకాలనీ

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413



● శిథిలావస్థకు చేరిన బస్‌షెల్టర్

కలెక్టరేట్ జంక్షన్‌లోని బస్‌షెల్టర్ శిథిలావస్థకు చేరుకుంది. రూఫ్‌నకు సపోర్టుగా వేసిన బాక్స్‌బీమ్ పాడైంది. రూఫ్‌నకు ఉన్న షీట్లు రంధ్రాలు పడ్డాయి. సపోర్టు బీమ్‌కు, రూఫ్‌నకు ఉన్న జాయింట్ తుప్పుపట్టింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ బస్‌షెల్టర్‌లో వేచి ఉండేందుకు ప్రయాణికులు భయపడుతున్నారు. వీరంతా రోడ్డు మీదనే నిలిచి ఉంటున్నారు. ఈ బస్ షెల్టర్‌ను ఆధునికీకరించాలని జీవీఎంసీ అధికారులకు రెండు మార్లు విజ్ఞప్తి చేశాం. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని బస్‌షెల్టర్ ఆధునికీకరించాలని కోరుతున్నాం.

- మండ హనుమంతరావు, ఎంవీపీకాలనీ

● స్విచ్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలి



జీవీఎంసీ 23వ వార్డు పరిధిలోని ఒక విద్యుత్తు స్తంభానికి ఒక స్విచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్విచ్‌ను వైర్లతో స్తంభానికి కట్టారు. సాయంత్రం వీధిలైట్లు ఆన్ చేసేందుకు, ఉదయాన్నే తిరిగి ఆపేందుకు గాను దీన్ని ఏర్పాటు చేశారు. అయితే స్థానికులే దీన్ని ఆపరేట్ చేస్తున్నారు. పిల్లలు, పెద్దలు ఇలా ఎవరైతే వారు ఆపరేట్ చేస్తున్నారు. దీని వల్ల స్థానికులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అందువల్ల జీవీఎంసీ వీధి దీపాల నిర్వహణ విభాగం అధికారులు చర్యలు తీసుకుని సీసీఎంఎస్ బాక్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

- కె.వాసు, 23వ వార్డు



ఏవీఎన్ కళాశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

ఘనంగా ఏవీఎన్‌లో వనం- మనం

పూర్ణామార్కెట్: మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని ఏయూ ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ ఆచార్య ఎన్.ఎ.డి. పాల్ తెలిపారు. ఏవీఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం శనివారం నిర్వహించిన వనం- మనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతోందని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఇ.అన్నపూర్ణ మాట్లాడుతూ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మొక్కలు వేయడంతోపాటు వాటి పరిరక్షణ బాధ్యత కూడా తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో కళాశాలలో వేసిన మొక్కలు పెరిగి పెద్దవి కాడంతో ప్రాంగణంలో చాలా వరకు పచ్చదనం చోటుచేసుకుందన్నారు. తాజాగా వేసిన మొక్కలు కూడా జాగ్రత్తగా పరిరక్షించుకోవాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మూడు వేల మొక్కలు నాటారు. మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సీహెచ్.శ్రీనివాసరావు, సీహెచ్.మల్లిక, ఎం.ఎస్.నాయుడు, ఇందిరతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జూ వార్షిక ఆదాయం రూ.2 కోట్లు



నివేదికను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ

క్యూరేటర్ విజయ్‌కుమార్

విశాఖపట్నం: సందర్శకుల ద్వారా ఇందిరా గాంధీ జంతుప్రదర్శనశాలకు రెండు కోట్ల మేర వార్షిక ఆదాయం వస్తుందని క్యూరేటర్ విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు జంతుప్రదర్శనశాలలోని బయోస్కోప్ సెంటర్‌లో శనివారం జూ వార్షిక నివేదిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ హుద్‌హుద్ తుఫాన్ దెబ్బకు మరుభూమిలా మారిన జూలో తిరిగి ఆహ్లాదకర వాతవరణం ఏర్పడేలా చేయడంలో కార్పొరేట్ సంస్థలు అందించిన సాయం మరువలేనిదన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏయూ వీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ జూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. ఇక్కడ ఉన్న సీతాకోకచిలుకల పార్కు సందర్శకుల మనుసు దోచుకుంటుందన్నారు. అనంతరం జూ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. జూ అభివృద్ధికి సహకరించిన దివీస్, రెడ్డీస్ ల్యాబ్ తదితర సంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరి, రాజారావు, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దోమల వృద్ధిని అరికట్టేందుకు కృషి చేయాలి

విశాఖపట్నం, ఆగస్టు 5: దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీవీఎంసీ ఏఎంహెచ్ఓ మురళీమోహన్ కోరారు. రైల్వేన్యూకాలనీలోని కమలా నెహ్రూ మున్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందడం వలన మలేరియా, డెంగ్యూ వాధులు సంభవిస్తాయన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవన్నారు. డెంగ్యూవ్యాధి నిర్ధారణ పరీక్షలు కేజీహెచ్‌లో మాత్రమే చేస్తున్నట్టు తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలని, మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే పూర్తి చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్‌ఆర్ పట్నాయక్, మలేరియా ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, పాఠశాల పీఎస్ అసిస్టెంట్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎంహెచ్ఓ మురళీమోహన్



బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

వన్‌టౌన్: స్థానిక ఘోషాస్పత్రిలోని బాలింతలకు ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ వాల్తేరు ప్రతినిధులు పౌష్టికాహారాన్ని అందజేశారు. బాలింతలకు హార్లిక్స్ బాటిల్స్, పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు, తువాళ్లు, న్యాప్‌కిన్స్, డెటాల్ లిక్విడ్‌తోపాటు ఇతర హైజానిక్ సామగ్రిని అందజేశారు. అలాగే తల్లిపాలు తీసుకోవడం వల్ల బిడ్డకు కావలసిన పౌష్టికాహారం అందుతుందని బాలింతలకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు జి.అరుణశ్రీ మాట్లాడుతూ ఇన్నర్‌వీల్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 1 నుంచి 8వ తేదీ వరకు ఇంటర్నేషనల్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్‌ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎనిమిది రోజులు వివిధ ప్రభుత్వాస్పత్రులకు వెళ్లి బాలింతలకు పౌష్టికాహారం ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అమితా, స్వాతి, గీతా తదితరులు పాల్గొన్నారు.



రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

వన్‌టౌన్: నగరంలోని 24వ వార్డు బుక్కావీదిలో రూ.37 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రహదారులను పూర్తిస్థాయిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. నాణ్యతతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు గోడి నర్సింహాచారి, టీడీపీ అర్బన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళాబత్తుల మూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

సీఆర్‌పీఎఫ్ జవాన్ల రక్తదానం

మహారాణిపేట: స్థానిక ప్రహ్లద కల్యాణ మండపంలో శనివారం సీఆర్‌పీఎఫ్ జవాన్లు రక్తదానం చేశారు. కేజీహెచ్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది జవాన్లు రక్తదానం చేశారు. కలెక్టర్ ప్రవీణకుమార్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల దశ నుంచే ఉన్నత భవితకు బాటలు

- జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

కంచరపాలెం : విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తుకు పాఠశాల స్థాయి నుంచే బాటలు వేసుకోవాలని, ఇందుకోసం అందుబాటులో ఉన్న ప్రతి వనరును సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణ పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ రామ్మూర్తిపంతులపేట ఉన్నత పాఠశాలను కమిషనర్ సందర్శించారు. గీతం కళాశాల విద్యార్థులు సమరత్ 16, మహేశ్వరి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఆర్పీపేట పాఠశాలకు కంప్యూటర్ తరగతి రూపొందించి వితరణ చేశారు. ఈ కంప్యూటర్ తరగతులను ప్రారంభించిన కమిషనర్ ధాతల సామాజిక స్పృహను కొనియాడారు. జీవీఎంసీ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన కంప్యూటర్ జ్ఞానాన్ని అందించాలనే తపనతో ఇక్కడ కంప్యూటర్ లాబ్‌ను ఏర్పాటు చేయడం గర్వించ దగ్గ విషయమన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఈ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతం కళాశాల ప్రిన్సిపాల్ షీలా, మహేశ్వరి యూత్ సభ్యులు, ఆర్పీపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కంప్యూటర్ తరగతి గురించి వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ హరినారాయణన్


తరగతి గది రూపొందించిన దాతలతో జీవీఎంసీ కమిషనర్, తదితరులు

- **పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీరు**

ముస్లిం తాటిచెట్లపాలెంలో 204/8 విద్యుత్తు స్తంభం సమీపాన తాగునీటి పైపులైన్ లీకై తాగునీరు వృథాగా పోతున్నది. సుమారుగా ఆరు నెలల నుంచి ఇదే పరిస్థితి. లీకైన తాగునీరు రోడ్డు మీదకు వచ్చి తరువాత డ్రైనేజీలో చేరుతున్నది. రైవాడ రిజర్వాయర్ నుంచి నగరానికి తాగునీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ లీకవ డం వల్ల ఇలాంటి పరిస్థితి ఎదురైంది. నగర వాసులు తాగేందుకు సరఫరా కావలసిన నీరు ఇక్కడ వృథాగా పోతుండడంతో కొన్ని ప్రాంతాలకు నీటి సరఫరా సామర్థ్యం తగ్గిపోతున్నది. దీనిపై జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికారులు చర్యలు తీసుకొని పైపులైన్ లీకును అరికట్టాలని కోరుతున్నాం.

- మదీనావల్లీ, ముస్లిం తాటిచెట్లపాలెం

- **హజ్ యాత్రికులకు శిక్షణ**



హజ్ యాత్రికులకు శనివారం నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెహమాన్ - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

అర్ధరాత్రి మద్యం దుకాణం తెరిచే యత్నం

అడ్డుకున్న సీపీఎం నేతలు, ఐద్వా ప్రతినిధులు, స్థానిక మహిళలు

కంచరపాలెం : కంచరపాలెం మెట్టు బస్టాప్ వద్ద రాత్రికి రాత్రి మద్యం దుకాణం తెరిచేందుకు యత్నించిన దుకాణాదారులకు ఎదురు దెబ్బ తగిలింది. మెట్టు బస్టాప్ వద్ద గతంలో ఉండే చట్నీస్ హోటల్ బిల్డింగ్‌లో దుకాణాదారుడు మద్యం దుకాణాన్ని తెరించేందుకు లారీతో సరుకు తీసుకువచ్చాడు. సరుకును అన్‌లోడ్ చేసి దుకాణంలో పెడుతుండగా విషయం తెలుసుకున్న స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసులు రంగప్రవేశం చేసి మహిళలను అదుపు చేసేందుకు సిద్ధమయ్యారు. అధిక సంఖ్యలో మహిళలు, స్థానికులు గుమిగూడడంతో బస్టాప్ పరిసరాలు గందరగోళంగా మారాయి. మద్యం దుకాణం ఇక్కడ ఏర్పాటు చేయవద్దంటూ స్థానిక మహిళలు నిరసన నినాదాలు చేశారు. నిరసనకారులకు కంచరపాలెం సీపీఎం నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ, ఐద్వా నాయకురాలు బి.పద్మ తదితరులు మద్దతును తెలిపి దుకాణం ముందు బైఠాయించారు. మద్యం దుకాణాన్ని తెరిస్తే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదని మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.


మద్యం దుకాణం ముందు నిరసన తెలుపుతున్న బొట్టా ఈశ్వరమ్మ, పద్మ, స్థానిక మహిళలు

టీడీపీ వార్డు కమిటీ సభ్యుడు కన్నుమూత

మర్రిపాలెం : టీడీపీ 40వ వార్డు కమిటీ సభ్యుడు షేక్ రెహమాన్ (32) శుక్రవారం అర్ధరాత్రి కన్నుమూశారు. కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన వైద్యం చేయించుకునేందుకు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేశారు. అంతలోనే రెహమాన్ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉన్నారు.

లాడ్జీలు, హోటళ్లలో తనిఖీలు

తాటిచెట్లపాలెం : ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిదిలో వున్న పలు లాడ్జిలు, హోటళ్లలో పోలీసులు శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలో ఇటీవల జరిగిన దోపిడీలు, వాహనాల చోరీల నేపథ్యంలో అనుమానితులను విచారించడం జరుగుతుందని తెలిపారు. హోటళ్లలో గదులు కేటాయించినపుడు కస్టమర్ల ఆధార్, గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పరిశీలించి, నకలు తీసుకోవాలని లాడ్జి, హోటళ్ల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు సీఐ ఎన్వీ ప్రభాకర్, ఎస్‌ఐలు నర్సింహరాజు, నాగేశ్వరరావు, బ్లూకోర్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



తాటిచెట్లపాలెం : అచూకీ తెలియని కుమార్తె కోసం తల్లి కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంచరపాలెం గంగన్ననగర్‌కు చెందిన సీహెచ్ మంగలక్ష్మి గత నెల 31న స్నేహితుల ఇంటికి వెళతానని చెప్పి ఇంటికి రాలేదు. తమ కుమార్తె కోసం అన్ని చోట్ల గాలించినా ప్రయోజనం లేకపోయిందని తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొంది. కంచరపాలెం హెచ్‌సీ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిటైర్డ్ ఉద్యోగులను అభినందించడం సంస్కారం

విశాఖపట్నం : ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలను సత్కరించడం చాలా గొప్ప విషయమని విశాఖపట్నం పోర్టు ట్రస్టు విశ్రాంత డిప్యూటీ చైర్మన్ వి.రొక్కం పేర్కొన్నారు.విశాఖపట్నం డాక్‌లేబర్ బోర్డు, కార్గోహ్యాండ్లింగ్ డివిజన్ విశ్రాంత అధికారులు ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో పోర్టు, డీఎల్‌బీలో వివిధ హోదాల్లో పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన డాక్టర్ కేవీ సత్యనారాయణరావు, డాక్టర్ కేవీ కె.చంద్‌లకు శనివారం కైలాసపురం శ్రమశక్తి విహార్ కల్యాణమండపంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి తన సేవా కాలం గొప్ప అనుభూతులను మిగులుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోడీఎల్‌బీ విశ్రాంత లేబర్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ భాస్కరరావు, పోర్టు ట్రాఫిక్ మేనేజర్ జి.జయదేవ్, పోర్టు సీనియర్ డిప్యూటీ సెక్రటరీ డి.భరత్‌కుమార్, సీహెచ్‌డీ సీనియర్ డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ జీఆర్వీ ప్రసాదరావు, సంఘం ప్రతినిధులు బి.రామారావు, వర్రె నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.


రిటైర్డ్ ఉద్యోగులను సత్కరిస్తున్న రొక్కం తదితరులు

పించన్ కోసం పడిగాపులు

- అధికారుల తీరుపై పింఛనుదారుల అసంతృప్తి
- తీవ్ర జాప్యం చేస్తున్నారంటూ ఆరోపణ

మర్రిపాలెం : జీవీఎంసీ పరిధి 40వ వార్డుమర్రిపాలెంలో పింఛన్లు తీసుకునేందుకు పింఛనుదారులు పడిగాపులు కాస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు జ్యోతినగర్‌లోని వార్డు కార్యాలయానికి చేరుకుంటున్నారు. అయితే పది గంటలు దాటినా యూసీడీ సిబ్బంది చేరుకోవడం లేదు. ఆ తరువాత ఎంతసేపటికో వస్తున్న సిబ్బంది వెంటనే పింఛను పంపిణీ చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని పింఛనుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంపిణీ ప్రక్రియ కూడా చాలా నెమ్మదిగా కొనసాగుతున్నదని, దీంతో క్యూలో నిల్చొని ఓపిక నశిస్తున్నదని వాపోతు న్నారు. అంతేగాకుండా రోజుకో విధానంలో పంపిణీ చేపడుతుండడంతో ఇబ్బందులకు గురవుతున్నామని పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధి కారులు స్పందించి 40వ వార్డులో పింఛను పంపిణీ విధానంపై దృష్టి సారించి, తమకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పింఛనుదారులు కోరుతున్నారు.


అధికారుల రాక కోసం క్యూలో వేచి చూస్తున్న పింఛనుదారులు

బైక్ ఢీకొని వృద్ధుడికి గాయాలు

తాటిచెట్లపాలెం : జాతీయరహదారిపై పాలిటెక్నికల్ కళాశాల సమీపంలో శనివారం రోడ్డు దాటుతుండగా మోటారుసైకిల్ ఢీకొనడంతో వృద్ధుడు గాయపడ్డాడు. శ్రీనివాసనగర్‌కు చెందిన ఎం.రాజేశ్వరరావు (65) ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న సమయంలో ఎన్ఏడీ వైపు నుంచి వస్తున్న మోటారుసైకిల్ ఢీకొంది. గాయపడిన వృద్ధుడిని ఆస్పత్రికి తరలించారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● రహదారి అధ్వానం



చినముషిడివాడ నుంచి వుడాకాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారయ్యింది. తారు రోడ్డు మొత్తం గోతులు పడింది. రోడ్డుకు ఇరువైపులా అంచులు కొట్టుకుపోయాయి. వుడా కాలనీ మలుపు వద్ద రోడ్డు మరీ దారుణంగా తయారయ్యింది. ఈ రోడ్డు నుంచి ప్రయాణించే పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనచోదకులు తరచూ రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. సైకిళ్లపై స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఎక్కువగా రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. రోడ్డును బాగు చేయాలని జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- పి. గోవిందరావు, వుడాకాలనీ

- కళకళలాడుతున్న గంటి పైరు
- వాతావరణం సహకరిస్తుండడంతో రైతుల్లో ఉత్సాహం
- ఇప్పటివరకు 75 టన్నుల వరి విత్తనాల పంపిణీ

ఆశాజనకంగా గంటి



గంటి పైరు

సబ్బవరం,రూరల్ : సకాలంలో వర్షాలు కురుస్తుండడంతో సబ్బవరం మండల రైతాంగం ఆనందంలో ఉంది. గతేడాది కంటే ఈ ఏడాది కాస్త ముందుగానే ఖరీఫ్ సాగును రైతులు ప్రారంభించారు. ప్రస్తుత వాతావరణం గంటి సాగుకు అనుకూలంగా ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఈ ఏడాది సుమారు 540 హెక్టార్లలో గంటి నాట్లు వేశారు. వాతవరణం అనుకూలించడంతో గంటి పంట ఏపుగా పెరిగి కళకళలాడుతుంది. గతేడాది కంటే ఈ ఏడాది ఒక మోస్తరుగా ఎక్కువ విస్తీర్ణంలోనే గంటి నాట్లు పడ్డాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గంటి పంట ఆశాజనకుంగా ఉండడంతో మంచి లాభాలు వస్తాయని రైతులు ఆశిస్తున్నారు. వర్షాలు ముంచుకు రాకుంటే ఖరీఫ్ పనులుకు ముందుగానే గంటి ఫలసాయం చేతికొస్తుందని రైతులు భావిస్తున్నారు. గంటి పంటతో పాటు రైతులు వేరుశనగ, పెసర, మినుము తదితర పంటలపై రైతులు దృష్టిసారించారు.

గంటికి మంచి ధర

గంటి(సజ్జ)కి మార్కెట్లో మంచి ధర లభిస్తుందని ఏవో శ్రీదేవి పేర్కొన్నారు. కిలో గంటి రూ.50 వరకూ (కుంచుడు రూ.150) పలుకుతుందన్నారు. మండలంలో ఎకరా విస్తీర్ణంలో 6 నుంచి 8 క్వింటాళ్ల వరకూ గంటి దిగుబడి వచ్చే అవకాశముందన్నారు. హైబ్రీడ్ గంటి అయితే 10 క్వింటాళ్ల వరకూ దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. అనకాపల్లిలో గంటి మార్కెటింగ్ యార్డు ఏర్పాటు చేశారని, పలు కార్పోరేట్ సంస్థలు నేరుగా గంటి కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నాయని ఏవో తెలిపారు.

వరి సాధారణ విస్తీర్ణం 1981 హెక్టార్లు

సబ్బవరం మండలంలో వరి సాధారణ విస్తీర్ణం 1981 హెక్టార్లు కాగా ఈ ఏడాది వ్యవసాయ శాఖ నుంచి 756 హెక్టార్లుకు సరిపడా 75 టన్నుల విత్తనాలను రైతులకు పంపిణీ చేశామని ఏవో తెలిపారు. ఇప్పటికే చాలామంది రైతులు నారు పోసి నాట్లు వేసేందుకు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వర్షాలు సరిపడా కురిస్తే గంటి పంట వేయని చోట వరి నాట్లు వేసే అవకాశం ఉందని ఏవో శ్రీదేవి పేర్కొన్నారు.

నష్టపరిహారం చెల్లింపునకు అంగీకారం



దహన సంస్కారాల ఖర్చు కోసం నగదు ఇస్తున్న ప్రతినిధులు

పరవాడ: సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు తోట నర్సింగరావు కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వడానికి బీహెచ్ఈఎల్ యాజమాన్యం అంగీకరించింది. రావాడ గ్రామానికి చెందిన తోట నర్సింగరావు ఫ్యాబ్రికేషన్ పనుల్లో భాగంగా 30 అడుగుల ఎత్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి శుక్రవారం రాత్రి మృతి చెందాడు. రావాడ పంచాయతీ పరిధి నాయకులు బీహెచ్ఈఎల్ కంపెనీ ప్రతినిధులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో చర్చలు జరిపారు. రూ.8.50 లక్షలు నష్టపరిహారంతో పాటు రూ.50 వేలు దహనసంస్కారాలకు ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. దహన సంస్కార ఖర్చులు నిమిత్తం రూ.50 వేలును బాధిత కుటుంబానికి అందజేశారు. మిగిలిన మొత్తాన్ని వారం రోజుల్లో అందజేస్తామని తెలిపారు. ఈ చర్చల్లో వియ్యపు చిన్న, మోటూరి సన్యాసినాయుడు, కెఎస్ఎ రామయ్యనాయుడు, కావలి అప్పలరాజు, కోన రామారావు, దాసరి రమణ తదితరులు పాల్గొన్నారు.

భద్రత ప్రమాణాలు పాటించాలని డిమాండ్

పరవాడ: సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లో భద్రతా ప్రమాణాలు పాటించాలని సీటు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సరైన భద్రత లేకపోవడం వల్లే తోట నర్సింగరావు అనే కార్మికుడు శుక్రవారం మృతి చెందాడన్నారు. 30 అడుగుల ఎత్తులో పనిచేస్తున్న కార్మికులకు భద్రత పరికరాలు సమకూర్చకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వరంగ సంస్థలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం దారుణమన్నారు. మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం అందజేయాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రమాణాలు పాటించకపోతే సీటు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

బదిలీపై 45మంది ఉపాధ్యాయుల రాక

సబ్బవరం,రూరల్ : వివిధ ప్రాంతాలు నుంచి సబ్బవరం మండలానికి బదిలీపై వచ్చిన 45 మంది ఉపాధ్యాయలు శనివారం విధుల్లో చేరారు. ఈ మేరకు స్థానిక ఎంఈవో నర్సింగరావు ఉపాధ్యాయులకు జాయినింగ్ పత్రాలు అందజేశారు. సబ్బవరం మండలంలోనే ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు బదిలీ అయిన వారు ఏడుగురు ఉన్నారని ఎంఈవో తెలిపారు

తల్లిపాల ఆవశ్యకతపై గ్రామాల్లో అవగాహన ర్యాలీలు



వాడచీపురపల్లిలో ర్యాలీలో ఎంపీపీ మాసవరపు



రావలమ్మపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పరవాడ: తల్లిపాలు తాగడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పేర్కొన్నారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా వాడచీపురపల్లి అంగన్‌వాడీ కేంద్రం 2 ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ తల్లిపాలు ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వాడచీపురపల్లి సెక్టార్ పరిధి అంగన్‌వాడీ టీచర్లు అమ్మాజీ, కనకరత్నం, లక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లంకెలపాలెంలో..

లంకెలపాలెం : ప్రతి తల్లి తమకు పుట్టిన బిడ్డకు చనుబాలు ఇవ్వాలని ఐసీడీఎస్ సీడీపీవో శ్రీగౌరి సూచించారు. జీవీఎంసీ 56వవార్డు రిధి లంకెలపాలెం రౌతు దేముడమ్మ కల్యాణమండపంలో తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో చిన్నపిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి వృద్ధి చెందుతున్నారు. అనంతరం తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాస్, సూపర్‌వైజర్ షేక్ గౌవహర్ ఉన్నీషా, సెక్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

సబ్బవరం,రూరల్ : బిడ్డలకు తల్లిపాలు శ్రేష్టమైనవని మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు అన్నారు. పైడివాడ, అంతకాపల్లి గ్రామాల్లో శనివారం తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముత్యాలనాయుడు మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం అన్నారు. పైడివాడలో సూపర్‌వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ బిడ్డ జన్మించిన గంటలోపు తల్లి ముర్రుపాలు ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన గ్యాస్ కిట్లును పంపిణీ చేశారు. అనంతరం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మీనాయుడు, సర్పంచ్‌లు దాసరి వెంకటరమణ, చొక్కాకుల గోవింద, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బులు పంపిణీ



బల్బులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

సబ్బవరం,రూరల్ : ఆర్ఈసీఎస్ సంస్థ సమకూర్చిన ఎల్ఈడీ బల్బులను మలునాయుడుపాలెం గ్రామ సర్పంచ్ గండి వెంకటరమణమ్మ శనివారం వినియోగదారులుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎల్ఈడీ బల్బులు వల్ల విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గండి దేముడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రహదారులు జలమయం



సాయిమాధవనగర్‌లో నిలిచిన నీరు

వేపగుంట : వేపగుంట, నాయుడుతోట పరిసరాల్లో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. నాయుడుతోట నుంచి సాయిమాధవనగర్ వెళ్లే రహదారిపై వర్షపు నీరు నిలిచిపోయింది. అదేవిధంగా శంకర్ పౌండేషన్ నుంచి ప్రహ్లాదపురం వెళ్లే రహదారిలో సాయిబాబా గుడి వెనుక భాగంలో కూడా నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం ఎండ తీవ్రతతో ఇబ్బంది పడిన ప్రజలు మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఊరట చెందారు.

పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలి : కరుణకుమారి



మాట్లాడుతున్న ఎంపీడీవో కరుణకుమారి

పరవాడ: పారిశుధ్య నిర్వహణకు అధికారులు ప్రాధాన్యమివ్వాలని ఎంపీడీవో కె.కరుణకుమారి సూచించారు. 'మన గ్రామం - మన విశాఖ'లో భాగంగా పరవాడ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు స్థల పరిశీలన పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని తాగునీటి వనరుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. అనంతరం ఆమె శాఖల వారీగా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, పంచాయతీ విస్తరణాధికారి వి.హేమసుందరరావు, ఎంఈవో సునీత, స్థానిక నాయకులు పైలా రామచంద్రరావు, పైలా రమణబాబు, పోతల అప్పలనాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

• ఆర్టీసీ బస్సులు నిర్ధేశిత సమయం పాటించాలి

నగరం నుంచి సింహాచలం, పెందుర్తి, కొత్తవలస ప్రాంతాలకు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు సమయాన్ని పాటించాలి. నిర్ధేశించిన సమయానికి కొద్ది నిమిషాల ముందుకాని, ఆలస్యంగా గాని స్టాపులకు చేరుతున్నాయి. సకాలంలో బస్టాపునకు చేరుకున్న ప్రయాణికులు దీనివల్ల కొంత అసహనానికి గురవుతున్నారు. బస్సులు నిర్ధేశిత సమయానికి ముందుగా వచ్చి వెళ్లిపోవడం వల్ల వాటికి చేరుకోలేక పోతున్నారు. ఆలస్యంగా రావడం వల్ల అప్పటివరకు వేచి ఉండాల్సి వస్తున్నది. 28, 6ఎ, రూట్ సర్వీసుల్లో కొన్నింటి పరిస్థితి ఇలా ఉంది. ఆర్టీసీ అధికారులు దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకొని సమయాలను ఖచ్చితంగా పాటించేలా సిబ్బందికి ఆదేశించాలని కోరుతున్నాం.

-కె.సునీత, సుసర్లకాలనీ

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413



కంప్యూటర్ తరగతి గురించి వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ హరినారాయణన్

పాఠశాల దశ నుంచే
ఉన్నత భవితకు బాటలు

కంచరపాలెం : విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తుకు పాఠశాల స్థాయి నుంచే బాటలు వేసుకోవాలని, ఇందుకోసం అందుబాటులో ఉన్న ప్రతి వనరును సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణ పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ రామ్మూర్తిపంతులపేట ఉన్నత పాఠశాలను కమిషనర్ సందర్శించారు. గీతం కళాశాల విద్యార్థులు సమరత్ 16, మహేశ్వరి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఆర్పీపేట పాఠశాలకు కంప్యూటర్ తరగతి రూపొందించి వితరణ చేశారు. ఈ కంప్యూటర్ తరగతులను ప్రారంభించిన కమిషనర్ ధాతల సామాజిక స్ఫృహను కొనియాడారు. జీవీఎంసీ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన కంప్యూటర్ జ్ఞానాన్ని అందించాలనే తపనతో ఇక్కడ కంప్యూటర్ లాబ్‌ను ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఈ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీతం కళాశాల ప్రిన్సిపాల్ షీలా, ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నిరసన


గోపాలపట్నంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు


మల్కాపురం సీఐ కేశవరావుకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు


కంచరపాలెం మెట్టు వద్ద జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

గోపాలపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలంటూ ప్రతిపక్షనేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పశ్చిమ నియోజకవర్గ పరిధి 66, 67, 68 వార్డుల టీడీపీ నేతలు శనివారం నిరసన ర్యాలీలు చేపట్టారు. టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు వీఎస్ఎన్ మూర్తియాదవ్ ఆధ్వర్యంలో వార్డు టీడీపీ నేతలు నల్లబ్యాడ్జీలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మూర్తియాదవ్ మాట్లాడుతూ ఫ్యాక్షనిస్టు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన జగన్ సాక్ష్యాత్తు ముఖ్యమంత్రినే కాల్చేయాలని చెప్పడం ప్రతిపక్షనేత రౌడీయిజానికి నిదర్శనమని అన్నారు. ప్రతిపక్ష నేత స్థానంలో ఉన్నాననే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా వీధి రౌడీలా జగన్ ప్రవర్తించడం రాష్ట్ర ప్రజలు సైతం విస్మయానికి గురవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిలో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక నేతలు ఎన్.సత్తిరాజు, మరడ ప్రదీప్, పి.మంగలక్ష్మి ,కనకుమార్, ఒ.విజయ, బి.ఉమ, బి.కాసులమ్మ, గౌరీ, మూర్తిపట్నాయక్, శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం సీఐకు ఫిర్యాదు

మల్కాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని నడిరోడ్డుపై కాల్చి చంపాలని ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మల్కాపురం పోలీసు సీఐ కేశవరావుకు విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పెంటకోట అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో 48వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కొరిబిల్లి రాము, వార్డు ప్రధాన కార్యదర్శి జయశంకర్, నాయకులు చిన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మల్కాపురం ప్రధాన కూడలిలో టీడీపీ సీనియర్ నాయకుడు శీరం పైడిరాజు ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 49వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి సోమేష్ పాల్గొన్నారు.

శ్రీహరిపురం ప్రాంతంలో..

శ్రీహరిపురం: నంద్యాల ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా 46, 47 వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు జగన్ దిష్టబొమ్మను తగలబెట్టారు. ఈ సందర్భంగా 46వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వాఖ్యాలు చాలా బాధకరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ వార్డు టీడీపీ అధ్యక్షుడు వంశీకిషోర్, ప్రధానకార్యదర్శి రేవల సత్యనారాయణ, నాయకులు కోలాటి శంకర్‌రావు, పూడి భాస్కరరావు, ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్తపల్లి ప్రభావతి పాల్గొన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం

ఆర్పీపేట: ప్రతిపక్ష నాయకుడు జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై చేసిన తీవ్రమైన వ్యాఖ్యల పట్ల 43వ వార్డు టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కంచరపాలెం మెట్టు వద్ద శనివారం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదర్శంగా ఉండి ప్రజల సమస్యలను ప్రశ్నించాల్సిన నాయకుడు చంద్రబాబుపై ఈవిధంగా దురుసుగా మాట్లాడడం ఆయన అవగాహనారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ .కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు శరగడం రాజశేఖర్, మళ్ల శంకర్రావు, కాంద్రేగుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలపై ఖండన

ఎన్ఏడీ జంక్షన్: అధికార దాహంతో విచక్షణ కోల్పోయి ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతున్నారని 42వ వార్డు టీడీపీ నాయకులు అన్నారు. వార్డు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనే హోదాను కూడా మరిచిపోయి ప్రతిపక్ష నేత జగన్ చేస్తున్న వార్తలను ఖండిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష నేతగా హుందాగా ఉండాల్సింది పోయి నోటికివచ్చినట్టు జగన్ మాట్లాడటం తగదని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు తమ మాటతీరును మార్చుకోవాలని అన్నారు.కార్యక్రమంలో వార్డు టీడీపీ కార్యదర్శి బలభద్రరాజు, సాంబశివరావు,శ్రీను, మహిపతిరావు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తమ మాటతీరును మార్చుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు బోగినేని సుబ్బారావు చైదరి ఓ ప్రకటలో కోరారు. బహిరంగ సభల్లో నోటికి వచ్చినట్టు ఓ సీఎంపై మాటలు అనడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

షిప్‌యార్డు ఎన్నికల్లో పులి ప్యానెల్ విజయం

మల్కాపురం: షిప్‌యార్డు ఎస్సీ, ఎస్టీ ఎన్నికలలో పులి ప్యానల్ అభ్యర్థులు ప్రత్యర్ధి గులాబీ ప్యానల్ అభ్యర్థులపై విజయం సాధించారు. ఈ ఎన్నికలు ఎప్పుడో జరగాల్సి ఉండగా వివిధ కారణల వలన వాయిదా పడుతూ వచ్చాయి. అయితే ఎట్టకేలకు శనివారం షిప్‌యార్డు అదికారులు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో మొత్తం 430 ఓట్లు పోలవ్వగా, పులి ప్యానల్‌కు 219, గులాబీ ప్యానల్‌కు 205 ఓట్లు వచ్చాయి. ఆరు చెల్లని ఓట్లుగా గుర్తించారు. దీంతో పులి ప్యానల్ 14 ఓట్ల మోజర్టీతో విజయం సాధించింది. పులి ప్యానల్‌లో గౌరవాధ్యక్షులుగా ఎం.చిన్నారావు (అకౌంట్స్ విబాగం), అధ్యక్షులుగా ఎం.తిరుపతిరావు (సెక్యూరిటీ విబాగం), ప్రధాన కార్యదర్శిగా ఎస్.చంటిబాబు(ప్రీప్యాబ్రికేషన్ విభాగం), డిప్యూటీ సెక్రటరీగా రాజాన అప్పారావు(ఫైర్‌సర్వీస్ విభాగం), ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.చిన్నయ్యసూరి(వెల్డింగ్ విభాగం), అడిషనల్ సెక్రటరీగా పి.మోహన్‌రావు(సేఫ్టీ విభాగం), జాయింట్ సెక్రటరీలుగా ఎం. వెంకట్రావు (ప్లంబింగ్ విభాగం), డి.చిట్టిబాబు (ప్రీ ఫ్యాబ్రికేషన్ విభాగం), కోశాధికారిగా ఎం.వరప్రసాద్ (ప్రీ ఫ్యాబ్రికేషన్ విభాగం); వైస్‌ప్రెసిడెంట్‌గా ఆర్.మహలక్ష్మి (మెయింటినెన్స్ విభాగం), ఎడ్యుకేషన్ ప్రతినిదిగా బి.రాజా రమేష్(డ్రాయింగ్ విభాగం) అభ్యర్థులు గెలుపొందారు.

మెయిన్ గేటు వద్ద సంబరాలు

పులి ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించిన వెంటనే షిప్‌యార్డు మెయిన్ గేటు వద్ద సంబరాలు నిర్వహించారు. ఒకరినొకరు శుబాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం ఇక్కడ నుంచి సింధియా న్యూకాలనీ గేటు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఉద్యోగులతో సమావేశమయ్యారు.

ఐఎన్‌సీయూకు గుర్తింపుపత్రాలు అందజేత

మల్కాపురం: ఇండియన్ నేవల్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్(డాక్‌యార్డు) నూతన కార్యవర్గం సర్వసభ సమావేశం శనివారం డాక్‌యార్డు విజయనగరం గేటు వద్ద జరిగింది. ఈనెల మూడున జరిగిన ఎన్నికలో చక్రం ప్యానల్ విజయం సాధించింది. అయితే దీనికి సంబంధించి ఎన్నికైన కమిటీ ప్రతినిదులకు ఎన్నికల కమిటీ చైర్మన్ చెల్లా దొరయ్యె గుర్తింపుపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా సభకు అధ్యక్షత వహించిన ఇంటక్ నాయకులు లక్ష్మినారాయణ గెలుపొందిన అభ్యర్థులను సభకు పరిచయం చేశారు.

యూనియన్ గౌరవాధ్యక్షులుగా జాతీయ ఇంటక్ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డిని ఎన్నుకున్నట్టు తెలిపారు. అధ్యక్షులుగా మాసా ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శిగా బవనం శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా ఐ వీ శంకర్‌రావుతోపాటు 20 మంది కమీటీ ప్రతినిధులుగా ఎన్నికయ్యారు. ఈ తరుణంలోనే ప్రదాన కార్యదర్శి, కోశాధికారిల నివేదకలను సభలో ఉంచారు. అనంతరం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తమను గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్‌యార్డ్ ఉద్యోగిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

గోపాలపట్నం: స్థానిక కుమారి కల్యాణ మండపం సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న మజ్జి త్రినాథ్ డాక్‌యార్డ్‌లోని ఎస్‌బీసీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే విధులకు హాజరయ్యేందుకు త్రినాథ్ తన ద్విచక్రవాహనంపై గోపాలపట్నం బంక్ నుంచి ఇందిరానగర్ కొండవాలు మీదుగా గల బైపాస్ రహదారిలో శనివారం ఉదయం 8 గంటల సమయంలో వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు త్రినాథ్ వాహనాన్ని ఆపి దాడికి దిగారు. ఇంతలో పరిసర ప్రాంతాల్లో గల స్థానికులు గుమికూడగా దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు అదే సమయంలో మరొక గుర్తుతెలియని వ్యక్తి వాహనంపై పరారయ్యారు. కాగా కంచరపాలెం ప్రాంతానికి చెందిన పరిచయస్థులతో స్థలవివాదాలు నడుస్తున్నాయని వారే తనపై దాడిచేయించి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ త్రినాథ్ గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు సీఐ వైకుంఠరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్ఐ తమ్మినాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

నైపుణ్య పెంపు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

పారిశ్రామిక ప్రాంతంలో వృత్తి నైపుణ్య శిక్షణకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఇక్కడున్న ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో వివిధ ట్రేడులలో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు. వెల్డర్, గ్రైండర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, ఏసీ మెకానిక్, టీవీ మెకానిక్ వంటి ట్రేడులలో పనిచేస్తున్నారు. మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

పిట్ట రెడ్డి, సిద్ధేశ్వరం

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక టౌన్: ప్రతిపక్ష నేత జగన్ వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రిపై అనుచిత వాఖ్యలు చేసినందుకుగాను శనివారం గాజువాకలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగే హక్కు జగన్‌కు లేదన్నారు. జగన్ చేసిన వాఖ్యలకు జైలుకు పంపాలన్నారు. ముఖ్యమంత్రిపై అనుచిత వాఖ్యలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, పప్పు రాజారావు, పప్పు శంకరరావు, దొడ్డి రమణ, గొపిశెట్టి గోపి, పిల్లల మోహన్‌రావు, దొమ్మేటి పెరుమాళ్లు, కె.వి.స్వామి, సింగూరు అనంత్, సుజాత, గవర రోహిణి, మంత్రి సుజాత, దొడ్డి సత్యారావు పాల్గొన్నారు.

టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

ఉక్కుటౌన్‌షిప్: సీఎం చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్టీల్‌ప్లాంట్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు ఆధ్వర్యంలో శనివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈడీ(వర్క్స్) కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు చీపురుపట్టి నిరసన తెలిపారు. లేనిపోని మాటలాడితే శ్రామికవర్గం చూస్తు ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మాల నర్సింగరావు, కరణం సత్యారావు, వర్రె రాంబాబు, నంబారు దేముడు, నాగరాజు, వర్రె అప్పారావు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పల్లా


ఆలయంలో పూజలు చేస్తున్న టీడీపీ నేతలు

'మతిస్థిమితం లేని మాటలు'

పెదగంట్యాడ: ముఖ్యమంత్రిపై జగన్ చేసిన వ్యాఖ్యలు మతిస్థిమితం లేని వ్యక్తి మాటలను తలపిస్తున్నాయని స్థానిక టీడీపీ నేతలు ఆరోపించారు. జగన్‌కు జ్ఞానోదయం కలగాలంటూ అభయాంజనేయ ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో నమ్మి సింహాద్రి, రొంగళి రమేశ్, కర్రి ప్రకాష్, బొడ్డు కృష్ణ, సింహాచలం, ఆనంద్, కాశి తదితరులు వున్నారు.

సీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న ఉక్కు అధికారుల సంఘం సభ్యులు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ అధికారుల సంఘం (సీ) నూతన కార్యవర్గం శనివారం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడిగా బి.రంగనాథ్ , ప్రధాన కార్యదర్శిగా కాటం ఎస్.ఎస్.చంద్రరావు, ఉపాధ్యక్షుడిగా హర్భజన్‌సింగ్, సంయుక్త కార్యదర్శిగా కె.వి.డి.ప్రసాద్, కోశాధికారిగా లీలా శ్రీనివాస్‌తోపాటు 32 మంది జోనల్ ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించారు. కేవీఆర్ రెడ్డి, ఎస్.సాంబశివరావును కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.కె.గార్గ్, పరమట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'జగన్ వ్యాఖ్యలను భూతద్దంతో చూడొద్దు'

పెదగంట్యాడ: స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు మార్టుపూడి పరదేశి మాట్లాడుతూ జగన్ వ్యాఖ్యలను టీడీపీ నేతలు భూతద్దంతో చూస్తున్నారని అన్నారు. సమావేశంలో సాధూరెడ్డి, సంపంగి ఈశ్వరరావు, పల్లా పెంటారావు, కాకకినాడ పెంటారావు, రాములు, పెంటయ్య పాల్గొన్నారు.

'పట్టాలలో షరతులు తొలగించాలి'

గాజువాక టౌన్: గాజువాక భూ బాధితులకు ఇచ్చిన పట్టాలలో షరతులను తొలగించాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి బి.గంగారామ్ డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయంలో శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెల్లని పట్టా ప్రజలకు ఇచ్చి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కమిటీ సభ్యులు జి.సుబ్బారావు, నాయకులు ఎం.రాంబాబు, కె.కిరీటం, కె.సంతోషం, కెవి.రమణ తదితరులు పాల్గొన్నారు.

తారు డ్రమ్ములు స్వాధీనం

గాజువాక టౌన్: శ్రీనగర్ బ్రిడ్జి వద్ద ఓ ప్రైవేటు గోదాములో 18 తారు డ్రమ్ములు, 10 డబ్బాల మిథనాల్ ఆయిల్ అనధికారికంగా నిల్వ ఉన్నట్టు విజిలెన్స్‌కు సమాచారం అందింది. దీంతో శనివారం రాత్రి విజిలెన్స్ డీఎస్పీ సీఎం నాయుడు, ఏఎస్‌వో భీమశంకర్ తమ బృందాలతో అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఆ డ్రమ్ములు అనధికారికంగా ఎవరు నిల్వ ఉంచారు అనే విషయమై విజిలెన్స్ డీఎస్పీ ఆరా తీస్తున్నారు. ఆదివారం ఉదయం పూర్తి స్థాయిలో తనిఖీ చేస్తామని ఏఎస్‌వో భీమశంకర్ తెలిపారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

పెదగంట్యాడ: బీసీ రోడ్డు బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో శనివారం రాఖీ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాక వర్తకసంఘం నాయకుడు తిప్పల చినఅప్పారావుకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టారు. కార్యక్రమంలో మణి, భవాని, రామలక్ష్మి, సింధు, రమ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలతకు అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు


శ్రీలతకు నివాళులర్పిస్తున్న సీఎండీ మధుసూదన్

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ సతీమణి, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు డి.శ్రీలత అంత్యక్రియలు శనివారం స్టీల్‌ప్లాంట్ శ్మశానవాటికలో నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, నాయకులు జి.బోసుబాబు, జె.రామకృష్ణ, గంధం వెంకటరావు, నీరుకొండ రామచంద్రరావు, బి.వెంకటరావు, యేల్లేటి శ్రీనివాసరావు, విళ్లా రామ్మోహన్‌కుమార్, గంగవరం గోపి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.జె.స్టాలిన్, పలువురు రాజకీయ నాయకులు, ఉక్కు అధికారులు, ఉద్యోగులు నివాళులర్పించారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభం

గాజువాక టౌన్: విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో గాజువాకలో ఏర్పాటు చేసిన బుక్‌హౌస్‌ను శనివారం సౌత్ ఏసీపీ రామ్మోహనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానమని, పుస్తక పఠనంతో ఎంతో జ్ఞానం సంపాదించవచ్చన్నారు. కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన ప్రతినిధులు పాల్గొన్నారు.

'రాహుల్‌గాంధీపై దాడి సరికాదు'

గాజువాక టౌన్: గుజరాత్‌లో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై జరిగిన రాళ్ల దాడికి నిరసనగా గాజువాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో నాయకులపై ఇటువంటి దాడులు చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెర్రిపోతుల ముత్యాలు, ఉరుకూటి బాబురావు, మంత్రి మూర్తి, ఆలీ, ఉరుకూటి అప్పలనాయుడు, దేముడు, నీరుకొండ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

'పరిశ్రమ స్థలాలను నిర్వాసితులకు ఇచ్చేయాలి'

అక్కిరెడ్డిపాలెం: మూతపడిన జింక్ పరిశ్రమ స్థలాలను నిర్వాసితులకు పంపిణీ చేయకపోతే ఆందోళన చేపడతామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరసింగరావు హెచ్చరించారు. జింక్ భూముల విషయమై మిందిలో శనివారం జరిగిననిర్వాసితుల సమావేశానికి నరసింగరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులకు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత ఈటి శ్రీరాములు మాట్లాడుతూ జింక్ పరిశ్రమ నిర్వాసితులకు న్యాయం చేసెందుకు ఈ నెల 18 న జింక్ గేటు వద్ద నిర్వహించే ధర్నాను పార్టీలకు అతీతంగా విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు సమావేశంలో సి.పి.ఎం నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, ఎం.సి.పి.ఐ నాయకులు రెడ్డిపల్లి నానాజిరావు, అప్పలరాజు, సీతారాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరసింగరావు

భెల్-హెచ్‌పీవీపీ గుర్తింపు సంఘం జంబో కార్యవర్గం

అక్కిరెడ్డిపాలెం: ఈ ఏడాది జూన్ 17న జరిగిన గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన భెల్ హెచ్‌పీవీపీ నేషనల్ ఎంప్లాయిస్ యూనియన్(ప్రొగ్రెసివ్ ఫ్రంట్) పూర్తిస్థాయి కార్యవర్గ జాబితాను శనివారం విడుదల చేశారు. గుర్తింపు యూనియన్‌లో వున్న అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ 76 మందితో జంబో కార్యవర్గ జాబితాను ప్రకటించారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా జి.సంజీవరెడ్డి, ఉప గౌరవ అధ్యక్షుడిగా రాజశేఖర్, అధ్యక్షుడిగా అలమండ వెంకటేశ్వరరావు, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.ఎస్.ఎన్.రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొల్లి దేముడు, ప్రధాన కార్యదర్శిగా ఉరుకూటి బాబూరావు, ఉపాధ్యక్షులుగా ఎం.ఆదినారాయణదొర, వి.అచ్చిలినాయుడుతోపాటు మరో 13మందిని, అదనపు ప్రధాన కార్యదర్శులుగా ఎ.వెంకటరావు, ఎం.వెంకటేశ్వరరావు, ఉప ప్రధాన కార్యదర్శులుగా ఐదుగురిని, కార్యనిర్వాహక కార్యదర్శులుగా 15 మందిని, సహాయ కార్యదర్శులుగా 15 మందిని, సంయుక్త కార్యదర్శులుగా 13 మందిని, ప్రచార కార్యదర్శులుగా తొట ప్రకాశ్‌తోపాటు మరో ఐదుగురు, కోశాధికారిగా జె.శ్రీనివాసరావులు నియమితులయ్యారు. ఈ నూతన కార్యవర్గం.. కార్మిక సంక్షేమంతోపాటు కర్మాగార అభివృద్ధికి కృషి చేస్తుందని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

సినిమా గైడ్

కన్య స్ర్కీన్ 1: ఫిదా;
స్ర్కీన్-2: నిన్ను కోరి
శ్రీకన్య స్ర్కీన్-3: ఫిదా;
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నిన్ను కోరి; **లక్ష్మీకాంత్:** గౌతమ్ నందా
మోహిని(70ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (35 ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (మినీ): మాయామాల్
అరుణ(పెదగంట్యాడ): గౌతమ్ నందా
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): గౌతమ్ నందా
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): గౌతమ్ నందా
ఎస్‌టీబీఎల్ స్ర్కీన్1: గౌతమ్ నందా (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్ర్కీన్2:** ఫిదా;
స్ర్కీన్3: గౌతమ్ నందా(11.00, 6.30) నిన్నుకోరి (2.15, 9.45)

ఆంధ్రజ్యోతి విశాఖ తూర్పు

5

విశాఖ సిటీ। ఆదివారం 6 ఆగస్టు 2017

ఎంవీపీ కాలనీ । ఆరిలోవ । ఏయూ క్యాంపస్। ఆశీల్‌మెట్ట। బీచ్‌రోడ్

మద్దిలపాలెం । పెదవాల్తేరు । చినవాల్తేరు । విశాలాక్షినగర్ । వెంకోజీపాలెం। రామ్‌నగర్। సిరిపురం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742	ఆరిలోవ	9247894287
వెంకోజీపాలెం	7794831614	విశాలాక్షినగర్	9246778829
బీచ్ రోడ్డు	9393394747	రామ్‌నగర్	8341632746
పెదవాల్తేరు	8341850044	ఆశీల్‌మెట్ట	9394123457
		సిరిపురం	9705295939
		మద్దిలపాలెం	9704995599

అర్హులందరికీ పట్టాల పంపిణీ : ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ: ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న వారికి వందగజాల వరకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పట్టాలను నియోజకవర్గంలో అర్హులందరికీ అందజేశామని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తెలిపారు. ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేకంగా జారీ చేసిన 296 జీవో నిబంధనల మేరకు పట్టాలు రూపొందించి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇటీవల గాజువాక స్టీల్‌ప్లాంట్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులు మీదుగా పట్టాలు అందుకోని వారికి శనివారం ఎమ్మెల్యే అందజేశారు. రెండోవార్డు గీతాభవన్‌లో ఇందుకోసం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో ప్రతి ఒక్క లబ్ధిదారు రూ.40 లక్షల ఆస్తిపరులయ్యారని అన్నారు. ప్రభుత్వం 118 జీవో కూడా విడుదల చేసిందని, కేబినెట్ సమావేశం అనంతరం ఎంతమేర ధర వసూలుచేసి మిగిలిన స్థలాలను క్రమబద్ధీకరించాలన్నది నిర్ణయించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. నిరుపేదల ఇంటి కలను నెరవేర్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో చినగదిలి మండల రెవెన్యూ సిబ్బంది సత్యనారాయణ, లోకేష్, పార్టీ నాయకులు మజ్జి రమణి, పేపర్‌నాయుడు, మాజీ కార్పొరేటర్లు నల్లూరి భాస్కరరావు, ఒమ్మి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.


పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

కాలువల నిర్మాణం సత్వరం పూర్తిచేయాలి


కాలువల నిర్మాణాలపై అధికారులతో చర్చిస్తున్న కమిషనర్ హరినారాయణన్

వెంకోజీపాలెం: జీవీఎంసీ జోన్-2 పరిధిలోని కాలువల నిర్మాణం వేగవంతం చేసి సత్వరం పూర్తి చేయాలని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. కాలువల నిర్మాణంలో జాప్యం కారణంగా స్థానికుల పడుతున్న ఇబ్బందులను ఇటీవల 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తేవడంతో స్పందించిన ఆయన శనివారం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మద్దిలపాలెం నుంచి వెంకోజీపాలెం వరకు నిర్మాణంలో ఉన్న కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారులు సక్రమంగా నిర్వహించేందుకు, మరుగు, వర్షం నీరు ప్రవహించడానికి వీలుగా కాలువల నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా పెట్రోల్ బంక్, మిట్ బిషి కంపెనీలకు చెందిన ఆక్రమణలను తొలగించి రహదారి సౌకర్యం, కాలువ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. గ్రీన్ బెల్టుకు అవరోధంగా లేకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలను నాటాలని సూచించారు. కాలువ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ నల్లనయ్య, డీఈ పద్మావతి, ఏసీపీ వెంకటేశ్వరరావు, డీఈ కుమార్, ఎస్ఎస్ చిరంజీవి, 9వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ పాటించకుంటే రైతులపై చర్యలు

మార్కెటింగ్ శాఖ ఏడీ హెచ్చరిక

ఎంవీపీ కాలనీ: క్రమశిక్షణ పాటించకుంటే రైతులపై చర్యలు తప్పవని మార్కెటింగ్ ఏడీ హెచ్చరించారు. స్టాల్స్ ఉన్నప్పటికీ కింద కూరగాయలు పోసి అమ్ముతున్న ముగ్గురురైతులను శనివారం ప్రశ్నించారు. వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో కొద్దిరోజులు వ్యాపారం చేయవద్దని హెచ్చరించారు.

కొబ్బరి రైతులపై ఫిర్యాదు

వరలక్ష్మీ వ్రతాన్ని దృష్టిలో పెటుకుని గురువారం కొబ్బరి రైతులు బజార్ ధరకు కాకుండా అధిక ధరకు (బోర్డు ధర రూ.15 ఉంటే రూ.20 అమ్మారని) కొబ్బరి కాయలు విక్రయించడంపై పాతడెయిరీ ఫారానికి చెందిన వినియోగదారుడు ఒకరు ఎస్టేట్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈఓ రైతును ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో మార్కెటింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో ఏడీ విచారణ జరిపి సదరు రైతుపై చర్యలు తీసుకున్నారు.

అతిథి గృహానికి మరమ్మతులు


మరమ్మతులు చేపడుతున్న కూలీలు

విశాలాక్షినగర్: బీచ్ రోడ్డులో జోడుగుళ్లపాలెంవద్ద ఉన్న అటవీ శాఖ అతిథి గృహానికి ఆ శాఖ అధికారులు మరమ్మతులు ప్రారంభించారు. పదేళ్ల క్రితం వరకు అటవీ, ఇతర శాఖల వీవీఐపీలు, వీఐపీలు వచ్చినప్పుడు చక్కని ఆతిథ్యం ఇచ్చిన అతిథి గృహం ప్రస్తుతం మందుబాబులకు అడ్డాగా, అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారడాన్ని వెల్లడిస్తూ 'దెయ్యాల కొంపలా అతిథి గృహం' అన్న శీర్షికతో ఈనెల ఒకటిన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. భవనం చుట్టూ ఉన్న తుప్పలను తొలగించి భవనానికి మరమ్మతులు చేయించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తుప్పలు తొలగించే పనులు, చిన్నచిన్న మరమ్మతులు చేస్తున్నారు. భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు జరిపించి హంగులు కల్పిస్తే ఆహ్లాదకరమైన ప్రాంతంలో అధికారులకు మంచి ఆతిథ్యం ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది.

ఏయూ స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీకి ఆంధ్రాబ్యాంక్ విరాళం


ఉపకులపతికి చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ సమావేశ మందిరానికి ఆంధ్రాబ్యాంక్ లక్ష రూపాయలు విరాళంగా అందజేసింది. శనివారం సాయంత్రం ఉపకులపతి జి.నాగేశ్వరరావు సమక్షంలో ఆంధ్రాబ్యాంక్ వర్సిటీ క్యాంపస్ చీఫ్ మేనేజర్ ఎన్.పాండు రంగారావు, ఏజీఎం ఎ.జి.వి.బాబూజీలు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో వీసీకి అందజేశారు. అనంతరం బ్యాంకు అధికారులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయానికి అవసరమైన ఆర్థిక సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ డైరెక్టర్ మురళీకృష్ణ, బసవయ్య, పి.శ్యామల, వి.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

జూలో వెటర్నరీ విద్యార్థుల క్షేత్ర పర్యటన


పలు అంశాలు వివరిస్తున్న జూ వైద్యుడు శ్రీనివాస్

ఆరిలోవ: గన్నవరంలోని వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ 2012 బ్యాచ్ విద్యార్థులు 40 మంది వారం రోజుల క్షేత్ర పర్యటనలో భాగంగా ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలను సందర్శించారు. ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా వచ్చిన వీరికి శనివారం జూ వైద్యుడు శ్రీనివాస్ పలు అంశాలు వివరించారు. పలు జంతువుల ఆవాసాలు, సంచరించే విధానం, వాటి ప్రవర్తన, ఆహారం తదితర అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యంగా చిరుతల సంచారం, ఆహారం సేకరించే విధానం, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో సంచరించే జంతువుల వివరాలను తెలియజేశారు. విద్యార్థులు జూలోని పలు మోటులను సందర్శించి జంతువల ప్రవర్తనను స్వయంగా గమనించారు. వచ్చే గురువారం వరకు వీరు జూలో ఉండి పలు అంశాలను తెలుసుకోనున్నారని అధికారులు తెలిపారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'లో మెరుగైన స్థానం సాధించాలి : కమిషనర్

ఆశీల్‌మెట్ట: 'స్వచ్ఛ సర్వేక్షణ్-2018'లో విశాఖ నగరం మరింత మెరుగైన స్థానం సాధించాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ సూచించారు. జీవీఎంసీ సమావేశ మందిరంలో శనివారం ఈ అంశంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది సమయపాలనతోపాటు నిబద్ధతతో విధులు నిర్వహిస్తే లక్ష్యం సాధించవచ్చునని చెప్పారు. పారిశుధ్య కార్మికులు సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. గత ఏడాది మూడో స్థానం సాధించడం అందరి సమష్టి కృషి ఫలితమని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలి

పెదవాల్తేరు: ఎంఆర్ టీకాలను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని జీవీఎంసీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రవిసిద్ధార్థ అన్నారు. పెదజాలరిపేటలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శనివారం టీకాల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవిసిద్ధార్థ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని సూచించారు. టీకాల వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి మీజిల్స్ వంటి సమస్యలకు దూరమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విభాగం ప్రతినిధి లక్ష్మీనీరజ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంవీపీ రైతుబజార్‌లో రక్షాబంధన్ కార్యక్రమం


రక్షాబంధన్‌లు కడుతున్న బ్రహ్మకుమారీస్‌లు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీకాలనీ రైతుబజార్‌లో శనివారం ఉదయం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులు పలువురు రక్షాబంధన్ ప్రత్యేకతను వినియోగదారులకు, రైతులకు వివరించి అవగాహన కల్పించారు. అందరికీ రక్షాబంధనాలను కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ అధికారి లింగమూర్తి, సహాయకుడు ప్రతాప్, సత్యకుమార్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కింగ్‌జార్జి ఆసుపత్రికి స్ట్రెచర్ ట్రాలీలు,వీల్‌చైర్లు వితరణ


అర్జున్‌కు వీల్‌చైర్లు అందిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వర, ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ఆధ్వర్యంలో కేజీహెచ్ అత్యవసర విభాగానికి స్టెయిన్‌లెస్ స్టీల్ స్ట్రెచర్ ట్రాలీలు, వీల్‌చైర్లు అందజేశారు. ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బొంతారామకృష్ణారావు, అన్నపూర్ణ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వృద్ధరోగుల సహాయార్థం రూ.35 వేల విలువగల వీటిని కేజీహెచ్ సూపరింటెండెంట్ జి.అర్జున్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి కె.వి.ప్రసాదరావు, వైద్యులు శాస్త్రి, సాధన, సూర్యకుమారి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

పెరిగిన ఆగాకర, తగ్గిన క్యాబేజీ ధర

ఈ వారం మార్కెట్ సమీక్ష





జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ వద్ద ఉన్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో ఈ వారం విక్రయించిన కూరగాయల్లో ఆగాకర ధర నింగిని తాకింది. కోల్‌కతా నుంచి ఈ సరుకు దిగుమతి అవుతున్నది. గత కొద్ది రోజులుగా ఆయా ప్రాంతాల నుంచి ఈ సరుకు అంతంత మాత్రంగానే దిగుమతి అ వుతున్నది. ప్రత్యామ్నాయంగా రాజమండ్రి సరుకు దిగుమతికి ప్రాధాన్యమి నిస్తున్నారు. రాజమండ్రి నుంచి ఇతర ప్రాంతాలకు ఈ సరుకు దిగుమతి కావడంతో కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు కేవలం 30 కిలోలు పట్టే 20 బస్తాల సరుకును రైతులు తరలించారు. వాస్తవానికి కనీసం రెండు వేల కిలోల సరుకు అవసరం అవుతుంది. అందుకు భిన్నంగా ఆరొందల కిలోలు మాత్రమే రైతులు తరలించడంతో వేలం పాటల మధ్య పోటీ ఏర్పడింది. దీంతో పది కిలోల ధర 1100 రూపాయలుగా పలికింది. కర్ణాటకతో పాటు బెంగళూరు, హుబ్లీ తదితర ప్రాంతాల నుంచి క్యాబేజీ పుష్కలంగా దిగుమతి అవుతున్నది. దీనిలో భాగంగా శనివారం 30 టన్నుల క్యాబేజీని రైతులు తరలించారు. వాస్తవానికి ఇతర కూరగాయలు పుష్కలంగా ఉండడంతో 10 టన్నుల సరుకు అవసరం. అందుకు భిన్నంగా 20 టన్నుల సరుకు అదనంగా దిగుమతి కావడంతో వేలం పాటల మధ్య ఎ లాంటి పోటీ లేక విక్రయధర తగ్గింది. పది కిలోల ధర రూ.90 దాటలేదు.



ఇతర కూరగాయల ధరలిలా..

25 కిలోల టమాటా రూ.1000, 30 కిలోల కాలీఫ్లవర్ రూ.800, 50 కిలోల బంగాళదుంపల బస్తా రూ.420, పది కిలోల కంద రూ.200, క్యారెట్ రూ.150, బీట్‌రూట్ రూ.200, అల్లం రూ.400, మరో రకం రూ.500, పచ్చిమిర్చి రూ.350, దొండకాయలు రూ.200, బెండకాయలు రూ.150, బీన్స్ రూ.350, వంకాయలు రూ.250, బీర రూ.200, కాకర రూ.35, ఆనపకాయలు వంద రూపాయలుగా పలికాయి.

దిగుమతి తగ్గిన ఉల్లిపాయలు

మహారాష్ట్ర నుంచి కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు ఉల్లిపాయలు దిగుమతి అవుతుంటాయి. ఆగస్టు నుంచి తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి అదనంగా ఉల్లి దిగుమతి అవుతుంటుంది. ఈ ఏడాది అందుకు భిన్నంగా ఆయా ప్రాంతాల్లో ఈ పంట తక్కువగా ఉంది. దీంతో దేశవ్యాప్తంగా మహారాష్ట్ర నుంచి వివిధ ప్రాంతాలకు ఎగుమతి కావడంతో కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఉన్న సరుకు ధర పెరిగింది. శనివారం పది కిలోల ధర రూ.270గా పలికింది.



ఎక్సకవేటర్‌తో వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

డెబ్రిస్ తొలగింపు

విశాఖపట్నం, ఆగస్టు 5: నగర పరిధి 15వ వార్డు సంఘం-శరత్ థియేటర్ వెనుక రోడ్డులోని డెబ్రిస్‌ను శనివారం జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది తొలగించారు. ఈ రోడ్డులో ఉన్న హోటళ్ళ యజమానులు డ్రైనేజీలపై స్లాబ్‌లను వేసుకున్నారు. దీని వలన ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడేవారు. అంతే కాకుండా డ్రైనేజీల్లోని పూడికను తొలగించేందుకు పారిశుధ్య సిబ్బంది కూడా అనేక అవస్థలు పడేవారు. గత నెల ఇలా అయితే శుభ్రం చేయడం ఎలా అనే శీర్షిక ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. స్పందించిన పట్టణ ప్రణాళికాధికారులు తొలగించారు. ఆ డెబ్రిస్‌ను జేసీబీతో సిబ్బంది తొలగించారు.

ఘనంగా దేవమాత తేరు ఊరేగింపు

జ్ఞానాపురం: దేవమాత మోక్షారోపణ ఉత్సవంలో భాగంగా శనివారం రాత్రి రావులపల్లి, వడిచెర్ల వీధుల్లో దేవమాత తేరును భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ సందర్భంగా దేవమాతను స్మరిస్తూ గీతాలను ఆలపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు

కాన్వెంట్ జంక్షన్ వద్ద ఉన్న ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు జరగనున్నట్టు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. వేకువజాము 5 గంటల నుంచి పూజలు ప్రారంభమవుతాయన్నారు.



విద్యార్థులకు వ్యాక్సిన్లు వేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు

డాబాగారెన్స్, ఆగస్టు 5: ఎంఆర్ వ్యాక్సిన్లను తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరూ తప్పనిసరిగా వేయించుకోవాలని ఆర్‌బీఎం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని పి.సుశీల అన్నారు. శనివారం డాబాగార్డెన్స్‌లోని ఆర్‌బీఎం ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రాంబాబు, కనకరాజు, వైద్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మద్యం ఉద్యమం

జ్ఞానాపురం: స్థానికంగా ఉన్న మద్యం దుకాణాలను సుదూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ జ్ఞానాపురం వాసులు చేపడుతున్న ఉద్యమం శనివారం నాటికి 46వ రోజుకు చేరింది. అధిక సంఖ్యలో మహిళలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

అల్లిపురం: స్థానిక బలిగిరి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. వేకువజాము నుంచి భక్తులు తరలివచ్చారు. ప్రసాద వితరణ చేసి, మధ్యాహ్నం అన్నదాన సేవలు ఏర్పాటు చేశారు. శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

చంద్ర గ్రహణం నేపథ్యంలో పౌర్ణమి పూజల వేళలు కుదింపు

పూర్ణామార్కెట్: ఇసుకకొండ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సోమవారం సాయంత్రం 6:30 గంటలతో పౌర్ణమి పూజలు ముగుస్తాయని ఈవో కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. పౌర్ణమి పూజలు సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమవుతాయని, అయితే చంద్రగ్రహణం నేపథ్యంలో పూజలను సాయంత్రం 6:30 గంటలకు ముగించనున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరారు.





దండుబజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, చేపల విక్రయాలను పరిశీలిస్తున్న దృశ్యం

దండుబజార్ పునఃప్రారంభం

మహారాణిపేట: అత్యాధునిక వసతులతో పునర్నిర్మించిన స్థానిక దండుబజార్‌ను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ సిటీకే తలమానికంగా రూ.30 లక్షలతో దండుబజార్‌ను పునర్నిర్మించా మన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, యాభై ఏళ్లు దాటిన మత్స్యకారులకు త్వరలో పింఛన్ సదుపాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చేపల వేట విరామ సమయంలో జీవనోపాధి కోల్పోతున్న మత్స్యకార మహిళలకు జీవనభృతి కింద రూ.4 వేలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొట్టా పరదేశీయాదవ్, ఎ.సూరిబాబు, ఎం.చిన్నమ్మలు, జి.వినయ్, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌కు స్ట్రెచర్ ట్రాలీలు, వీల్‌చైర్లు వితరణ

మహారాణిపేట: ఎంవీపీకాలనీ సెక్టార్ 6లోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం ఆధ్వర్యంలో శనివారం కేజీహెచ్ అత్యవసర విభాగానికి స్ట్రెచర్ ట్రాలీలు, వీల్ చైర్లు అందజేశారు. ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బొంతా రామకృష్ణారావు, అన్నపూర్ణ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కేజీహెచ్ అత్యవసర విభాగంలోని నిరుపేద, వృద్ధ రోగుల అవసరార్థం రూ.35వేలు విలువగల స్టెయిన్‌లెస్ స్టీల్ స్ట్రెచర్ ట్రాలీలు, వీల్ చైర్లు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కేవీ ప్రసాదరావు, వైద్యులు కేఎస్ఎల్‌వీ శాస్త్రి, సాధన, సూర్యకుమారి, ట్రస్ట్ సభ్యులు గోపి, జయరాం, జగన్‌మోహన్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



కేజీహెచ్‌కు వీల్ చైర్లు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఎక్కడ సుందరం... అంతా అధ్వానం

- బీఆర్టీఎస్ పక్కన సుందరీకరణపై నిర్లక్ష్యం
- సక్రమంగా లేని టైల్స్ ఏర్పాటు
- అధికారుల పర్యవేక్షణ లోపం



కాలువపై విరిగిపోయి చెల్లాచెదురుగా పడి ఉన్న టైల్స్



టైల్స్ వేయకుండా వదిలేసిన కాలువ పైన కొంతభాగం

మద్రిపాలెం : నగరంలో కొన్ని చోట్ల అధికారుల పర్యవేక్షణలోపం, నిర్లక్ష్యం అభివృద్ధి పనులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. అనేక చోట్ల అసంపూర్తిగా పనులు నిలిచిపోతుండడమే ఇందుకు నిదర్శమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 104 ఏరియా ప్రాంతంలో చేపట్టిన బీఆర్టీఎస్ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా కాలువలను నిర్మించారు. అయితే అక్కడ కాలువపై సిమెంట్ దిమ్మెలను వేసి అనంతరం వాటిపై అమర్చిన టైల్స్‌ను ఇష్టాను సారంగా వేశారు. దీంతో అవి వేసిన వారానికే ఎక్కడికక్కడే ఊడిపోయి చెల్లాచెదురుగా తయారయ్యాయి. అదే ప్రాంతంతో మరోచోట కనీసం టైల్స్‌నుకూడా అమర్చలేదు. దీంతో మద్రిపాలెం నుంచి ఇండస్ట్రియల్ ఎస్టేట్ వరకు ఎంతో అందంగా కనిపిస్తున్న ఫుట్‌పాత్ ఆ ప్రాంతానికి వచ్చేసరికి మాత్రం అధ్వానంగా కనిపిస్తున్నాయి. ఏడాదిన్నర నుంచి ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా.. సుందర విశాఖ లక్ష్యం కలగానే మిగులుతున్నదని పలువురు విమర్శిస్తున్నారు. ఇటువంటి చిన్నపాటి పనుల విషయంలోనూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలువపై టైల్స్ సక్రమంగా వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మందులను పంపిణీ చేస్తున్న సురక్ష ఆస్పత్రి సిబ్బంది

రైతు బజార్‌లో వైద్య శిబిరం

మద్రిపాలెం : స్థానిక రైతుబజార్‌లో శనివారం సురక్ష ఆస్పత్రి అధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. బజార్‌లో గల రైతులకు ఆస్పత్రి వైద్యులు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి ప్రసాద్, సహాయకుడు చిన్న, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వాకర్స్ పార్కు క్లబ్ సమావేశం

మురళీనగర్ : వాకర్స్ పార్కు మురళీనగర్‌లో ఆదివారం సాయంత్రం వాకర్స్ క్లబ్ నెలవారీ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ నేత్ర వైద్యశాల రిటైర్డు సూపరింటెండెంట్ డాక్టర్ కె.భాస్కరరావు పాల్గొని నేత్ర సమస్యలపై ఆవగాహన కల్పిస్తారని క్లబ్ కార్యదర్శి టి.త్రిపురసుందరరావు తెలిపారు.



విద్యార్థులతో విశ్వతేజ స్కూల్ డైరెక్టర్ భాస్కరరావు

ఎమ్మార్ టీకాలపై అవగాహన సదస్సు

తాటిచెట్లపాలెం : మీజిల్స్, రుబెల్లా టీకాల ఉపయోగాన్ని వివరిస్తూ స్థానిక విశ్వతేజ స్కూలులో శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు డైరెక్టర్ ఐ.భాస్కరరావు మాట్లాడుతూ ఈ టీకాలను పిల్లలకు తప్పనిసరిగా వేయించాలన్నారు. టీకాలు 9 నెలల నుంచి 15 ఏళ్ల మధ్య పిల్లలందరూ తప్పనిసరిగా వేసుకోవాలని కోరారు.

జూ వార్షిక ఆదాయం రూ.2 కోట్లు

క్యూరేటర్ విజయ్‌కమార్



వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ

విశాఖపట్నం: సందర్శకుల ద్వారా ఇందిరా గాంధీ జంతుప్రదర్శనశాలకు రెండు కోట్ల మేర వార్షిక ఆదాయం వస్తుందని క్యూరేటర్ విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు జంతుప్రదర్శనశాలలోని బయోస్కోప్ సెంటర్‌లో శనివారం జూ వార్షిక నివేదిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ హుద్‌హుద్ తుఫాన్ దెబ్బకు మరుభూమిలా మారిన జూలో తిరిగి ఆహ్లాదకర వాతవరణం ఏర్పడేలా చేయడంలో కార్పొరేట్ సంస్థలు అందించిన సాయం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏయూ వీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ జూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతుందన్నారు. ఇక్కడ ఉన్న సీతాకోకచిలుకల పార్కు సందర్శకుల మనుసు దోచుకుంటుంద న్నారు. అనంతరం జూ వార్షిక నివేదికను ఆవిష్కరించారు. జూ అభివృద్ధికి సహకరించిన దివీస్, రెడ్డిస్ ల్యాబ్ తదితర సంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరి, రాజారావు, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వీవీవైఎం వార్షిక సమావేశం

మురళీనగర్ : వివేకానంద యువమహా మండల్ 29వ వార్షిక సమావేశం ఆదివారం ఉదయం మురళీనగర్ ప్రశాంతి పార్కులోని స్వామి వివేకానంద మండపంలో నిర్వహించనున్నట్టు మండల్ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మండలి పతాకావిష్కరణ, స్వదేశీ మంత్ర, కమాండర్ వెలమల రామకృష్ణ వివేకానందుడి గురించి వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే సభ్యులు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న శ్యామలాదీపిక

కంచరపాలెం : జీవీఎంసీ 37వ వార్డులోని శ్రీనివాస నగర్‌లో రహదారులు, కాలువలు, మెట్ల నిర్మాణానికి శనివారం బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామలదీపిక శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు అవిరామంగా కృషిచేస్తున్నారన్నారు. ఈ వార్డు పరిధి బాపూజీ నగర్, పల్నాటి కాలనీ, కప్పరాడ, రాంజీ ఎస్టేట్ తదితర ప్రాంతాల్లో రూ.14.9 లక్షలలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ పనులను త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ సత్యనారాయణ, శ్రీనివాసనగర్ గ్రామాధ్యక్షుడు బాయి భూలోక గొర్లె నాగమణి, టీడీపీ టీడీపీ, బీజేపీ వార్డు అధ్యక్షులు గంకల అప్పారావు, కోరిబిల్లి విజయ్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెంలో..

తాటిచెట్లపాలెం : నగర పరిధి 34వ వార్డులోని లెప్రసీ కాలనీలో రూ.15 లక్షలతో చేపట్టనున్న సామాజిక భవన పునర్నిర్మాణ పనులకు శనివారం బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు పి.శ్యామలదీపిక శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏఈ శ్రీరామ్మూర్తి, బీజేపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి శంకరరావు, గొలగాని సౌజన్య, నాగరాజు, దూది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం

సీఎంపై వ్యాఖ్యలకు టీడీపీ శ్రేణుల నిరసన



ఐటీఐ జంక్షన్ వద్ద జగన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న 41వార్డు టీడీపీ నాయకులు



36వార్డులో నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

కంచరపాలెం : నంద్యాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి వైసీపీ అధినేత, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం టీడీపీ స్థానికులు నిరసన తెలిపారు. జీవీఎంసీ 41వ వార్డులోని ఐటీఐ జంక్షన్ వద్ద జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదర్శంగా ఉండాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఇలా రౌడీ,గూండాలా తరహాలో మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెంటకోట త్రినాథరావు, అజయ్‌బాబు, కుట్టా కార్తీక్, రాజు, పీవీ రమణ తదితరలు పాల్గొన్నారు.

అలాగే 36వ వార్డులో టీడీపీ స్థానిక అధ్యక్షుడు సర్వసిద్ధి ఉమామహేశ్వరావు ఆధ్వర్యంలో రైతుబజార్ పక్కన గల పార్టీ కార్యాలయంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జగన్ వంటి నేత ప్రతిపక్ష నేతగా ఉండడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న పాపమేమో అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బింగి రాజు రెడ్డి, యలమంచలి కనకేశ్, ఆదినారాయణ,నమ్మి ఆనంద్, పిన్నింటి శ్రీను, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



దినపత్రికలు చదువుతున్న పాఠకులు

14000 పుస్తకాలు, 1300 సభ్యత్వాలు

అభివృద్ధి పథంలో పెందుర్తి గ్రంథాలయం

గ్రంథాలయాలు విజ్ఞాన వీచికలు. ఆదరణ కొరవడంతో వీటి ఉనికి నేడు ప్రశ్నార్థకంగా మారింది. అయితే పెందుర్తిలోని శాఖా గ్రంథాలయం అభివృద్ధి పథంలో పయనిస్తూ విజ్ఞాన వెలుగులు ప్రసరిస్తోంది.

విజ్ఞాన వాహిని



పెందుర్తి;ఆగస్ట్4

పెందుర్తి-అనకాపల్లి రహదారిలో 1954లో ఓ అద్దె భవనంలో స్థానికంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రహదారి విస్తరణ చేపట్టడంతో గ్రంథాలయాన్ని పెందుర్తిలోని పంచాయతీ కార్యాలయానికి (ప్రస్తుతం 71వ వార్డు కార్యాలయం) మార్చారు. గ్రంథాలయానికి శాశ్వత భవనం లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడేవారు. దీంతో స్థానిక పెద్దలు గ్రంథాలయ భవన నిర్మాణానికి సమాలోచన చేశారు. జిల్లా గ్రంథాలయం నుంచి నిధులు సమీకరించి రూ.4 లక్షలతో శాశ్వత భవనం నిర్మాణం చేపట్టారు. అయితే ఈభవన చిన్నదిగా ఉండడం, పాఠకుల సంఖ్య పెరగడంతో భవనం సరిపోయేది కాదు. దీంతో దివంగత ఎంపీ(రాజ్యసభ) ద్రోణంరాజు సత్యనారాయణ రాజ్యసభ నిధులు రూ.5 లక్షలు మంజూరు చేయడంతో ఈ భవనంపై మరో అంతస్తు నిర్మించారు. అనంతరం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఏర్పడింది.

గ్రంథాలయంలో 14 వేల పుస్తకాలు

నవలలు, కథలు. ప్రముఖుల జీవితచరిత్ర, కెరీర్ గైడెన్స్, ఆధ్యాత్మిక పుస్తకాలు, తెలుగు సాహిత్యం. బాల సాహిత్యం ఇలా గ్రంథాలయంలో వివిధ విభాగాలకు చెందిన 14 వేల పుస్తకాలు ఉన్నాయి. వార, పక్ష, దినపత్రికలు వస్తాయి. ప్రతి రోజు కనీసం 150 మంది పాఠకులు గ్రంథాలయానికి వస్తుంటారు. గ్రంథాలయంలో 1300 మందికి సభ్యత్వం ఉంది. సభ్యత్వం ఉన్నవారు పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లవచ్చు.



గ్రంథాలయం అందరిదీ



గ్రంథాలయ నిర్వహణ బాధ్యత పాఠకులందరిదీ అన్న అభిప్రాయంతో నిర్వహిస్తున్నాం. ఇక్కడ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాఠకులను భాగస్వాములు చేస్తున్నాం. గ్రంథాలయ అభివృద్ధికి స్థానికులు సహకారం తీసుకుంటున్నాం. పాఠకులు, సభ్యత్వాలు సంఖ్య పెంపుకు కృషి చేస్తున్నాం.

- ఎన్‌వీ నరసింహం, గ్రంథాలయాధికారి



పెందుర్తిలోని గ్రంథాలయం

అభివృద్ధి కమిటీ చొరవ

ఇక అభివృద్ధి కమిటీ చొరవతో గ్రంథాలయ ప్రాంగణంలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుచేశారు. ప్రహరీ నిర్మాణం చేశారు. దాతల సహకారంతో కుర్చీలు, బెంచీలు, ఫ్యాన్లు సమకూర్చారు. అలాగే గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంటారు. కవితా సమ్మేళనం, కవులు చర్చాగోష్ఠి, ఇతర సమావేశాలు నిర్వహిస్తుంటారు. దీంతో పెందుర్తి గ్రంథాలయం విజ్ఞాన బాండాగారంగా వెలుగులు ప్రసరిస్తోంది.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి



గ్రంథాలయ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నాం. అభివృద్ధి కమిటీ చర్చించి గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పనకు స్థానిక పెద్దలు సహకారం తీసుకుంటున్నాం. ఇప్పటికే గ్రంథాలయానికి దశల వారీగా అభివృద్ధి చేస్తున్నాం.

- వేగి శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు

ఈ రోజు...

నేడు మండల సర్వసభ్య సమావేశం

పరవాడ: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాయలయపు సమావేశ మందిరంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తారు. ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎంపీడీవో కె.కరుణకుమారి తెలిపారు. మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు విధిగా సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

నూతన నిర్మాణాల ప్రారంభోత్సవం

పరవాడ: వెన్నెలపాలెం, భరణికంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం పంచాయతీ కార్యాలయాలను ఆదివారం ప్రారంభిస్తున్నారు. ఆయా కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎంపీడీవో కె.కరుణకుమారి తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

లంకెలపాలెం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సంలో పదోతరగతి చదివిన విద్యార్థులంతా ఆదివారం కలుస్తారని పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు సర్వసిద్ది సన్యాసిరాజు, కింతాడ ఈశ్వరరావు, పూడి బాబూరావు తెలిపారు. అప్పట్లో పాఠశాలలో చదువుకున్న 300 మంది విద్యార్థులు కార్యక్రమానికి హాజరవుతారని వెల్లడించారు. విద్యార్థుల ఆత్మీయ కలయికతో పాటు అప్పటి ఉపాధ్యాయులును ఘనంగా సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేయనున్నట్లు వివరించారు.

పెదచెరువు ఆయకట్టు రైతుల ఆందోళన

పరవాడ: మేజర్ పంచాయతీ పరవాడ పెదచెరువు ఆయకట్టు రైతులు ఆదివారం ఆందోళన చేస్తున్నారు. ఏపీఈపీడీసీఎల్ పర్యవేక్షణలో చేపడుతున్న హెచ్‌టీ లైన్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగుతున్నారని రైతు సంఘం ప్రతినిధి సత్యనారాయణ తెలిపారు. రైతుల అనుమతి లేకుండా రైతుల భూముల్లోంచి హెచ్‌టీ లైన్లు (టవర్ లైన్లు) ఏర్పాటు చేయడం అన్యాయమని, రైతులంతా ఆందోళనలో పాల్గొనాలని వారు కోరారు.

బయో టాయ్‌లెట్స్ ప్రారంభోత్సవం

సబ్బవరం,రూరల్ : మండల కేంద్రంలో సనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బయోటాయ్‌లెట్స్‌ను ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని మండల టీడీపీ అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మినాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ఘటనల్లో మృతి చెందిన 15 మందికి సంబంధించి చంద్రన్న బీమా పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిణీ చేస్తారు. లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరై చెక్కులు స్వీకరించాలని మహాలక్ష్మినాయుడు కోరారు.

లంకెలపాలెంలో మలేరియా మాసోత్సవ ర్యాలీ



ర్యాలీ చేస్తున్న దృశ్యం

లంకెలపాలెం : దోమలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాస్ పేర్కొన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాలను సందర్భంగా స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులు కలిసి శనివారం అవగాహన ర్యాలీ చేశారు. ఈ ర్యాలీని శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. దోమల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ. రామారావు, హెచ్‌ఎం అనిత, జీవీఎంసీ మలేరియా విభాగం సిబ్బంది, శానిటరీ సూపర్ వైజర్లు పైడిరాజు, నాయుడు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీ ముట్టడి విరమణ

పరవాడ: ఫార్మాసిటీలో ఉపాధి విషయమై ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధి మత్స్యకారులు ఈ నెల 9న తలపెట్టిన ఫార్మాసిటీ ముట్టడిని విరమించుకున్నారు. మత్స్యకార సంఘం నాయకుడు చింతకాయ ముత్యాలు వివరాలు తెలియజేశారు. ఉపాధి విషయంపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పోలీస్, రెవెన్యూ శాఖ సంయుక్తంగా కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ ద్వారా సమస్యను పరిష్కరించుకుంటామన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు మత్స్యకారులకు ఉపాధి కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నామని రాంకీతోపాటు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారని, జాబితా ప్రకారం మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని ముత్యాలు వెల్లడించారు. అగ్రిమెంట్‌ను ఓకే చేసినందున రాంకీ ఎదుట తలపెట్టిన ముట్టడిని విరమించుకున్నామని చెప్పారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి

మన గ్రామం- మన విశాఖలో ప్రత్యేకాధికారికి మొగలిపురం వాసుల వినతి

సబ్బవరం,రూరల్ : మండలంలోని మొగలిపురం గ్రామానికి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామ రైతులు మండల ప్రత్యేకాధికారిని కోరారు. ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన శనివారం గ్రామంలో జరిగిన 'మన గ్రామం-మని విశాఖ' కార్యక్రమానికి ప్రత్యేకాధికారి కేఎస్ శాస్త్రి హాజరయ్యారు. గ్రామ ప్రజలు, రైతులు పలు సమస్యలను ఆయనకు వివరించారు. పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని, దీంతో భూములు ఆన్‌లైన్ కాక చాలామంది రైతులు ఖరీఫ్ సాగు కోసం బహిరంగ మార్కెట్‌లో విత్తనాలు కొనుగోలు చేశారని చెప్పారు. దీనిపై తహసీల్దార్ రామారావు స్పందిస్తూ మొగలిపురం సర్వే నెంబరు 25/48 నుంచి 25/65, 25/84 నుంచి 25/98 వరకూ సుమారు 90 ఎకరాలు నూతక్కి కొండలరావు అనే వ్యక్తి పేరన పట్టా ఉందన్నారు. అయితే సదరు 90 ఎకరాల్లో మొగలిపురం గ్రామానికి చెందిన చాలామంది రైతులు ఉన్నారని, వారికి ఆ భూములు ఎలా దాఖలు పడింది డాక్యుమెంట్లు లేనందున పట్టా ఇవ్వలేకపోతున్నామన్నారు. అంతకు ముందు గ్రామంలో ప్రధాన సమస్యలపై అధికారుల చర్చించారు. గ్రామంలో 79 మందికి సొంతిల్లు లేదని స్మార్ట్ సర్వేలో తేలిందని, కేంద్ర ప్రభుత్వ పథకంలో వీరి ఇళ్లు మంజూరమ్యే అవకాశం ఉందని హౌసింగ్ ఏఈ శేఖర్ తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్‌ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933





కొత్తపాలెం అండర్‌పాత్‌వేలో ప్రవహిస్తున్న వర్షం నీరు

గోపాలపట్నంలో భారీ వర్షం

పొంగి ప్రవహించిన గెడ్డలు

గోపాలపట్నం: గత రెండు రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు శనివారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి ఊరట చెందారు. సుమారు గంటపాటు కురిసిన వర్షంతో గోపాలపట్నం పరిసర ప్రాంతాలు తడిసిముద్దయ్యాయి. గోపాలపట్నం కొండవాలు ప్రాంతాల నుంచి వచ్చిన వర్షంనీరు గెడ్డల నుంచి పొంగి ప్రవహించడంతో గెడ్డలో పేరుకుపోయిన చెత్త లోతట్టు ప్రాంతాలకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వర్షం నీరు కొత్తపాలెం, వెంకటాపురం గ్రామ శివారుల్లోని పంటపొలాల్లో, లోతట్టు ప్రాంతాల్లో నిల్వ చేరింది. వర్షం దెబ్బకు బీఆర్‌టీఎస్ ప్రధాన రహదారిలో పలుచోట్ల వర్షం నీరు నిల్వ చేరింది. రహదారి నుంచి వర్షం నీరు సక్రమంగా ప్రవహించే మార్గం లేకపోవడంతో వర్షం కురిసినంతసేపు రహదారిపై నీరు చెరువును తలపించింది. కాగా వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే రహదారిపై వర్షం నీరు కాలువల్లోకి చేరడంతో వాహన చోదకులకు ఇబ్బంది తీరినట్లైంది. కొత్తపాలెం, యల్లపువానిపాలెం అండర్‌పాత్‌వేలలో నుంచి వర్షం నీరు ప్రవహించడంతో వాహన చోదకులు ఇబ్బందిపడ్డారు. ఇక ప్రధాన రహదారిలోని రైల్వే స్టేషన్ కూడలిలో బస్టాపు వద్ద బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులుపడ్డారు. వర్షం కారణంగా గంట సమయం పాటు బస్సులు ఎక్కలేక నిరీక్షించారు.



హృద్రోగికి ఆర్థిక సాయం అందజేస్తున్న దొడ్డి కిరణ్

పలువురికి ఆర్థిక సాయం

గోపాలపట్నం: సేవా కార్యక్రమాల్లో అందరూ ముందంజలో ఉండాలని వైసీపీ 66వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ పిలుపునిచ్చారు. స్థానిక అప్పలనరసింహనగర్ కాలనీకు చెందిన ఇంటి అప్పారావు అనే హృద్రోగికి రూ.10వేలు, ఓ కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రూ.3వేలు, సంతోష్‌నగర్ ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న చర్చికి 10 సిమెంట్ బస్తాలను దొడ్డి కిరణ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాకార్యక్రమాల్లో అందరూ భాగస్తులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కె.కొత్తమ్మ, దేవుడు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న తొమ్మిది మంది అరెస్ట్

మల్కాపురం : ఒక ఇంటిలో పేకాడుతున్న 9 మంది వ్యక్తులను సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీహరిపురం గొల్లలపాలెంలోని ఒక ఇంటిలో పేకాడుతున్నారన్న సమాచారం అందుకున్న సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏసీపీ ఐ చిట్టిబాబు పర్యవేక్షణలో దాడి చేసి 9 మందిని అరెస్ట్ చేశారు. సంఘటనా స్థలంలో లభించిన రూ 53,820 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మల్కాపురం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

ఆస్పత్రి పరిసరాల్లో మద్యం సీసాలా?



ఆస్పత్రి సమీపంలో పడివున్న బీర్ బాటిల్స్

రోగులకు ఇబ్బందులు..పట్టని అధికారులు

శ్రీహరిపురం: జీవీఎంసీ ఆస్పత్రికి సమీపంలో ఖాళీ మద్యం సీసాలు పడి ఉండడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛభారత్ పేరుతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నా కొన్ని ప్రాంతాల్లో పరిస్థితులలో మార్పు రావడం లేదు. ఇక్కడ ఓ స్క్రాప్ దుకాణానికి వచ్చే మద్యం బాటిల్స్‌తో ఇనుప సామగ్రి, చెత్త చెదారాలను ఆస్పత్రికి సమీపంలోనే ఆ దుకాణం యజమాని పడవేస్తున్నారు. దీనివలన ఆస్పత్రి అంతా కంపుకొడుతున్నది. అంతేకాకుండా దీనివలన దోమల బెడద కూడా ఎక్కువైంది. ఈ దుకాణంపై అనేకసార్లు జీవీఎంసీ అధికారులకు తెలియజేసినా వారు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో సమస్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ దుకాణాన్ని ఇక్కడ నుంచి తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నగరంలో త్వరలో మరో మూడు నైట్‌షెల్టర్‌లు ప్రారంభం



నైట్‌షెల్టర్ ప్రారంభిస్తున్న హరినారాయణన్

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

ఎన్‌ఏడీ జంక్షన్: జీవీఎంసీ 42వ వార్డు పరిధి కరాస ప్రాంతంలో శనివారం నైట్ షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ కమిషనర్ హనినారాయణన్ హాజరై షెల్టర్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో రాత్రి వేళల్లో అనేక మంది ఫుట్‌పాత్‌లు, ఫ్లైఓవర్‌ల కింద నిద్రిస్తుంటారని, వారి కోసమే ఈ నైట్‌షెల్టర్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే నగరంలో ఆరు ప్రాంతాల్లో నైట్‌షెల్టర్‌లు ఏర్పాటు చేయగా ఇది ఏడవదని అన్నారు. అదేవిధంగా ఆరిలోవ, పెదగంట్యాడ, చినవాల్తేరు ప్రాంతాల్లో మరో మూడు నైట్‌షెల్టర్‌లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నైట్‌షెల్టర్‌ల నిర్వహణపై జీవీఎంసీ ప్రత్యేక శ్రద్ధ పెడుతుందని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులతోపాటు అదనంగా జీవీఎంసీ నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. నగరంలో రాత్రివేళల్లో ఫుట్‌పాత్‌లు, రహదారి పక్కన, ఫ్లైఓవర్‌ల కింద నిద్రిస్తున్న వారి గురించి ఓ సర్వే నిర్వహిస్తున్నామని, ఆ సర్వే ప్రకారం ఎంతమంది ఉన్నారో తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు.



పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

బాలలకు ఎంఆర్ వ్యాక్సినేషన్

మల్కాపురం: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులు సోకకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీకాలను చేపట్టే కార్యక్రమాన్ని నిర్వహించిందని ప్రోగ్రామ్ ఇన్‌చార్జి, జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం శ్రీహరిపురం జీవీఎంసీ ఆస్పత్రిని ఆమె సందర్శించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 13,200 మంది పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ వేయడం జరిగిందని వివరించారు. ఈసారి నేరుగా పాఠశాలలకే తమ సిబ్బందిని పంపి టీకాలను వేయించడం జరుగుతుందని వివరించారు. ఈనెల 31 వరకు టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ వైద్యులు పి,ఉమాపతి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



స్టెల్లామేరీస్ పాఠశాలలో టీకాలు వేస్తున్న వైద్యులు

టీకాలతో వ్యాధి నిరోధక శక్తి మెరుగు

ఎన్‌ఏడీ జంక్షన్: స్థానిక స్టెల్లా మేరీస్ పాఠశాలలో శనివారం తట్టు, రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో పార్థసారధి ,కేజీహెచ్ ప్రొఫెసర్ ఎర్రయ్య పర్యవేక్షణలో సిబ్బంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు టీకాలు వేయడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం సుమారు 1480 మందికి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జేసుదాసన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జియ్యాని శ్రీధర్, శ్రీచైతన్య ప్రిన్సిపాల్ అశిబాబు

మొక్కల పెంపకంపై అవగాహన

ఎన్‌ఏడీ జంక్షన్: జీవీఎంసీ 42వ వార్డులో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంజీవయ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లో డివైడర్లు, రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశిబాబు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ శిక్షణ.. మెరుగైన బోధన

మంత్రి గంటా శ్రీనివాసరావు



విద్యార్థినితో మాట్లాడుతున్న మంత్రి గంటా

పెదగంట్యాడ: డిజిటల్ శిక్షణ తరగతులతో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. కొత్తదిబ్బపాలెం ఎంపీపీ పాఠశాలలో డిజిటల్ శిక్షణ తరగతులను శనివారం మంత్రి గంటా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఉత్తర అమెరికా ఆంధ్ర రాష్ట్ర ప్రతినిధి కోమటి జయరామ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు మొదలు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే చాలా పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ తరగతుల ఏర్పాటుకు పూర్తి సహాయసహకారాలు అందించామన్నారు.

విద్యార్థులతో మాటామంతీ..

పాఠశాలలో డిజిటల్ శిక్షణ తరగతులపై మంత్రి గంటా శ్రీనివాసరావు నడుపూరు పాఠశాల విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. తరగతులు ఎలా జరుగుతున్నాయి? అర్థమవుతున్నాయా లేదా? అంటూ ప్రశ్నించారు. డిజిటల్ తరగతుల వల్ల ప్రయోజనాలకు విద్యార్థులకు వివరించారు.

మధ్యాహ్న భోజనం బాగాలేదంటూ ఫిర్యాదు

నడుపూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగాలేదంటూ మంత్రి గంటాకు పాఠశాల విద్యార్థులు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో బాత్‌రూమ్‌లు సరిగా లేవని, పాఠశాల ఆవరణలోని సైకిళ్లు తరచు చోరీలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి గంటా అధికారులను ఆదేశించారు.



ఆరాధన

వేంకటేశ్వరస్వామికి అలంకరణ





ఆటోనగర్: చట్టివాని పాలెంలోని వైకుంఠ నారాయణ అవతార క్షేత్రంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధానార్చకులు నాగార్జునాచార్యులు, ఆలయ ధర్మకర్త చట్టిబాబుల పర్యవేక్షణలో స్వామిని వేద మంత్రాల నడుమ పంచామృతాలు, పాలు, పెరుగు, చందనం, సుగంధ ద్రవ్యాలతో వైభవోపేతంగా అభిషేకించారు. తదనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కొణతాల గోపి, తిరుపతిరావు, కొణతాల రామకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: లక్ష్మీపురం కాలనీ శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకులు వాసుస్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణ, సామూహిక కుంకుమ పూజలు చేశారు. మహిళలు అన్నమాచార్య భక్తి గీతాల ఆలపించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ అప్పల రాజు, అశోక్ రాజు, అవిరెడ్డి సూర్యనారాయణ, మాటూరి లక్ష్మణరావు, బీఏ రాజు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

అగనంపూడి: శీలానగర్‌లోని అనాథాశ్రమంలోని చిన్నారులకు స్థానిక పెదమడకకు చెందిన ఉక్కు ఉద్యోగి అమరపిన్ని వరహాలు సమకూర్చిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. తన భార్య వరలక్ష్మి వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమంల ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు మోటూరి వెంకటరమణ, నెల్లి శ్రీనువాసరావు, మజ్జి శ్రీనివాసరావు విందుల చిరురాజు, రామకృష్ణ, సిరపపల్లి లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: పల్లా

గాజువాకటౌన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గంగవరం పోర్టు సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళలకు కుటుమిషన్లు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా గంగవరం పోర్టు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. 6 బ్యాచ్‌లలో 309 మందికి కుట్టుమిషన్లు పంపిణీ చేశామని తెలిపారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నది గంగవరం పోర్టు లక్ష్యమని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కె.రాజారత్నం నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఎల్.రామునాయుడు, ఎ.వి.పి (హెచ్‌ఆర్) ఎం.గోపాల్‌రావు, డీజీఎం (హెచ్‌ఆర్) ఎస్.వి.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఎండీ విభాగంలో స్వచ్ఛభారత్

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఎఫ్‌ఎండీ విభాగంలో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన విభాగం మేనేజర్ అబ్రం, మేనేజర్ టి.మారుతి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, జి.రామునాయుడు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన అవసరం

జోనల్ కమిషనర్ సోమన్నారాయణ

కూర్మన్నపాలెం: పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జడ్సీ సోమన్నారాయణ అన్నారు. జీవీఎంసీ 53, 58, 57 వార్డులలో శనివారం జడ్సీ పర్యటించారు. ఈ సందర్భంగా గ పారిశుధ్య సమస్యపె కాలనీ మహిళలతో మాట్లాడారు. తాగు నీటి సరఫరాపై ఆరా తీశారు. క్లోరిన్ శాతాన్ని పరీక్షించారు. 53వ వార్డులో ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. జడ్సీ వెంట శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



క్లోరిన్ శాతాన్ని పరీక్షిస్తున్న జడ్సీ

కరాటే ఉచిత శిక్షణ

అగనంపూడి: విక్టరీ మార్షల్ ఆర్ట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకుడు రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒలంపిక్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షుడు ఎన్.శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని చెప్పారు. ఆసక్తిగలవారు కార్యక్రమానికి విచ్చేసి శిక్షణ పొందాలన్నారు.

దోమల నివారణకు కృషి చేద్దాం

కూర్మన్నపాలెం: వడ్లపూడిలో మలేరియా సిబ్బంది పర్యటించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సిబ్బంది మట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లార్వాను తీసి ప్రజలకు చూపించారు. ఇంటింటికీ వెళ్లి దోమల నివారణ చర్యలలో భాగంగా క్రిమి సంహారక మందులను పిచికారీ చేశారు.

పింఛన్ పంపిణీ సిబ్బంది సేవలపై హర్షం

ఆటోనగర్: అవిశ్రాంతంగా పనిచేస్తున్న జీవీఎంసీ యూసీడీ సిబ్బంది పనితీరును చూసి ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్నెట్ సర్వర్‌లో బయోమెట్రిక్ విధానంలో వేలిముద్రలు సరిపోక పింఛన్ పంపిణీలో జాప్యం ఏర్పడుతోంది. తరచు పగటిపూట ఇదే విధమైన ఇబ్బందులు ఎదురవుతుం డడంతో సిబ్బంది పనితీరుపై స్థానికులు ఇటీవల అసహనం వ్యక్తం చేశారు. దీన్ని గమనించిన పింఛన్ పంపిణీ సిబ్బంది తమ పనివేళల్లో మార్పులు తీసుకువచ్చి సాయంత్రం పొద్దుపోయేంత వరకు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో.. రోజుకు 200 మందికి మించి పింఛన్లు అందించగలుగుతున్నామని వారు తెలియజేస్తున్నారు. ఈ విధానంలో సిబ్బంది సేవలు, వారు చూపిస్తున్న సమయస్ఫూర్తి లబ్ధిదారులకు ఊరట కలిగిస్తోంది.



పింఛన్ అందజేస్తున్న సిబ్బంది